సంపుటము - III
నెం. 1

27 మార్చి, 2000.
సోమవారం,
(శక.సం.1922,
చైత్రం - 7)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజీ నెం

| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానముల అనుమతి గురించి | ... | 1 |
| 2. | ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు | ... | 2 |
| 3. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు | ... | 37 |
| 4. | జీరో అవర్ | ... | 44 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రము | ... | 46 |
| 6. | ప్రభుత్వ బిల్లులు | | |
| | 1. 2000, క్రిమినల్ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. | ... | 46 |
| | 2. 2000, ఆంధ్రప్రదేశ్ విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు. | ... | 47 |
| 7. | 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు: | | |
| | 1. రాజమండ్రి 3వ పోలీసు స్టేషనులో కార్మిక సంఘ నాయకునిపై ఎం.ఎల్.ఎ. శ్రీ గద్దె రామమోహనరావు దాడి గురించి. | ... | 48 |
| | 2. చిన గంజాం రైతులపై పోలీసు కాల్పుల గురించి. | ... | 79 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం.వి. కృష్ణారావు |
| | | శ్రీమతి శోభా నాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ టి.వి. శర్మ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ సయ్యద్ అహమ్మద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధీ |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

పేజి నెం

8· ప్రకటనలు :

1· ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి· ... 94

2· గౌ· సభ్యులు ఆస్తుల అప్పుల వివరాలు ప్రకటించుట గురించి· ... 95

"Publisned under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad "

J. 62

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదకొండవ శాసనసభ)

(రెండవ సమావేశము: ఏడవ రోజు)

---

సోమవారము, మార్చి 27, 2000

---

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(గౌ॥ సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

Sri K.R. Suresh Reddy (Balakonda):- Madam Speaker, power crisis. It has sent signals just before you came inside the House.

Madam Speaker:- There are two Adjournment Motions. One is given notice of by Sri N. Narsimham and Sri S. Rajaiah regarding agitation by various categories of employees including paid Secretaries of Co-operative Societies in the State on their pay-scales and job security and fear of retrenchment, thereby causing inconvenience to the ryots as well as dissatisfaction to the employees of Co-operative Societies has been disallowed.

Sri N. Narsimhaiah (Nakrekal):- Madam my humble submission to you..........

Madam Speaker:- You please come in another form. Second Adjournment Motion given notice of by S.Sri Y.S. Rajashekher Reddy, K.R. Suresh Reddy, P. Shanker Rao, Dr.M.V. Mysoora Reddy, P. Indra Reddy, N. Raghuveera Reddy, D. Nagender and J.C. Diwaker Reddy regarding allotment of available natural gas to private projects and the investment proposed to be made by the A.P. Gas Power Corporation Ltd., in Gowthami Power Project and also allotment of 16 M.W. Hydro Power Generation at Balimella to Andhra Power House and 18 M.W. Hydro Power Generation at Jalput to private power producers against the interests of the A.P. GENCO-has been disallowed.

You please come in another form.

Sri K.R. Suresh Reddy:- Madam Speaker, this is a very serious issue and it is repeatedly being told by our party on various occasions.

Madam Speaker:- I have already told you to come in another form. You please resume your seats.

Sri K.R. Suresh Reddy:- Madam Speaker, it is a very important issue which is engaging the attention of the entire House.

Madam Speaker:- Please, let us go to the Question Hour. Question No.140 - Minister for Forests.

Sri K.R. Suresh Reddy:- Madam Speaker, will you please convert our Adjournment Motion into a matter under Rule 304 and post it tomorrow.

Madam Speaker:- As per your turn, you will get it.

Sri K.R. Suresh Reddy:- Madam Speaker, in view of the urgency of the matter, you kindly post it tomorrow.

Sri D.Nagender (Asifnagar):- Madam Speaker, this is an important issue.

Madam Speaker:- That is why I have asked you to come in another form and you will get an opportunity as per your turn.

Sri D. Nagender:- Madam Speaker, I request you to kindly understand the importance of the issue and post it tomorrow positively. If there is another 304 tomorrow, you please add this to that and post it tomorrow.

Madam Speaker:- When discussion on the Budget will come up, you please speak on it.

Sri K.R. Suresh Reddy:- Madam Speaker, atleast will you please post it on 29th March, 2000?

Madam Speaker:- I will post it as per .otation. Question No.140 - Minister for Forests.

## ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

### అటవీ ప్రాంతాలలో మొక్కల పెంపకం

- 41----

*140-శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీమతి పి· వరలక్ష్మి (విశాఖపట్నం-2), సర్వశ్రీ జి· బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), ఎం·వి·వి· సత్య నారాయణ, టి· త్రిమూర్తులు (రామచంద్రాపురం), ఎన్· అంజనేయులు (ఎల్లారెడ్డి), శ్రీమతి బి· శోభా నాగిరెడ్డి (ఆళ్ళగడ్డ), శ్రీ పి· రఘునాథరెడ్డి (నల్లమడ):- అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలలో మొక్కల పెంపకానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి:

(ఆ) అభివృద్ధికొరకు కేటాయించిన నిధుల వివరాలెవ్వి?

అటవీ శాఖమంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు) :– (అ) జాతీయ అటవీ విధానాన్ని దృష్టిలో వుంచుకొని, అటవీ ప్రాంతాలలో పెద్ద ఎత్తున అడవులను పెంచడంకోసం ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకున్నది. వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం ద్వారా అడవుల్లోను దాని చుట్టు ప్రక్కల నివశిస్తున్న గ్రామస్థుల భాగస్వామ్యంతో రాష్ట్రంలో ప్రజా ఉద్యమంగా ఉమ్మడి అటవీ పెంపకం యాజమాన్యాన్ని చేపట్టడం జరిగింది. ఈ పథకాన్ని ప్రపంచ బ్యాంకు సమకూర్చిన నిధులతో ఆంధ్రప్రదేశ్ అటవీ పెంపకం ప్రాజెక్టు క్రింద అమలు పరచడం జరుగుతున్నది. కేంద్ర ప్రతిపాదిత పథకాలు, రాష్ట్ర పథకాల క్రింద అడవుల పెంపకాన్ని కూడా చేపట్టడం జరిగింది.

(ఆ) 1999–2000 ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల క్రింద అడవులను అభివృద్ధిపరచడం కోసం కేటాయించిన నిధుల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

| | | |
|---|---|---|
| 1. | (16) సమగ్ర ప్రపంచ బ్యాంకు సహాయక అటవీ పెంపకం ప్రాజెక్టు | రూ.9057.00 లక్షలు |
| 2. | (06) సామాజిక అడవుల పెంపకం (ఎ.ఓ.ఎఫ్.ఎఫ్.పి) (రాష్ట్ర వాటా) | రూ.150.00 లక్షలు |
| 3. | (07) మిశ్రమ మొక్కల పెంపకం (రాష్ట్రం) (జన్మభూమి నర్సరీలు) | రూ.20.00 లక్షలు |
| 4. | (16) కోస్తా ప్రాంతాలలో షెల్టరు బెల్టులను పెంచడం. | రూ.445.00 లక్షలు |
| 5. | (04) టి.జి.పి. క్రింద పరిహారక అడువల పెంపకం. | రూ.48.44 లక్షలు |
| | మొత్తం | రూ.9720.44 లక్షలు |

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇంతవరకు రాష్ట్రంలో అటవీ ప్రాంతంలో ఎన్ని లక్షల ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగింది? అలాగే పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో ఈ అటవీ శాఖ పెంచే మొక్కలు పంపిణీ చేస్తారా? పచ్చదనం కార్యక్రమం క్రింద ఏఏ డిపార్టుమెంటు వారు మొక్కలను పెంచుతున్నారు? రాష్ట్రంలో వనసంరక్షణ సమితులు ఎన్ని ఏర్పాటు చేశారు? ఇంతవరకు ఎన్ని లక్షల ఎకరాలల్లో మొక్కలు నాటారు. రాబోయే సంవత్సరాలలో ఎన్ని ఎకరాలలో మొక్కలు నాటడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:– అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం అటవీ ప్రాంతం 63.8 లక్షల హెక్టార్లు ఉన్నది. అంటే మొత్తం 23 శాతం. మిగిలిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంకోసం వనసంరక్షణ సమితులు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రం మొత్తంమీద 6,580 వన సంరక్షణ సమితులు ఏర్పాటుచేసి 16.58 లక్షల హెక్టార్లను సాగులోకి తీసుకురావడంకోసం పథకాన్ని రూపొందించడం జరిగింది. దీంట్లో

3 లక్షల మంది భాగస్వాములు ఉన్నారు· రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ పథకం ద్వారా రాష్ట్రంలో ఎన్విరాన్‌మెంటు ప్రొటెక్షన్ కోసం భారీ ఎత్తున కార్యక్రమం చేపట్టిన సంగతి మీ అందరికి తెలుసు· ఈ సంవత్సరం 26 కోట్ల మొక్కలను మనం ర్నెజ్ చేయడం జరిగింది· రాబోయే సంవత్సరాలలో 27 కోట్ల మొక్కలను పెంచడంకోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది· వీటిలో ఫారెస్టు డిపార్ట్‌మెంటుతోపాటు డి·ఆర్·డి·ఎ·,
9·10 హార్టికల్చర్, మున్సిపాలిటీలు, అర్బన్ డెవలప్‌మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్
ఉ· మెంట్సు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్సు, ఇండస్ట్రీస్ అలాగే టి·టి·డి· తిరుపతి, ప్రయివేటు నర్సరీలు మొదలైన వారంతా కలిసి 27 కోట్ల మొక్కలు పెంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది

శ్రీ జి· బుచ్చయ్య చౌదరి – అధ్యక్షా, వనసంరక్షణ సమితుల ద్వారా వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంటు గురించి ఎన్ని హెక్టార్ల భూమి ఈ కార్యక్రమంలోకి తీసుకురావడం జరిగింది? ఈ కార్యక్రమంలో మెడికేటెడ్ వాల్యూ ప్లాంట్సుకు ప్రాధాన్యత ఇస్తున్నారా, లేదా? అవసరమైన స్థాయిలో నర్సరీలు డెవలప్ చేయడానికి తీసుకున్న కార్యక్రమాలు ఏమిటో తెలియచేయమని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· అయ్యన్న పాత్రుడు:– అధ్యక్షా, ఈ వనసంరక్షణ సమితి ద్వారా వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అమలు చేయడంకోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ యెత్తున చర్యలు తీసుకుంటుంది· 1999–2000 సంవత్సరములో 900 వి·ఎస్·ఎస్·ల ద్వారా వాటర్ షెడ్ ప్రోగ్రామ్, వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ చేయడంకోసం ఏర్పాటు చేయడం జరిగింది· ఈ సంవత్సరము నాబార్డు పథకం ద్వారా 900 వి·ఎస్·ఎస్·ల ద్వారా వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్, వాటర్ షెడ్ ప్రోగ్రామ్‌లు ప్రిపేర్ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది· ఆరు జిల్లాలలో మెడిసినల్ ప్లాంట్సు టేకప్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది· దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది·

శ్రీ ఎన్· ఆంజనేయులు·– అధ్యక్షా, వన సంరక్షణ సమితుల ద్వారా పెంచడబడ్డ అటవీ ప్రాంతాలలో కొంతభాగం కర్రను అడవి దొంగలు దొంగిలించడం జరుగుతున్నది· తద్వారా వీటి ఆదాయాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు వారు తీసుకుంటున్నారా? లేక వన సంరక్షణ సమితుల ద్వారా గ్రామీణాభివృద్ధికోసం ఇస్తున్నారా? అలాగే వి·ఎస్·ఎస్· సభ్యులకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ సిహెచ్:– అయ్యన్న పాత్రుడు:– వన సంరక్షణ సమితులు ఏర్పాటు చేసిన అటవీ ప్రాంతాలలో స్మగ్లింగ్ జరుగుతుందని గౌరవ సభ్యులు చెప్పారు· వి·ఎస్·ఎస్·లు క్యాప్చర్ చేసిన ల్యాండ్‌ను వారు జాగ్రత్తగా ప్రొటెక్టు చేసుకుంటున్నారు· మా దృష్టికి వచ్చిన వాటిమీద యాక్షన్ తీసుకొని క్యాన్సిల్ చేయడం జరిగింది· అటువంటివి ఏమైనా ఉంటే మాకు తెలియచేస్తే, వాటిమీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది· వీటిలో పదమూడు లక్షల మంది భాగస్వాములు ఉన్నారు· వీటిలో యాభై శాతం మంది స్త్రీలు ఉన్నారు· వారికి గ్యాస్ కనెక్షన్ ఇస్తే బాగుంటుందనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉంది· దీనిమీద డిస్కస్ చేయడం జరిగింది· త్వరలో నిర్ణయం తీసుకుంటాము·

శ్రీ ఎన్. అంజనేయులు:– స్మగ్లింగ్‌మీద వచ్చే ఆదాయం ఎవరు తీసుకుంటున్నారు?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు:– స్మగ్లింగ్‌వల్ల పట్టుబడ్డప్పుడు వచ్చే ఆదాయం గవర్నమెంటుకు వస్తుంది.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు:– మా నియోజకవర్గంలో కూడా వన సంరక్షణ సమితులు ఉన్నాయి. వీటిలో సభ్యులు ట్రైబల్స్ ఉంటారు. ట్రైబల్స్ అమాయకులు అవడం వల్ల ఫారెస్ట్ అధికారులు దోచుకొని అసలు మొక్కలే నాటడంలేదు. ఫారెస్ట్‌లో హిల్స్ ఉంటాయి. హిల్స్ మీద మొక్కలు నాటితే మాన్‌సూన్స్ అట్రాక్ట్ అయి వర్షాలు ఎక్కువగా పడతాయి. వి.ఎస్.ఎస్., ఇతర కార్యక్రమాల ద్వారా అడవులు అభివృద్ధి చేయడానికి కొండలను ఎంచుకుంటారా, లేదా? అక్కడ తూర్పుకనుమలు చాలా ఉన్నాయి. చాలా ఎకరాలు కొండలమీద నాటవచ్చు. అలా చేయడంలవల్ల వర్షాలు సమృద్ధిగా పడతాయి.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు:– గౌరవ సభ్యులు శ్రీకాకుళమునకు చెందిన వ్యక్తులు. వారు అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నారు. వనసంరక్షణ సమితి ద్వారా ఫారెస్టు డిపార్టుమెంటు వారు డబ్బులు తీసుకుంటున్నారని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. 6580 వన సంరక్షణ సమితులున్నాయి. వీటిలో పదమూడు లక్షల బెనిఫిషరీస్ ఉన్నారు. ఇంత పెద్దయెత్తున జరుగుతున్నప్పుడు అక్కడక్కడ పొరపాట్లు జరుగవచ్చు, కాదనడంలేదు. వి.ఎస్.ఎస్.లు జిల్లాలవారీగా ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి. ఎమ్.ఎల్.ఎ.లకు కూడా తెలుసు. వారు కూడా ఇన్‌స్పెక్ట్ చేసి డి.ఎఫ్.ఒ.లను అడగవచ్చు. మీ నియోజకవర్గంలో తప్పు జరిగితే, మాకు తెలియచేసినట్లయితే, ఆ సమితి సభ్యులమీద చర్య తీసుకుంటాము. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో పోడు వ్యవసాయం జరుగుతుంది. దానిని అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. రఘునాథరెడ్డి:– అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంటు గురించి కేంద్ర ప్రభుత్వం పదికోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ పథకం ఏ దశలో ఉంది? ఎప్పుడు ప్రారంభిస్తారు? అనంతపురం జిల్లాలో 1.5 లక్షల హెక్టార్ల వేస్ట్ ల్యాండ్ ఉంది. దానిలో మొక్కలు నాటడానికి ప్రభుత్వం ఏమైనా కార్యాచరణ రూపొందించిందా? ఇక్కడ రెవిన్యూ పోరంబోకు ఎక్కువ ఉంది. దానిని రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి తెచ్చి వి.ఎస్.ఎస్.లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుందా? అనంతపురం కరువు జిల్లా. అతి తక్కువ వర్షపాతం ఉంటుంది. వేప, తుమ్మ చెట్లు కొట్టి అటవీ ప్రాంతాన్ని తగ్గించటానికి చూస్తున్నారు. చెట్లు కొట్టకుండా అటవీ సంరక్షణ పరిధిని పెంచడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? అవగాహనా రాహిత్యంవల్ల నిప్పు పెడుతున్నారు. అందువల్ల పక్షులు, జంతువులు నశిస్తున్నాయి. దీనిమీద ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ గద్దె బాబురావు:– ఈ ప్రభుత్వం వి.ఎస్.ఎస్.లు ఏర్పాటు చేసి చాలామందికి అవకాశం కల్పించింది. ఈ మధ్య వరల్డ్ బ్యాంక్ టీమ్ వచ్చి పరిశీలించిన తరువాత, భారత దేశంలోకెల్లా ఆంధ్ర రాష్ట్రం చాలా బాగుందని చెప్పిన మాట వాస్తవమేనా? వి.ఎస్.ఎస్.లు వచ్చే సంవత్సరం కొత్తగా ఎన్ని ప్రారంభించే అవకాశం ఉంది? ఎంతమందికి అవకాశం

కల్పిస్తారు. మంత్రిగారు చెప్పిన సమాధానములో పోడు వ్యవసాయం వల్ల అడవులు పాడు అవుతున్నాయి. వాటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. పోడు వ్యవసాయాన్ని అరికట్టి ఎంతమందికి అవకాశం కల్పిస్తారు? ఎన్ని వి ఎస్.ఎస్ లు ఏర్పాటు చేస్తామో వాటిని ఎడ్యుకేట్ చేయడంకోసం నేషనల్ హైవేలవద్ద బోర్డులు పెట్టి, అడ్వర్టయిజ్‌మెంట్సు ఇప్పించే అవకాశం ఉందా?

శ్రీ వి. వేణుగోపాల్‌రెడ్డి (కావలి):– వి ఎస్.ఎస్.ల ద్వారా ఫారెస్ట్ ఆఫీసర్లు చాలా కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో ఈ కార్యక్రమాలు ఒక రకంగా బాగానే జరుగుతున్నాయి. నర్సరీలలో చెట్లను ఆరు నెలలు మాత్రమే పెంచుతున్నారు అందువల్ల చెట్లు త్వరగా నాటుకోకుండా చనిపోయే అవకాసం ఎక్కువగా ఉంది. మన ప్రక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో నర్సరీలలో చింత, వేప మొదలైన చెట్లను రెండు సంవత్సరాలు పెంచిన తరువాత నాటడంవల్ల సక్రమంగా నాటుకొని మంచి రిజల్ట్సు వస్తున్నాయి. దీని మీద ఏమి చర్య తీసుకుంటారు? ఈ రాష్ట్రంలో ఫారెస్టులు పెంచడానికి మేకలు లేకుండా గొర్రెలను పెంచే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? నర్సరీలలోని చిన్న చెట్లను మేకలు తినటంవల్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల గొర్రెలను పెంచే ప్రతిపాదన ఉందా?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు:– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ కోసం రూ. పదికోట్లు ఇచ్చింది అన్నారు. అది వాస్తవంకాదు. అటువంటి స్కీమ్ ఏది మా డిపార్ట్‌మెంటులో లేదని మనవి చేస్తున్నాను. చెట్లు నాటే కార్యక్రమం గురించి అడిగారు. శాటిలైట్ ద్వారా కొన్ని ఫోటోలు తీయించాము. వాటి ద్వారా ఎక్కడైతే వేకెంట్ ల్యాండ్ ఉందో అక్కడ చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.
9.20 ఉ. అడవుల్లో ఫైర్ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి, దానిమూలంగా అటవీప్రాంతం నాశనం అవుతోందని గౌరవసభ్యులు చెప్పారు. అటవీ ప్రాంతాల్లో ఫైర్ యాక్సిడెంట్స్ జరుగుకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది, దానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కొంత బడ్జెట్‌ను కూడా కేటాయించిందని మనవి చేస్తున్నాను. గద్దెబాబూరావు గారు మాట్లాడుతూ వరల్డ్‌బ్యాంకు బృందం మన రాష్ట్రాన్ని సందర్శించిన విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ మధ్యకాలంలో ప్రపంచబ్యాంకు బృందం మన రాష్ట్రానికి వచ్చి, వనసంరక్షణ సమితుల ద్వారా అటవీ ప్రాంతం అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను చూసి అభినందించడం జరిగింది. రాష్ట్రంలో మరింతగా అడవులను అభివృద్ధి చేయడానికి ఆర్థిక సహాయం చేస్తామని కూడా వారు ఒప్పుకోవడం జరిగిందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు పోడు వ్యవసాయ గురించి చెప్పారు. దీనివల్ల అటవీ ప్రాంతం తరిగిపోతోందని అన్నారు. ఎక్కడైతే పోడు వ్యవసాయం చేస్తున్నారో ఆ ప్రాంతంలో ప్లాంటేషన్ చేయడానికి, తోటలు పెంచడానికి సెంట్రల్ గవర్నమెంటు నుంచి పర్మిషన్ తీసుకొని చర్యలు చేపట్టాలనే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. మేకల పెంపకంవల్ల కూడా అడవులు నాశనం అవుతున్నాయని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది, మేకల పెంపకందార్లకు వాటి బదులు గొర్రెలను యివ్వాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు

మనవి చేస్తున్నాను. అదేవిధంగా నర్సరీలో ఆరు మాసాలపాటు పెంచిన మొక్కలను నాటడం వల్ల సరిగా పెరగకపోవడం, కొన్ని సమయాల్లో చచ్చిపోతున్నాయని గౌరవసభ్యులు చెప్పారు, మొక్కలను మూడు సంవత్సరాలపాటు నర్సరీలో పెంచిన తర్వాత వాటిని నాటే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

### INTRODUCTION OF COMPREHENSIVE AGRICULTURE POLICY

42---

*264-Q.- Sri Challa Rama Krishna Reddy (Koilkunta):- Will the Minister for Agricultural be pleased to state:

(a) whenther the Government is introducing the Comprehensive Agriculture Policy in the State;

(b) if so, the extent of benefits that are to be extended to the ryots with the said policy; and

(c) the details thereon?

Minister for Agriculture (Sri V. Shobanadreshwar Rao:- (a) In November 1999, a Cabinet Sub-Committee was constituted. The Sub-Committee obtained suggestions from Scientists, various farmers Organisations etc., and they are under active consideration of the Committee. On receipt of Recommendations of the Sub-Committee, Government will take a decision to introduce Comprehensive Agriculture Policy in the State.

(b) Too early to give details at this stage.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు వివరాలు చెప్పడంలో చాలా పొర్రిగా ఉన్నట్లున్నారు. అసలు 'సమగ్ర వ్యవసాయ విధానం' అంటే ఏమిటో కొంచెం వివరించమని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:- మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో నూటికి 66 మంది ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలోగాని, దేశంలోగాని చాలా కాలం క్రితమే పారిశ్రామిక విధానం ప్రవేశపెట్టడం జరిగింది. అయితే వ్యవసాయ విధానమన్నది అటు కేంద్రంలోగాని, రాష్ట్రంలోగాని ప్రవేశ పెట్టబడలేదు. భారతదేశంలో రెండు రాష్ట్రాల్లో, పశ్చిమ బెంగాల్ మరియు కర్నాటక రాష్ట్రాలలో మాత్రమే వ్యవసాయ విధానాలు ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ఉత్పాదకతను పెంచడానికి, వ్యవసాయదారుల ఆదాయాన్ని పెంచి తద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఒక వ్యవసాయ విధాన పత్రాన్ని ప్రవేశపెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం నేచురల్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌మీద ఒక కేబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. సబ్‌కమిటీ వివిధ ప్రాంతాల్లో జాతీయ సదస్సులు నిర్వహించింది. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, వరంగల్, హైదరాబాదు తదితర

శ్రీ ఎస్ నరసింహయ్య:– ఎంత లాభం వచ్చింది చెప్పలేదు. రూ.10 కోట్లు ఖర్చుపెడితే రూ.2 కోట్లు లాభం వచ్చింది. ఎన్ని కోట్లు ఖర్చు పెడితే ఎంత లాభం వచ్చిందో కూడా చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్:– మీరు కూర్చోండి. క్వశ్చన్ నెం.273. మినిష్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్.

## ప్రతి మండలంలోను పి.హెచ్.సి.ల మంజూరు

43—

*273–సర్వశ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు, పి. రఘునాథరెడ్డి, శ్రీమతి పి. వరలక్ష్మి, సర్వశ్రీ గద్దె బాబురావు, టి. త్రిమూర్తులు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, పి. ముత్యంరెడ్డి (దొమ్మాట), డి. ఉమామహేశ్వరరావు (నందిగామ):– వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర వ్యాపితంగా ప్రతి మండలంలోను పి.హెచ్.సి.లను మంజూరు చేయాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరము లెవ్వి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎస్. అరుణ):– (అ) రాష్ట్ర ప్రభుత్వం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వ సూత్రాలను అనుసరిస్తుంది. ఆ సూత్రాల ఆధారంగా మైదాన ప్రాంతాలలోని ప్రతి 30,000 జనాభాకోసం, గిరిజన ప్రాంతాలలో ప్రతి 20,000 జనాభాకోసం ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పవలసి వుంటుంది.

(ఆ) రాష్ట్రంలో ప్రస్తుతానికి 1386 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయి. రాష్ట్రంలోని జనాభా సూత్రాల ప్రాతిపదికప్పైన అదనంగా 503 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరంవుంది.

శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు:– మంత్రిగారినుండి నేను తెలుసుకోగోరుతుంది ఏమంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో పి.హెచ్ సి. నెలకొల్పాలనే ప్రతిపాదన ఏదైనా రాష్ట్ర ప్రభుత్వంవద్ద ఉందా? రాష్ట్రవ్యాప్తంగా 1100 పైబడి మండలాలు ఉన్నాయి. ప్రతి మండల కేంద్రంలోగాని, ఆ మండలంలో ఉన్న గ్రామాల్లోగాని పి.హెచ్.సి. నెలకొల్పాలనే ప్రతిపాదన ఉందా? ప్రస్తుతం పనిచేస్తున్న పి.హెచ్.సి.లలో డాక్టర్లు ఉన్నారా? ఇప్పుడు ఆ కేంద్రాలు ఎట్లా పనిచేస్తున్నాయి? అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

డా.ఎస్. అరుణ:– అధ్యక్షా, మండలాల ప్రాతిపదికన కంటే జనాభా ప్రాతిపదికగా అనగా సాధారణ ప్రాంతాలలో 30,000 జనాభా ఉన్న ప్రాంతాలలో ఒక పి.హెచ్.సి., గిరిజన ప్రాంతాలలో అయితే 20,000 జనాభా ఉన్నచోట్ల ఒక పి.హెచ్.సి. ఇవ్వడం

జరుగుతోంది. ప్రతి పి.హెచ్.సి.కి సరిపోయిన డాక్టర్స్‌ను ప్రొవైడ్ చేయటం జరిగింది. కొన్ని పి.హెచ్.సి.లలో డాక్టర్స్ లేనందున 445 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌ను కాల్‌ఫర్ చేయటం జరిగింది. అందులో ఎస్.సి. డాక్టర్స్ 67 మంది, ఆబ్సెంటీస్ 160 మంది డాక్టర్లు ఉన్నారు. 228 డాక్టర్స్ నియామకం జరగవలసి ఉంది. తప్పనిసరిగా అన్ని పి.హెచ్.సి.లలో డాక్టర్స్‌ను ఇస్తాము.

శ్రీ గద్దె బాబూరావు:— మంత్రిగారు మాట్లాడుతూ మండల కేంద్రంలోనేకాకుండా వేరేచోట్ల కూడా ఈ పి.హెచ్.సి.లు ఉన్నాయన్నారు. అలా ఎన్ని ఉన్నాయి? ఇవి అద్దె భవనాలల్లో, చిన్నచిన్న భవనాలల్లో ఉన్నాయి. వాటికి పక్కా భవనాలను వెంటనే నిర్మించాలనే ఆలోచన ఏమైనా ఉందా? వాటికి ట్రాన్స్‌పోర్టు సదుపాయం కల్పించారా? రెండు, మూడు ఆరోగ్య కేంద్రాలకు కలిపి ఒక వెహికిల్ ఇచ్చారు. అవి పూర్తి స్థాయిలో ఉపయోగపడుతున్నాయా, లేదా? ప్రజలకు అందుబాటులోలేని ఆరోగ్యకేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే చోట్లకు తరలించే యోచన మీకు ఉందా?

డా. ఎస్. అరుణ:— అధ్యక్షా, 105 మండలాల్లో పి.హెచ్.సి.లు లేని మాట వాస్తవం. బోధనా హాస్పటల్స్, జిల్లా హాస్పటల్స్, ఏరియా హాస్పటల్స్, కమ్యూనిటీ హాస్పటల్స్ రోగులకు సేవల అందించటంవల్ల ఆయా కేంద్రాలలో పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయటంలో కొంత ఆలస్యం అయినది. అంబులెన్స్‌ల గురించి అడిగారు. ఏయే హాస్పటల్స్‌లో ఉన్నాయో అవి సర్వీసెస్ అందిస్తున్నాయి. అంబులెన్స్‌లు లేనిచోట్ల హైర్‌మీద అంబులెన్స్‌లు తీసుకునే ఏర్పాటుచేయటం జరిగింది. పి.హెచ్.సి.లు ప్రజలకు అందుబాటులో లేవని తెలిసినప్పుడు ఉన్నవాటిని వారికి అందుబాటులోకి తెస్తున్నాము. పి.హెచ్.సి.లకు ప్రభుత్వం పక్కా బిల్డింగ్‌లు కట్టడానికి సిద్ధంగా ఉన్నది.

శ్రీ టి. త్రిమూర్తులు:— అధ్యక్షా, మండలానికో పి.హెచ్.సి.చొప్పున కాకుండా 30,000 జనాభా ప్రాతిపదికన ఇవి మంజూరు చేస్తున్నామని చెప్పారు. సుమారు 70,000 మంది నా నియోజకవర్గంలోని రామచంద్రాపురం రూరల్ మండలంలో ఉన్నప్పటికీ ఈరోజు వరకు అక్కడ ఒక్క పి.హెచ్.సి. కూడా లేదు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, లేదా? అక్కడ పి.హెచ్.సి. కట్టించాలనే ఆలోచన జరుగుతున్నదా, లేదా? సరైన వైద్య సదుపాయంలేక జనాలు అనేక ఇబ్బందులుపడుతున్నారు. అధికారులు క్రింది స్థాయినుండి ప్రతిపాదనలు పంపించారు. కనుక వెంటనే అక్కడ పి.హెచ్.సి. నిర్మించే ఆలోచన ఉందా, లేదా?

డా. ఎస్. అరుణ:— 503 పి.హెచ్.సి.లు నిర్మించటానికి ప్రభుత్వం నిర్ణయించినది. ప్రతి సంవత్సరం 60 పి.హెచ్.సి.లు క్రొత్తగా నిర్మించదలచాము. 556 పి.హెచ్.సి.లు ఇప్పుడు కన్‌స్ట్రక్షన్‌లో వేరియస్ స్టేజస్‌లలో ఉన్నాయి. ఈ సంవత్సరం 83 పి.హెచ్.సి.లు కన్‌స్ట్రక్షన్‌కు సిద్ధంగా ఉన్నాయి. రామచంద్రాపురంలో ఎ.పి.వి.వి.పి. హాస్పటల్, పి.హెచ్.సి. హాస్పటల్ నిర్మించటంలో కొద్దిగా డిలే అయినది. 507 పి.హెచ్.సి.లను రాబోయే రోజులలో వివిధ ఫేజస్‌లలో కన్‌స్ట్రక్ట్ చేయటం జరుగుతుంది.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):— పి.హెచ్.సి.లు కన్‌స్ట్రక్ట్ చేస్తున్నారు, చాలాచోట్ల ఇప్పటికీ డాక్టర్లు లేనిపరిస్థితి ఉంది. అటువంటి పి.హెచ్.సి.లు ఇప్పటికి ఎన్ని ఉన్నాయి? లేని వాటిల్లో ఎప్పటిలోగా డాక్టర్లను నియమిస్తారు? మందుల విషయం కూడా చాలా ఘోరంగా ఉంది, ఏ ఒక్క మందూ దొరకటంలేదు. వెళ్ళిన పేషెంట్స్‌కు చీటీలు వ్రాసి ఇచ్చి బయట మందులు కొనుక్కోమని చెబుతున్నారు, మందులు ఇవ్వటంలేదు. ప్రతి పి.హెచ్.సి.కి ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారు. అది కూడా దయచేసి చెప్పాలి.

9.40 ఉ. మేడం స్పీకర్:— ఇంద్రసేనారెడ్డిగారూ, మాట్లాడండి.....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:— మాకు సమాధానం చెప్పనివ్వండి. అందరికీ ఒకేమారు సమాధానాలు చెప్పాలంటే కొంతమంది అడిగిన వాటికి అసలు సమాధానాలు రావడంలేదు.

మేడమ్ స్పీకర్.— ఆ విధంగా అయితే క్వశ్చన్స్ అన్నీ కవర్ చేయడం కష్టం.

డా. ఎస్. అరుణ:— 86 పి.హెచ్.సి.లలో డాక్టర్లు లేని విషయం నిజమే. అయితే డిప్యూటేషన్ బేసిస్‌మీద డాక్టర్లను అక్కడికి పంపించడం జరిగింది, ఇంకో 445 మంది డాక్టర్లు నియామకంలో ఉన్నారు, అందులో ఇంకా 225 మంది డాక్టర్లను పోస్ట్ చేయవలసి వుంది ఎక్కడైతే డాక్టర్లు లేరో ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకువస్తే ఇమిడియట్‌గా డాక్టర్లను పోస్ట్ చేస్తున్నాం.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:— మెడిసన్స్‌కోసం ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు ఎంత బడ్జెట్ కేటాయించారో సమాధానం ఇప్పించండి. అక్కడ మందులు లేనటువంటి పరిస్థితి ఉంది. డబ్బులు ఇచ్చారా లేదా?

డా. ఎస్. అరుణ:— ప్రతి పి.హెచ్.సి.కి 35 వేల రూపాయల చొప్పున కేటాయించడం జరిగింది. ప్రతి పి.హెచ్.సి.లో కూడా మెడిసన్స్ ఉన్నాయి.

Dr.P. Sankara Rao:- It is not even one rupee per head.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:— మాట్లాడితే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం అంటారు. మెదడువాపు వ్యాధి తదితర రోగాలతో చనిపోయినవారు వున్నారు. అలాంటప్పుడు మనిషికి రూపాయి చొప్పున కేటాయిస్తున్నారంటే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి.

మేడమ్ స్పీకర్:— నేను ఇంద్రసేనారెడ్డిగారికి అవకాశం ఇచ్చాను....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):— ప్రతి మండలంలో పి.హెచ్.సి. ఉందన్నారు. ఈరోజు హాయత్‌నగర్ మండలంలో వున్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను షిఫ్ట్ చేసారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పెట్టాలని అక్కడి మండల్ జనరల్ బాడీ మీటింగ్‌లో నిర్ణయించారు. ఈ విషయములో ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? ఇక మరొక విషయం ఏమిటంటే 86 పి.హెచ్.సి.లలో ఇప్పటికీ డాక్టర్లులేరని మంత్రిగారు వేరే ప్రశ్నకు ఇచ్చిన రిటన్ ఆన్సర్‌లో పేర్కొన్నారు. అక్కడ ప్రత్యామ్నాయంగా

మెడికల్ ఫెసిలిటీస్ ఇస్తామంటున్నారు. ప్రత్యామ్నాయంగా మెడికల్ ఫెసిలిటీస్ ఇస్తున్నామంటే ఎక్కడినుంచి ఇస్తున్నారు? డాక్టర్ల పోస్టులను ఎన్‌సూయింగ్ ఇయర్‌లో ఫిలప్ చేస్తామంటున్నారు. అంటే ఫైనాన్షియల్ ఇయర్‌లోగా ఫిలప్ చేస్తారా లేక క్యాలెండర్ ఇయర్‌లోగా ఫిలప్ చేస్తారా?

డా. ఎస్. అరుణ:— ఇది స్పెసిఫిక్‌గా నేను నోట్ చేసుకోవడం జరిగింది, గౌరవ సభ్యులకు ఇన్‌ఫర్మేషన్ ఫార్వెడ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— వారు ఇచ్చిన రిప్లయే వారి దగ్గరలేకుంటే ఎట్లా? ఒక ప్రశ్నకు వారు ఇచ్చిన ఆన్సర్‌లో డాక్టర్ల పోస్టులను ఫిలప్ చేస్తామని చెప్పారు. ఇప్పుడు ఇచ్చిన ఆన్సర్‌లో ఎన్‌సూయింగ్ ఇయర్‌లో డాక్టర్ల పోస్టులను ఫిలప్ చేస్తామన్నారు. వారి దగ్గర సమాధానం లేకపోవడం ఏమిటి?

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:— అధ్యక్షా.....

మేడమ్ స్పీకర్:— మంత్రిగారు మీకు సమాధానం ఇచ్చారు.

డా. ఎస్. అరుణ:— 445 డాక్టర్ల పోస్టుల్లో నియామకానికి అక్టోబర్ నుంచి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసాం. ఏప్రిల్ 10, 11 తారీఖులనుంచి వాటిని ఫిలప్ చేస్తే అయిపోతుంది.....

డా. పి. శంకర్‌రావు:— అధ్యక్షా.....

మేడమ్ స్పీకర్:— మీరు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానాలు చెప్పారు.

డా. పి. శంకర్‌రావు (షాద్‌నగర్):— అధ్యక్షా, మీద్వారా మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకొన్నది ఏమిటంటే రూరల్ ఏరియాస్‌లో ప్రతి ప్రైమరి హెల్త్ సెంటర్‌కు రూ. 35,000/—ల చొప్పున మంజూరు చేస్తున్నారంటే మండలంలో 35 వేల జనాభా వుంటున్నప్పుడు మనిషికి రూపాయి చొప్పున కూడా రావడంలేదు. అందువల్ల ఈ మొత్తాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను. మనిషికి ఒక రూపాయి చొప్పున మంజూరు చేయడమంటే అన్యాయం. ఎమర్జెన్సీ వస్తే, అంటు వ్యాధులు ప్రబలితే చాలా గడ్డు పరిస్థితి వస్తుంది. పేద ప్రజలకు న్యాయం చేయాలి....

మేడమ్ స్పీకర్:— మీకు ఆన్సర్ వద్దా? మంత్రిగారు ఏదో చెప్పదలచుకొన్నారు...

డా. ఎస్. అరుణ:— ఒక్కొక్క పి. హెచ్. సి. కి క్వార్టర్‌కు రూ. 35,000/—ల చొప్పున అంటే సంవత్సరానికి రూ. 1,40,000/—ల చొప్పున ఇస్తున్నాం. గతంలోకంటే పరిస్థితిని చాలా మెరుగుచేసాం. అవి సరిపోతున్నాయి, ఎక్కడ కూడా మందుల కొరత లేదు.

డా. పి. శంకరరావు:— మందులు ఎక్కడా లేవు. సిటీలో వుండి హ్యాటెక్ అంటూ మాట్లాడుతున్నారు. హ్యాటెక్ కాదు, పేద ప్రజల రెస్క్యూకు రావలసిన అవసరం ఉంది...

శ్రీ జె. రత్నాకర్‌రావు (బుగ్గారం):- మాకు అవకాశం ఇవ్వండి······

మేడమ్ స్పీకర్:- నెక్స్ట్ క్వశ్చన్····

## RE-EMPLOYMENT OF RETIRED EMPLOYEES IN THE WAKF BOARD

44--

*10-Q.- Sarvasri Asaduddin Owaisi (Charminar), Akbaruddin Owaisi, Syed Sajjad (Karwan) and D. Nagender:- Will the Minister for Municipal Administration and Wakf be pleased to state:

(a) whether it is a fact that the Wakf Board is resorting to continue a large number of retired employees in service beyond the age of 60 years by violating the regulations of the Board;

(b) whether it is also a fact that number of Governemnt employees who are taken on deputation by the Board are being absorbed against the service regulations; and

(c) if so, the action to be taken to check the violation of service regulations of the Board?

Minister for Municipal Administration and Wakf (Sri N.Md. Farooq):- (a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

Sri Asaduddin Owaisi:- Madam Speaker, there are two parts in the Question. One is 'Whether it is a fact that the Wakf Board is resorting to continue a large number of retired employees in service beyond the age of 60 years by violating the Regulations of the Board. (b) part of the question is 'Whether it is also a fact that a number of Government Employees who are taken on deputation by the Board are being absorbed against the serivce regulations' and (c) is 'If so, the action to be taken to check the violation of service regulations of the Board?'. The Hon'ble Minister's reply is like this: For (a) No, Sir. For (b) No, Sir. For (c) Does not arise.

I would like to point out to the Hon'ble Minister giving specific examples of the employees who are appointed in the Wakf Board. Mr. Habeebuddin Ansari, Executive Officer (Retired MRO) was appointed in 1996. Mr. Quazi M.A. Rabbani, Law Officer, (Retired Sub-Judge) was appointed in 1995. Mr. Quader Mohiuddin, Law Officer (Retired Judge) was appointed in 1996. Mr. Sayeeduddin Hassan, Chief Rent Collector (Retired Inspector in MCH) was appointed in 1995. Mr. Mohd. Kaleemuddin, Darga Badapahad, Nizamaad was

appointed in 1996. Mr. Quazi Anjum Arifi is aged 67 years. What does the Wakf Board say? As per Sub-Section (3) of Section 22 of the A.P. State Wakf Board Regulations of 1963, no retired officer shall continue in the service of the Wakf Board for two years or upto 60 years. On the other hand, the said Officers are working for more than two years against the Regulation which is illegal. The Government has issued a Memo directing the Wakf Board to treat the appointment of retired officers as Legal Assistants only and not as fulfledged officers. In the matter of Mr. Quazi M.A. Rabbani, Mr. Mohd. Kaleemuddin and Mr. Haeebuddin Ansari ,the Wakf Board is treating them as Law Officers. Thereby the Wakf Board, itself, is contravening the provisions of the Government Memo. With regard to the second part of the question, there are set guidelines to the Wakf Board and according to the provisions of the Regulation of the Wakf Board there is no scope to absorb any deputationist in the Wakf Board. But, what you have done with regard to the Accounts Officer? He is absorbed. He is from the Industries Department. you appointed him as Accounts Officer, against the provisions of the Regulation. You, yourself, made the Regulation and you, yourself, are making appointments violating the Regulation. Are you going to remove them? Are you going to remove the Accounts Officer because his appointment is itself against your own Wakf Board Regulation?

9·50 ఉ· శ్రీ ఎన్·ఎండి· ఫరూక్:- గౌరవ సభ్యులు ఫస్ట్ క్వశ్చన్ చేశారు· దానికి గవర్నమెంటు సర్వీసులో ఎవరు అయినా ఉన్నారా అని అడిగారు· లేరని చెప్పాను· డెప్యుటేషన్‌మీద నలుగురిని వేసుకోవడం జరిగింది· రెండు వేలు, నాలుగు వేలు కన్‌సాలిడేటెడ్ పేమెంటు మీద తీసుకున్నారు· వారి అవసరం వుంది కాబట్టి వేసుకున్నాము· దాదాపు 3 ఎల కేసులు హైకోర్టులో వున్నాయి· లా ఆఫీసర్స్ అవసరం వుంది· కాబట్టి, రిటైర్ అయినవారు కావాలని, సబ్‌జడ్జెస్‌ను తీసుకోవడం జరిగింది· అలాగే ఒక ఎకౌంట్స్ ఆఫీసర్స్‌ను వేసుకోవడం జరిగింది· అది వాస్తవం· రెండు విధానంలో మార్పులు, తేర్పులు రావాలని, వక్ఫుబోర్డు ఆస్తులు పోతున్నాయని, ఆస్తులపై రెంటు సరిగా రావడంలేదని ముఖ్య ఉద్దేశ్యంతో ఆఫీసర్‌ను వేసుకోవడంవల్ల రూ·90 వేలు ఆదాయం వస్తుండగా అది ప్రస్తుతం రూ·5 లక్షలకు పెంచడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను·

**Sri Asaduddin Owaisi:-** I do not want to go into what they have done in the service. your rules are there and your regulations are there. Whether you have contravened the regulations or not? The Government Memo. directs the Board to treat the appointment of retired officers as Legal Assistants which you have violated. Sub-section (3) of section 22 of the Wakf Board Regulation clearly says that no retired officer shall continue in service of the Board for more than two years or upto the age of 60 years. The persons whom I have

given as examples are beyond the age of 60 years. They are appointed in 1995 and more than two years lapsed. There is a provision in the Wakf Board Regulation that no officer will be absorbed who came on deputation, to the Wakf Board. Your Accounts Officer is from the Industries Department. your actions and your own Regulations are in contrary to the Government Memo. You have to give specific answer. If someone is collecting money it is not a favour. He is doing his job.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:- గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు సర్వీసులో లేరు. డెప్యుటేషన్‌మీద తీసుకున్నాము. గవర్నమెంటు పర్మిషన్‌తో తీసుకోవడం జరిగింది. వారి సేవలు అవసరం వుంది కాబట్టి తీసుకోవడం జరిగింది. ఎకౌంట్స్ ఆఫీసర్ గురించి ప్రత్యేకంగా చెప్పారు. వారు ఎ.పి.ఎస్.ఐ.డి.సి. వైండింగ్ ఆఫ్ అయినప్పుడు వారు వక్ఫుబోర్డు కావాలని కోరినప్పుడు, వారు సర్వీసులో ఉన్నప్పుడు తీసుకోవడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- The appointments which you have made are against your own Regulations. Your Act clearly says that if you appoint a retired officer he should not be in service for more than two years or beyond the age of 60 years. Can the Hon'ble Minister says whether there is a regulation in the Wakf Board or not which clearly says that if a person comes under deputation he cannot be absorbed in the service of the Wakf Board.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:- ఇందాక చెప్పాను మేడమ్ స్పీకర్‌గారు. కేవలం డెప్యూటేషన్ మీద తీసుకోవడం జరిగింది. వారు వచ్చిన తరువాత వక్ఫు బోర్డు చాలా సమర్థవంతంగా నడుస్తూ వుంది. వక్ఫుబోర్డుకు అవసరం వుండగా తీసుకోవడం జరిగింది. రూల్సుకు వ్యతిరేకంగా తీసుకోలేదు.

శ్రీ డి.నాగేందర్:- గౌరవసభ్యులు రిపీటెడ్‌గా అడిగారు. వక్ఫుబోర్డు యొక్క రూల్సుకు వ్యతిరేకంగా మీరు లా ఆఫీసర్స్‌ను ఎప్పాయింటు చేశారు. ఇందులో ఆరు మందిని ఎప్పాయింటు చేశారు. మళ్లీ వారిపేర్లను చదివి వినిపించడం మంచిది కాదు. గవర్నమెంటు ఏక్టు ప్రకారంగా లీగల్ ఎసిస్టెంట్సు అని వారు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేసినా గవర్నమెంటు నుంచి - The Government issued a Memo directing the Wakf Board to treat the appointment of retired officers as legal assistants. As per Sub-section(3) of Section 22 of 1963 A.P. Wakf Board a retired officer cannot be continued in service for more than two years or upto the age of 60 years. లీగల్ ఎసిస్టెంట్స్ అని గవర్నమెంటు నోట్ పంపించిన తరువాత మీరు లా ఆఫీసర్స్‌గా ఎలా ట్రీట్ చేస్తున్నారు. రెండవది 60 ఏళ్లు దాటిన తరువాత - No retired officer shall continue in service of the Board for two years or upto the age of 60 years only. రెండు ఏళ్లు దాటిన తరువాత వారిని కంటిన్యూ చేస్తున్నారంటె - మీ మతలబు ఏమిటని మనవి చేస్తున్నాను. నేను, మీద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటె, ఈ లా ఆఫీసర్సును అడ్డం పెట్టుకున్ని బోర్డులో వున్న ఆఫీసర్సు అంతా

వక్ఫ్‌బోర్డు యొక్క కోట్లాది రూపాయల ఆస్తులను డెస్ట్రాయి చేస్తున్నారు. ఇల్లీగల్‌గా ముతవల్లీలను క్రియేట్ చేస్తున్నారు, కోట్లాది రూపాయలు విలువగల వక్ఫ్‌బోర్డు ఆస్తికి ప్రైవేటు వ్యక్తులకు ఏకైకంగా పెట్టుకుని ఇస్తున్నారని మంత్రిగారి దృష్టికి వచ్చిందా లేదా? వక్ఫ్ బోర్డులో జరుగుతున్న అవకతవకలు చూడడానికి కనీసం లా లేని వారికి పెట్టారు. ఆయన కేవలం యు.డి.సి. కేడరుకు చెందిన వారు. మంత్రిగారు లా గ్రాడ్యుయేట్స్ లేరని చెప్పుతున్నారు. వక్ఫ్‌బోర్డులో లా గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. సభ్యులు నాతో వస్తే నేను చూపగలను. వీరి సర్వీసెస్ కావాలని, లా ఆఫీసర్స్‌ను పెట్టమని చెప్పారు. స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు - లా అసిస్టెంట్స్‌ను ఛేంజ్ చేసి లా ఆఫీసర్స్‌గా నియమించారు.

మేడమ్ స్పీకర్:- మీరు క్వశ్చన్ అడిగాక, ఆన్సర్ చెప్పనీయండి? ఎంత టైమ్ కావాలి మీకు?

శ్రీ డి. నాగేందర్:- మీ ద్వారా నేను మంత్రిగారిని రెక్వెస్టు చేస్తున్నాను. లా ఆఫీసర్స్‌ను తీసివేయడానికి ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు. వక్ఫ్‌బోర్డు ప్రాపర్టీని కాపాడడానికి లా ఆఫీసర్స్‌ను వేస్తున్నారని అన్నారు. వారు ఏ రకంగా ఏక్షన్ చేస్తున్నారు. వారి రికార్డు అంతా వేరే దగ్గర వుంది. రిమోట్ వేరేవారి కంట్రోలులో వుంది - వారు కంట్రోలు చేస్తున్నారు. నా రెక్వెస్టు ఏమిటంటే, వారిని పంపించడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:- వారు రిక్వెర్డు సబ్‌జడ్జెస్. మూడు వేల కేసులు హైకోర్టులో వున్నాయని తెలుసు. ఇల్లీగల్ ఎక్టివిటీస్ జరుగుతున్నాయి. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి - వారు ఆస్తులను అమ్ముకుంటున్నారు. వారికి కాంట్రాక్టు బేసిస్‌మీద తీసుకున్నాము. అందువల్ల వక్ఫ్‌బోర్డుకు లాభం వచ్చింది.

## INTERNET FACILITY TO THE GRAM PANCHAYATS

45---

*344-Q.- Sarvasri Y.S. Rajasekhara Reddy (Pulivendula), P. Indra Reddy (Chevella), P. Jagan Mohan Rao (Bobbili), K.R. Suresh Reddy, Kanna Lakshmi Narayana (Pedakurapadu), T. Jeevan Reddy (Jagithyala), D.S. Redya Naik (Dornakal), K.P. Konda Reddy and B. Saraiah (Warangal):- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government is contemplating to extend the Internet facility to the Gram Panchayats as a part of poverty alleviation programme; and

(b) if so, the details thereon?

Minister for Finance (Sri Y. Ramakrishnudu):-(a) Yes Sir.

(b) Government intends to take Internet to the villages at the earliest.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మేడమ్ స్పీకర్, మంత్రిగారు మొదటి ప్రశ్నకు అవునండి అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని వినియోగించె కార్యక్రమం పరిశీలించడం జరుగుతోందని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెడతారా? గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితి మెరుగు పడడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా పేదరికాన్ని నిర్మూలించే కార్యక్రమాన్ని తీసుకోవడానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది. ఆ కార్యక్రమాలను చెప్పితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీద కాన్సెంట్రేషన్ చేస్తున్నారు. ఇన్ఫర్మేషన్
10.00 ఉ. టెక్నాలజీ ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని, ఆత్మహత్యలను నివారించ డానికి, ఆర్థిక వ్యవస్థ పటిష్టం చెయ్యడానికి ఐ.టి.ని ఎట్లా ఉపయోగిస్తారో ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ ప్రశ్న ఇంకా ఎలాబరేట్‌గా వస్తే బాగుంటుందని అనుకున్నాను. సింగిల్ సప్లిమెంటరీలో పడింది.

మేడమ్ స్పీకర్:- 10 గంటలయింది. ఎలవ్ చెయ్యలేను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- వాయిదా వేసి, షార్ట్ డిస్కషన్ పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాకు అభ్యంతరం లేదు. ఆ రకంగా అయితే నాకు సంతోషమే.

మేడమ్ స్పీకర్:- రెండు రోజులు డిస్కషన్స్ పెట్టుకున్నాము. డ్రింకింగ్ వాటర్, లా అండ్ ఆర్డర్ మీద కూడా ఉంది. డ్రాట్ మీద ఉంది. కనుక ముఖ్యమంత్రిగారూ, ఆన్సర్ చెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వీలయినంతవరకూ చెప్పడానికి ప్రయత్నం చేస్తాము. ఈ రోజు ప్రభుత్వం ఇంటర్నెట్ యాక్సెస్ అన్ని విలేజెస్‌కు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నది. దీనికోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేశాము. దీనివల్ల ఎకానమీ బాగా ఇంప్రూవ్ అయ్యే అవకాశం ఉంది. అంతేకాకుండా వ్యవసాయం కానీ, గ్రామీణ పరిశ్రమలు కానీ గ్రామీణ అవసరాలన్నీ కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఇంటర్నెట్ రాగలిగితే విలేజ్ నుంచి రాష్ట్ర స్థాయిలో కానీ, దేశంలో కానీ, ప్రపంచంలో కానీ నెట్ వర్కింగ్ ఉంటే రేట్స్ ఏ విధంగా ఉన్నాయో, తెలుసుకుని హ్యాండీక్రాఫ్ట్స్ కూడా పెట్టుకుని, ఇ-కామర్స్ ద్వారా వ్యాపారం చేసుకోవచ్చు. మధ్యదళారులు అవాయిడ్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇ-గవర్నెన్స్ కూడా పెడితే ఎం.ఆర్.వో. ఆఫీసులకు పోయే పని లేకుండా సర్టిఫికేట్స్ అన్నీ ఊళ్ళలోనే ఇచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే ఇన్ఫర్మేషన్ మొత్తం ఇంటర్నెట్‌లో పెట్టగలిగితే, గ్రామాలలో ఉండేవారు చూసుకుని, తదనుగుణంగా ముందుకు పోతారు. త్రాగునీరు సమస్య, మిగతా విషయాలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. ఐ.టి. ఎనేబుల్డ్ సర్వీసెస్ క్రింద చక్కటి ఉపయోగం ఉంటుంది. హైదరాబాదులో ఉంటే ఉద్యోగాలు వస్తున్నాయి. రాబోయే రోజులలో మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఐ.టి. ఎనేబుల్డ్ సర్వీస్

ఆ విధంగా నెట్ వర్కింగ్ ఉంటే, హైదరాబాదులో ఉండి పని చేసే పరిస్థితి లేకుండా, అనేక ప్రాంతాల నుంచి పని చేసే అవకాశం ఉంటుంది· ఇ–మెయిల్ ఫెసిలిటీ వస్తుంది· ఇంటర్నెట్‌తో ఆటోమేటిక్‌గా ఇ–మెయిల్ ఫెసిలిటీ వస్తే, ఎక్కడికి కావాలన్నా ఇ–మెయిల్ ఇచ్చుకోడానికి వీలుంటుంది· కమ్యూనిటీ ఇ–మెయిల్ ఇంటర్నెట్ పెట్టుకుంటే ఒక్కరికే కాకుండా ఊరందరికీ ఉపయోగించవచ్చు· ఎస్·టి·డి· ఫోన్ మాదిరిగా పది మంది ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది· ఆ విధంగా గ్రామంలో ఎవరయినా ఇ–మెయిల్ పంపాలంటే ఇంటర్నెట్ ద్వారా ఇప్పించి, తిరిగి అక్కడ నుంచి తెచ్చుకునే అవకాశం ఉంది· ఇ–మెయిల్ కాకుండా ఇ–వాయిస్ కూడా వస్తోంది· దానివల్ల మనం మాట్లాడాలనుకున్నది వినిపించవచ్చు·

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– కరెంటు ఉంటే కదా?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మనకి ఇవే ఆలోచనలు· శుభం పలకమంటే అవే ఆలోచనలు· ఒకప్పుడు కరెంటు ఎట్లా ఉందో, ఇప్పుడు ఎట్లా ఉందో చెప్పక్కరలేదు· తెలిసిందే· ఎప్పుడూ కూడా నరనరాల్లో నెగిటివ్ ఆలోచనలే పెట్టుకుంటారు· అవి పోవాలన్నా, దేవుడు కూడా పోగొట్టలేడు· దాని గురించి బాధలేదు· ఇంటర్నెట్ ద్వారా లాభాలు అడిగారు· లాభాలు చెబుతున్నాను· కరెంటు విషయంలో ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది· కావాలంటే కాంగ్రెస్ వారిని కరెంటు వద్దని కోరుకోమనండి· మేము కరెంటు ఇస్తాము· ఏవిధంగా ఇస్తామో చేసి చూపిస్తాము· వారు అదే కోరుకుంటారు· గ్రామీణ ప్రాంతాలలో కరెంటు ఉండరాదు· దరిద్రం ఉండాలి, చదువు ఉండరాదు అనుకుంటారు· అప్పుడే వారు చెప్పింది నమ్ముతారు, ఎన్ని విధాలుగా అరిష్టాలు కావాలో అన్నీ కోరుకుంటారు· కానీ ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉంది· పేదరికం పోగొట్టాలి· కరెంటు ఇవ్వాలి· లేటెస్టు టెక్నాలజీ గ్రామీణ ప్రాంతాలకు పోవాలి· ఇంటర్నెట్ ద్వారా ఎడ్యుకేషన్ ఫెసిలిటీ వస్తుంది· గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 23 జిల్లాలలో సుమారు అన్ని జిల్లాలలో కూడా ఇంటర్నెట్ ఇప్పటికే ప్రారంభించింది· ఆ విధంగా కూడా ఇంటర్నెట్ ద్వారా ఎడ్యుకేషన్, టెలీ–మెడిసిన్స్ వంటివి ప్రమోట్ చేసే అవకాశం ఉంటుంది· ఫైబర్ ఆప్టిక్ బ్యాక్‌బోన్ కావాలి· దానివల్ల చాలా అప్లికేషన్స్ ద్వారా ముందుకు పోయే అవకాశం ఉంటుంది· ఫైబర్ ఆప్టిక్, కేబుల్ నెట్ వర్కింగ్ కావాలి· వైర్‌లెస్ ద్వారా, టెక్నాలజీ ద్వారా ముందుకుపోయే అవకాశం ఉంది· రెండూ మిక్స్ చేసి ముందుకు పోవచ్చు· శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా తీసుకుపోవచ్చు· టెలికామ్ ఫెసిలిటీ కూడా ఉపయోగించుకోవచ్చు· సెల్యులార్ ఆపరేట్ చేసుకోవచ్చు· సెల్యులార్ ఆపరేట్ చేసుకోవచ్చు· అదేకాకుండా కేబుల్ టి·వి· ఆపరేషన్‌కి ఉపయోగించుకోవచ్చు· మల్టీ మీడియా పెట్టుకుని ముందుకు పోయే అవకాశం ఉంది· దానికి కావలసింది మనకి ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ· ఇది బ్యాక్ బోన్ కావాలి· రాష్ట్రంలో దీనికిగాను ఎవరు వచ్చినా రైటాఫ్ వేజ్ క్రింది లీజుకు ఇచ్చేందుకు ఒప్పుకున్నాము· రమ్మని కోరుతున్నాము· ఇప్పటికే రిలయెన్స్ వచ్చింది· 'డి టెలీఫిల్మ్స్'కు పర్మిషన్ ఇచ్చాము· జి·వో· ఇచ్చాము· ప్రభుత్వం చాలా క్లియర్‌గా ఉంది· ఎవరికి ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ కావాలన్నా వారికి పర్మిషన్ ఇవ్వడానికి సిద్ధంగా

ఉన్నాము. ఫైబర్ ఆప్టిక్ కనెక్టివిటీ వస్తే చాలా వరకూ కంట్రోల్ అయ్యే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇంటర్నెట్ యాక్సెస్ ఉంటుంది. శాటిలైట్ కనెక్టివిటీ కోసం ఆలోచిస్తున్నాము. అది తీసుకుంటే, ఇంటర్నెట్‌కే కాకుండా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌కి కూడా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుంది. దానికోసం ప్రయత్నం చేస్తున్నాము. ఐ.ఎస్. ప్రొవైడర్స్ మొత్తం 225 మంది భారతదేశంలో లైసెన్స్ హోల్డర్స్ ఉంటే, మన రాష్ట్రంలోనే 53 ఐ.ఎస్. ప్రొవైడర్స్ ఉన్నాయి. 1/4వ వంతు ఇక్కడ ఉన్నాయి. భారీ యెత్తున ముందుకు పోయే అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలకు పోతే ఇంగ్లీషే కాకుండా తెలుగు అవసరం ఉంటుంది. తెలుగు ఇంట్రడక్షన్‌కోసం, కరెక్షన్స్ చెయ్యడానికి అఫిషియల్ లాంగ్వేజ్ కమిటీ ఛైర్మన్‌ను పెట్టి, వర్కవుట్ చేస్తున్నాము. అది వస్తే గ్రామీణ ప్రాంతాలలో చలా ఈజీగా ఉంటుంది. టచ్ స్క్రీన్ వచ్చింది. మామూలు వ్యక్తులు కూడా ఆపరేట్ చేసే పరిస్థితి వస్తుంది. కంప్యూటర్‌తో ఫ్రెండ్లీగా ఉండవచ్చు. 2001 జూన్‌కి ఆక్సిజన్ ప్రాజెక్టు విశాఖపట్నంలో వస్తుంది. 138 కంట్రీస్‌కు కనెక్టు చేసే అవకాశం ఉంది. చేసుకోవచ్చు, అక్కడ నుంచి మన రాష్ట్రమంతా ఫైబర్ ఆప్టిక్ లైన్ కనెక్టివిటీ రెడీగా ఉంటే చాలా వరకూ ముందుకు పోతాము. రిలయెన్స్ వర్క్‌ను స్టార్టు చేశారు. ఆవిధంగా 5 వేల కి.మీటర్లు 23 జిల్లాలలో పాత తాలూకా హెడ్–క్వార్టర్స్‌కి అన్నిటికీ ఆగస్టు నాటికి కంప్లీట్ చేస్తారు. దాని తరువాత మేజర్ విలేజెస్‌కు పోతారు. తరువాత విలేజెస్‌కు పోతారు. ప్రభుత్వం చాలా ధృఢ సంకల్పంతో ఉంది. విలేజెస్‌లో అగ్రికల్చర్‌కు 9 గంటలు కరెంటు ఇస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలు కరెంటు ఇవ్వాలని అనుకుంటున్నాము.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

కాంగ్రెస్ వారు భరించలేరు. ఊహించి బాధ పడతారు. చూస్తూనే ఉండండి. మేము చేస్తూనే ఉంటాము. వారు ఇదే మాదిరిగా బాధపడడం తప్ప ఏమీ ఉండదు. ఒకటి సభ ద్వారా ప్రజలందరికీ తెలియచేస్తున్నాను. పట్టణాలకే ఐ.టి. పరిమితం కారాదు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చే సర్వీసెస్ కాకుండా, ప్రయివేట్ సర్వీసెస్ కానీ, ఇ–కామర్స్, ఇ–గవర్నెన్స్ ద్వారా డిస్టెన్స్ ఎడ్యుకేషన్, టెలీ–మెడిసిన్స్ అన్నీ కూడా గ్రామీణ ప్రాంతాలకు చేసే అవసరం ఉంది. దానికోసం ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ఉంది. ప్రతిపక్ష సభ్యులు నవ్వినా, బాధపడినా. వెక్కిరించినా సరే. 5 సంవత్సరాల నుంచి అదే చేస్తున్నారు. మేము చేసి తీరుతాం. దాని ఇంప్లిమెంటేషన్‌లో ఏ మాత్రం ఢోకా లేదని తెలియచేస్తున్నాను.

10.10 ఉ. ఏవయితే గ్రామీణ ప్రాంతాలలో ఉండే సమస్యల పరిష్కారంకోసం ఎకానమీని డెవలప్ చేయడంకోసం ఈరోజు ఇంటర్నెట్ ఫెసిలిటీస్ విలేజెస్‌కు తీసుకు వెళుతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:– మేడమ్ స్పీకర్....

మేడమ్ స్పీకర్:– ఓన్లీ సింగిల్ సప్లమెంటరీ బై ఇంద్రారెడ్డి. ప్లీజ్ సిడౌన్.

(అంతరాయం)

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మేడమ్ స్పీకర్, మేము అడిగింది ఏమిటంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటర్నెట్ అంశాన్ని గురించి వివరమైన జవాబు చెప్పడం జరిగింది. మాకు కావలసిన సమాచారం గౌరవ ముఖ్యమంత్రిగారి నుంచి గడచిన 5 సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు మౌలికమైన సదుపాయాలు లోపించినందున 35 వేల మంది ఆకలి చావులతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ పరిస్థితి అధిగమించడానికి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ఆర్థిక దుస్థితి నుంచి అధిగమించడానికి మౌలికంగా ఇంటర్నెట్ ఏవిధంగా వాడతారోనన్నది స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంటర్నెట్ ఫెసిలిటీ వచ్చిన తరువాత ఏవిధంగా కావాలంటే ఆ విధంగా ఉపయోగించుకోవచ్చు. ఈ రోజు రాష్ట్రంలో నిన్న చూశారు. ప్రెసిడెంట్ క్లింటన్‌గారు వచ్చినప్పుడు.....

శ్రీ డి.నాగేందర్:- మంచి నీళ్ళు లేవని చెప్పాడు సార్ ఆయన. ఇంక నేను ఏమి చెప్పాలి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- నాగేందర్ గారూ, కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డ్వాక్రా మహిళా సంఘాలు వారు తయారు చేసిన వస్తువులు ఇంటర్నెట్‌లో పెట్టి అమ్మే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా వారు వెబ్‌సైట్ తయారు చేసుకుని ఏ ఏ ప్రొడక్ట్స్ తయారు చేసుకున్నారో అవన్నీ కూడా వెబ్‌సైట్‌లో పెట్టి ఇంటర్నెట్ ద్వారా, ఇ-కామర్స్ ద్వారా అమ్మే పరిస్థితికి వచ్చారు. ఈరోజు ఇంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా కూడా వ్యవసాయదారులకు కావలసిన ఇన్‌ఫర్మేషన్ టైం టు టైం ఎలాంటి ఇన్‌ఫర్మేషన్ కావాలో ఇంటర్నెట్ ద్వారా వారికి అందించే అవకాశం పెడుతున్నాము. ధరలు కూడ పెస్ట్ ఏదయినా వచ్చినప్పుడు దీనికి కావలసిన ప్రికాషన్స్ ఇవన్నీ కూడ ఇంటర్నెట్‌లో పెట్టగలిగితే చాలావరకు ఉపయోగపడుతుంది. అదే మాదిరిగా ఇంకా ఏవేవి అప్లికేషన్స్ ఉన్నాయో అవన్నీ చేయడానికి ఉపయోగపడుతుంది. దీనివల్ల ఎన్ని విధాలుగా ఉపయోగించు కుంటే అంత ఫాస్ట్‌గా ముందుకు పోవడానికి వీలుంటుంది కాబట్టి ఇంటర్నెట్ ద్వారా అవన్నీ కూడ ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

**ఐ.టి.డి.ఎ. గ్రామాలలో గ్రామీణ రక్షిత త్రాగునీటి సరఫరా పథకాన్ని అమలు చేయుట**

46——

*128-సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు, పి. రఘునాథరెడ్డి, జి. బుచ్చయ్య చౌదరి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎం.వి.వి. సత్యనారాయణ, టి. త్రిమూర్తులు, శ్రీమతి పి. వరలక్ష్మి, శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఐ.టి.డి.ఎ. క్రింద ఉన్న గ్రామాలలో గ్రామీణ రక్షిత త్రాగునీటి సరఫరా పథకాన్ని అమలు చేస్తున్నారా;

(ఆ) అయినచో, ఆ వివరము లేవి?

గనుల శాఖామంత్రి (శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి):– (అ) అవునండీ

(ఆ) (9) ఐ.టి.డి.ఎ. డివిజన్లలో జిల్లావారీగా ఏర్పాటు చేసిన పి.డబ్ల్యు.ఎస్./ ఎం.పి.డబ్ల్యు.ఎస్.ల సంక్షిప్త వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | ఐ.టి.డి.ఏ. పేరు | పూర్తి అయినవి | | | ప్రగతిలో ఉన్న పథకాల సంఖ్య పి.డబ్ల్యు.ఎస్./ ఎం.పి.డబ్ల్యు.ఎస్. |
|---|---|---|---|---|---|
| | | పి.డబ్ల్యు. ఎస్.ఎస్. | ఎం.పి. డబ్ల్యు.ఎస్. | మొత్తం | |
| 1. | సీతంపేట | — | 51 | 51 | ఏమీ లేవు |
| 2. | పార్వతీపురం | 1 | 15 | 16 | ఏమీ లేవు |
| 3. | పాడేరు | 1 | 26 | 27 | ఏమీ లేవు |
| 4. | రంపచోడ వరం | 6 | 30 | 36 | 55 |
| 5. | కె.ఆర్.పురం | 6 | 67 | 73 | ఏమీ లేవు |
| 6. | భద్రాచలం | – | 119 | 119 | 43 |
| 7. | ఏటూరు నాగారం | 3 | 57 | 60 | 49 |
| 8. | ఉట్నూరు | – | 98 | 98 | 13 |
| 9. | శ్రీశైలం | – | 141 | 141 | 14 |
| | | 17 | 604 | 621 | 174 |

శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇది ఏజెన్సీ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తీర్చడానికి పెట్టిన పథకాలు. ఇందులో చూస్తే సీతంపేటవారు చెప్పిన ఎం.పి.డబ్ల్యు.ఎస్.51 పూర్తి చేశామని అన్నారు. పార్వతీపురం పి.డబ్ల్యు.ఎస్. ఒకటి పూర్తి చేశాము. ఎం.పి.డబ్ల్యు.ఎస్.–15, మొత్తం 16 పూర్తి చేశామని అన్నారు. రంపచోడవరం 6 పి.డబ్ల్యు.ఎస్. 30 ఎం.పి.డబ్ల్యు.ఎస్ మొత్తం 36 పూర్తి చేశాము అన్నారు. ఇంకా 55 పూర్తి చేయాలి అన్నారు. అంటే మొత్తం పథకాలకు సంబంధించి ఈ సమాచారం ఇచ్చారా? కొన్ని పథకాలకు మాత్రం ఈ సమాచారం, ఇచ్చారా? భద్రాచలంలో 119 ఎం.పి.డబ్ల్యు.ఎస్. పూర్తి చేశాము అంటున్నారు. కాని ఇంకా 43 పూర్తి చేయాలంటున్నారు. ఏటూరునాగారం మూడు పి.డబ్ల్యు.ఎస్., 57 ఎం.పి.డబ్ల్యు.ఎస్. మొత్తం 60 పూర్తి చేశాము అంటున్నారు. ఇంకా 49 పూర్తి చేయాలి అంటున్నారు. మొత్తం పథకాలకు సంబంధించి సమాచారం ఇచ్చారా? ఉన్నవాటినే సమాధానంలో ఇచ్చారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే గత రెండు మూడు సంవత్సరాల నుంచి

మంజూరయిన పథకాలు నత్తనడక నడుస్తున్నాయి. అవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇప్పటివరకు బ్యాలెన్స్ ఎంత ఉంది? ఎంతవరకు ఖర్చు పెట్టారు? రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి పథకాలు గిరిజన ప్రాంతాలలో ఏమయినా మంజూరు చేస్తారా?

శ్రీ పి. శ్రీనివాస్‌రెడ్డి:— 9 ఐ.టి.డి. డివిజన్స్ గౌరవ సభ్యులు చెప్పిన దానిలో 174 స్కీమ్స్ ఆన్ గోయింగ్ స్కీమ్స్ ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 1999–2000 ఆర్థిక సంవత్సరానికి రూ.13.10 కోట్లు అలాట్ చేయడం జరిగింది. ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.1.59 కోట్లు ఉంది. మొత్తం కలుపుకుని రూ.14.69 కోట్లు. ఈ స్కీమ్స్ అన్నీ పూర్తి చేయడానికి ఇప్పటివరకు రూ.8.66 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా స్పిల్ ఓవర్ వర్క్స్ చేయవలసి ఉంది. దీనికోసం రూ.6.95 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అవన్నీ కూడ త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది.

### అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సమగ్ర శిశు అభివృద్ధి

47—

*136—శ్రీమతి కె. అచ్చమాంబ (బూరుగుపూడి), శ్రీమతి పి. బాపనమ్మ (ప్రత్తిపాడు), శ్రీమతి టి. శోభా నాగిరెడ్డి, శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి):— మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సమగ్ర శిశు అభివృద్ధి కోసం పెద్ద సంఖ్యలో అంగన్‌వాడి కేంద్రాలను నెలకొల్పిన విషయం వాస్తవమేనా;

(ఆ) రాష్ట్రంలో ఎన్ని అంగన్‌వాడి కేంద్రాలను నెలకొల్పారు; ఈ కేంద్రాల ద్వారా ఎంత మంది శిశువులు ప్రయోజనం పొందుతున్నారు?

మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి):— (అ) అవునండి.

(ఆ) 251 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులలో 36,877 అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాల ద్వారా 25,67,636 మంది పిల్లలకు, 5,90,032 మంది మహిళలకు ప్రయోజనం చేకూరుతున్నది.

శ్రీమతి టి. శోభా నాగిరెడ్డి:— అధ్యక్షా, ఈ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుల క్రింద 36,877 అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్ వాడీ వర్కర్స్ పని చేస్తున్నారా? ఎక్కడైన ఖాళీలు ఉన్నాయా? ఖాళీలు ఉంటే అవి ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? అంతేకాకుండా మదర్ కమిటీలు ఎన్ని ఉన్నాయి? అవి ఏవిధంగా పని చేస్తున్నాయి? చాలా చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల కోసం డిమాండ్ ఉంది. కొత్తగా ఏయినా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా?

శ్రీమతి ఎస్. సరస్వతి:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో వర్కర్స్ ఉన్నారు. రెండవది మదర్ కమిటీల గురించి అడిగారు. మదర్ కమిటీలు దాదాపు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్నాయి. ఇంకా కొత్త ప్రాజెక్టులు వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో దాదాపు 143 పెట్టాలని ప్రతిపాదనలు ఉన్నాయి. అల్‌రెడీ 42 ప్రాజెక్టులు ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి. 2000–2001 నాటికి 35 ప్రాజెక్టులు, 2001–2002 నాటికి 35 ప్రాజెక్టులు, 2002–2003 నాటికి 31 ప్రాజెక్టులు టోటల్‌గా 143 ప్రాజెక్టులు ఇంప్లిమెంట్ చేయవలసి ఉంది.

10·20 ఉ· | గృహ విద్యుచ్ఛక్తి దురుపయోగంవల్ల విద్యుచ్ఛక్తి మండలికి నష్టం

48——

*180–సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి, డి. నాగేందర్:– ఇంధన శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విద్యుచ్ఛక్తి మండలి న్యాయ సలహాదారుడు గృహ విద్యుచ్ఛక్తిని తన నివాసంలో వున్న దంత వైద్యశాలకు వినియోగిస్తూ విద్యుచ్ఛక్తి మండలికి లక్షలాది రూపాయాలనష్టాన్ని కలుగజేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆయనపై తీసుకున్న చర్య ఏమి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె.సుబ్బారాయుడు):– (అ), (ఆ) లేదండీ, ఏమైనప్పటికి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో స్థాయి న్యాయ సలహాదారు, శ్రీ కె.జె.నరసింహం భార్య శ్రీమతి కె. రాజేశ్వరి జ్వాల ఇంటిలోని గృహ వినియోగ కేటగిరీ క్రింద ప్రస్తుతమున్న సర్వీసును 27–8–99న తనిఖీ చేయడం జరిగింది విద్యుత్ చౌర్యం క్రింద నేరం నెం.33/99గా ఒక కేసును నమోదు చేయడమైంది. అంతేకాకుండా, దానివలన రూ.2,70,776/–ల మొత్తం నష్టంగా మదింపు చేయడమైంది. ఆ ఆవరణలో ఆమె కుమారులు, డెంటల్ క్లినిక్ నడుపుతున్న డా.జ్వాలా చైతన్య, అడ్వకేటు అయిన జ్వాలా రజనీకాంత్ ఉంటున్నారు. నిందితుడు డా.జ్వాలా చైతన్య కోర్టు నుండి ముందస్తు జామీను పొందారు. కుమారు లిద్దరూ హైకోర్టులో రిట్ పిటిషను దాఖలు చేశారు. అది పెండింగులో వుంది.

డా.ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– అధ్యక్షా, 'ఎ' ప్రశ్నకు లేదండీ అని సమాధానమిచ్చారు. బి. ప్రశ్నకు కేసు బుక్ చేశామని అంటున్నారు. మాకు అర్థం కావడంలేదు. అసిఫ్‌నగర్, నాగేందర్‌గారి నియోజకవర్గంలో తప్పుగా విద్యుత్ వాడుకున్నందుకు ఫైన్ వేస్తాము కట్టమంటున్నారు. విద్యుత్ బోర్డే తప్పు చేసి తప్పుడు బిల్లులు పంపిస్తే దానికి వారు ఏమి చర్యలు తీసుకుంటారు? రెండవది చాలాచోట్ల ఈ దినం రాష్ట్రం మొత్తంమీద విద్యుత్ అధికారులు రైడ్ చేసి చాలావరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇలాంటి రైడ్స్‌లో ఎంతవరకు డబ్బులు వచ్చాయి? ఆ రైడ్స్‌లో ఎస్.సి.72 నిందల మండలం, ఎస్.సి.73 కె.వి. రత్నంనాయుడు, భాస్కర నాయుడు చిత్తూరు జిల్లాకు సంబంధించి, ఇంకొకటి ఎస్.సి.46, ఎస్.సి.177 ఒకాయం విలేజ్, చిత్తూరు జిల్లా.

మేడమ్ స్పీకర్:— నో. ప్రశ్న అడిగింది విద్యుచ్ఛక్తి మండలి న్యాయ సలహాదారు గురించి. దాని విషయంలో సప్లిమెంటరీ అడగండి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— ఆ ప్రశ్నకు సంబంధించే అడుగుతున్నాను మేడం. విద్యుత్ చౌర్యానికి సంబంధించే మాట్లాడుతున్నాను. ఎన్. చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. మరి వారి దగ్గర నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తారా?

మేడమ్ స్పీకర్:— స్పెసిఫిక్ క్వశ్చన్ అడగండి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— దానికి సంబంధించే అడుగుతున్నాను. పేపర్సులో వచ్చింది. ఎన్. చంద్రబాబునాయుడుగారు రూ. 1,43,000 విద్యుత్ బోర్డుకు బాకీ వున్నారని. అవి కూడా వసూలు చేస్తారా?

మేడమ్ స్పీకర్:— మీరు స్పెసిఫిక్ క్వశ్చన్ అడగండి. అంతే. దయచేసి కూర్చోండి. మినిష్టర్ ఫర్ ఎనర్జీ మాట్లాడండి.

శ్రీ కె. సుబ్బారాయుడు:— కె. జె. నరసింహంగారి పేరుమీద కనెక్షన్స్ డైరెక్ట్‌గా లేవు. వారి భార్య పేరుమీద వున్నవి. అయినప్పటికి కూడా ఆయన రాజీనామా చేయడం జరిగింది. డైరెక్ట్‌గా ఆయన ఇన్వాల్వ్‌మెంట్‌లేదు. దానిని మేము యాక్సెప్ట్ చేయడం జరిగింది. అన్ని రకాలుగా మేము చర్య తీసుకున్నాము. అదే విధంగా మిగిలిన వేరే విషయాలు ఏమయినా వుంటే వేరే రూపంలో వస్తే తప్పనిసరిగా వాటికి కూడా జవాబు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— ఈ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రే ఇలా వుంటే, సామాన్య మానవుడి పరిస్థితి ఏమిటి?

డా. పి. శంకరరావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారే బాకీ వుంటే ప్రజల పరిస్థితి ఏమిటి?

మేడమ్ స్పీకర్:— నేను ఎలౌ చేయడంలేదు. స్పెసిఫిక్ క్వశ్చన్ మీద సప్లిమెంటరీ ఏమయినా వుంటే అడగండి. నేను దానిపైన ఎలౌ చేస్తాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— ఈ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి బాకీ వుంటే ఇక రాష్ట్రం సంగతి ఏమిటి?

మేడమ్ స్పీకర్:— నేను ఎలౌ చేయడంలేదు. ఈ ప్రశ్నకు సంబంధించి ఏమయినా అడగండి. మంత్రిగారు సమాధానం ఇస్తారు.

డా. పి. శంకరరావు:— ముఖ్యమంత్రిగారి కరెంట్ కట్ చేస్తారా, లేదా చెప్పండి.

మేడమ్ స్పీకర్:— కూర్చోండి. క్వశ్చన్ నెం. 115.

(అంతరాయం)

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- నా ప్రశ్నకు ఆన్సర్ రాలేదు.

మేడమ్ స్పీకర్. - మీరు స్పెసిఫిక్ క్వశ్చన్ అడగండి. జవాబు వస్తుంది

డా. పి. శంకరరావు:- ముఖ్యమంత్రిగారు ఇంత పెద్ద ఎమౌంట్ కట్టకుంటే ఆయనకు కరెంట్ కట్ చేదులేదు మరి పేద ప్రజలకు ఎందుకు కట్ చేస్తున్నారు?

మేడమ్ స్పీకర్:- ఈ ప్రశ్నకు సంబంధించిన సప్లమెంటరీ ఏమయినా అడగండి. నేను ఎలా చేస్తాను. మంత్రిగారు సమాధానం చెబుతారు ఈ ప్రశ్నకు సంబంధంలేని క్వశ్చన్ అడగడం అనేది అక్సెప్టబుల్ కాదు

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు ఒక పేపర్లో వచ్చింది. దానిని ఇక్కడ వారు రెయిజ్ చేస్తున్నారు నేను వెరిఫై చేయిస్తాను. అలాంటిది ఏమయినా కట్టకపోయి వున్నట్లయితే ఇమమీడియట్‌గా ఈ రోజే కట్టిస్తానని తెలియజేసుకుంటున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నాకు ఐడియా లేదు. కట్టకపోతే తప్పకుండ ఈరోజే కట్టిస్తాను. ఇప్పుడు ముఖ్యమంత్రి గారికి దీనికి సంబంధంలేదు. అనవసరంగా ఎక్కడి బకాయిలో తీసుకువచ్చి ఇక్కడ చెప్పడం సమంజసంకాదు. వెరిఫై చేయిస్తాను. ఎమౌంట్ ఏమయినా వుంటే ఇమీడియెట్‌గా క్లియర్ చేస్తానని తెలియజేసుకుంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:- మేడం స్పీకర్ ఇప్పుడు 2000 సంవత్సరం. 1998వ సంవత్సరం నుంచి అంటే దాదాపు రెండు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగారికి సంబంధించిన భూములు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి కరెంట్ బిల్లులు చెల్లించక పోయినా ఆ కనెక్షన్స్ డిస్‌కనెక్ట్ కావడంలేదంటే ఎంత పెద్దఎత్తున అధికార దుర్వినియోగం జరుగుతున్నదో ఒక్క క్షణం ఆలోచన చేయండి. 20 సంవత్సరాల క్రితం ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ చెల్లించడంలో జాప్యం అయింది. కాబట్టి బాబు జగజ్జీవన్‌రాం తన పదవికి రాజీనామా చేసిన విషయం వాస్తవం ఔనా, కాదా? ముఖ్యమంత్రిగారికి ఒక చట్టం, మిగిలిన వాళ్లకు ఒక చట్టమా? ఎలక్ట్రిసిటీ బోర్డు వేల కోట్ల రూపాయలు నష్టాలలో వున్నదా, లేదా? ముఖ్యమంత్రిగారు స్వయంగా ఆయనకు సంబంధించిన పంపుసెట్ల బకాయిలు కట్టకపోవడం అర్థం ఏమిటి? ముఖ్యమంత్రిగారికి ఒక చట్టం, సామాన్యుడికి ఇంకొక చట్టం, ఇది న్యాయమా? భావ్యమా? సభ్యతా? దయచేసి జవాబు చెప్పవలసిన అవసరం వున్నది. సామాన్య మానవుడు రూ. 10/-లు, రూ. 20/-లు కట్టకపోతే వారికేమో కరెంట్ కట్ చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగారు డబ్బులు కట్టకపోతే మరి వారి కరెంట్ ఎందుకు కట్ చేయలేదు?

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

మేడమ్ స్పీకర్:- మీకు ఏమి కావాలి? వారు చెప్పవలసినది చెప్పారు. నేను ఎనర్జీ మినిష్టర్‌ను పిలిచాను. వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను వారు మాట్లాడారు. దయచేసి కూర్చోండి. వారికి అవకాశం ఇచ్చాను, మాట్లాడారు. దయచేసి కూర్చోండి. ఎనర్జీ మినిష్టర్‌ను మాట్లాడమన్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— నేను పూర్తి చేయలేదు మేడం.

మేడమ్ స్పీకర్:— మీరు పూర్తి చేశారు. రాజశేఖరరెడ్డిగారు మీరు చెప్పవలసినది చెప్పారు. నేను ఎనర్జీ మినిష్టర్‌గారిని పిలిచాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— నేను నిలబడే వున్నాను మేడం.

మేడమ్ స్పీకర్:— మీరు చెప్పారు గదండీ.....

10.30 ఉ. డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— నేను మొదలు పెట్టకముందే తమరు ఆపివేస్తున్నారు. తమరు మా నోర్లు నొక్కడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక సామాన్య రైతు సంవత్సరమో, రెండు సంవత్సరాలో కరెంట్ బిల్లులు కట్టకపోతే వాళ్ల ఫ్యూజులు, మోటార్లు, మీటర్లు తీసుకుపోయి కేసులు పెట్టడం, ఈ విధంగా రకరకాలైన చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఇదేమిటి? సామాన్య మానవుడికి ఒక చట్టం, ముఖ్యమంత్రిగారికి ఇంకో చట్టమా? ఈ విధంగా వుండడం ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రిగారు ఈ విధంగా అన్యాయాలకు ఒడిగడుతూ వుండడం న్యాయమా? భావ్యమా? ముఖ్యమంత్రిగారిపైన కేసు ఎందుకు పెట్టలేదు? ముఖ్యమంత్రిగారికి సంబంధించిన పంపుసెట్లను ఎందుకు సీజ్ చేయలేదు? వారి మీటర్లు, మోటార్లు ఎందుకు తీసుకుపోలేదు?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, నేను కూడా ఈ విషయం ఒక పేపర్లో చూశాను. కొన్ని పేపర్లకు ఇది అలవాటు అయిపోయింది. ఏదో ఒకటి వ్రాసి దానిని ఒక పెద్ద ఇష్యూగా చేసి రాజకీయ లబ్ధి పొందాలని చేస్తున్నారు. దాని గురించి నాకు ఏమీ బాధ లేదు.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

కూర్చోండయ్యా. ఊరికే సభ్యతలేకుండా మాట్లాడుతున్నారు. మీకంటే ఎక్కువ చెప్ప గలుగుతాను. మీ అపోజిషన్ లీడర్ మాట్లాడుతూ వుంటే మేము కూర్చున్నాము. గౌరవం అనేది వుండాలి. పిచ్చి, పిచ్చిగా మాట్లాడుతున్నారు. హౌస్ అంటే మర్యాద లేకుండా పోతున్నది. ఊరికనే లేస్తూ వున్నారు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా, రిప్లయ్......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— రిప్లయ్ కాదు, నేను చెబుతున్నాను. సభ్యత అనేది వుండాలి. సభ్యత లేకపోతే నేనే ఏమీ చేయలేను. దేనికయినా ఒక పద్ధతి వుంటుంది. హౌస్‌లో కొన్ని మర్యాదలు వుంటాయి. ఇష్టం వచ్చినట్లు నడవకూడదు. ప్రతిపక్ష నాయకుడు లేచినప్పుడు మేము కామ్‌గా కూర్చున్నాము. ఏమి చెప్పినా విన్నాము. మేము చెప్పేది విసే ఓపిక వారికి కూడ వుండాలి. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారికి ఒక రూలు, ఇంకొకరికి ఇంకో రూలు లేదు. ఎక్కడయినా సరే. మా కనెక్షన్స్ డిస్‌కనెక్ట్ చేసి వుంటే నేను సంతోషపడే వాడిని. ఈరోజు కూడా చెబుతున్నాను.

హౌస్‌లో కూడా ఇంకా చాలా మంది ఎం ఎల్.ఎ లు డ్యూస్ కట్టవలసిన వారు వున్నారు. నేను దాని గురించి చెప్పడం లేదు. ప్రభుత్వ నోటీసుకు వచ్చిన విషయాలలో లా ఒబే చేయడంలో గవర్నమెంట్ ప్రొసీజర్స్‌ను తూ.చా తప్పకుండా ఇంప్లిమెంట్ చేయడంలో మొదటి స్థానంలో వున్నది ఈ రోజే తెలుసుకుని బాకీలు క్లియర్ చేయిస్తాను. చిన్న విషయాన్ని ఇక్కడ తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నం చేయడం కరెక్టు కాదు. హుందాతనం అవసరం. ఈరోజే క్లియర్ చేయిస్తానని తెలియజేసుకుంటున్నాను. రాబోయే రోజులలో ఇలాంటివి రాకుండా చూసుకుంటానని తెలియజేసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్:— క్వశ్చన్ నం . ..

డా వై.ఎస్.రాజశేఖరరెడ్డి - ఇది ఏ విధంగాను చిన్న విషయం కాదు. కోట్లాది రూపాయలు విద్యుత్ బోర్డుకు బకాయి వున్నారు.

మేడమ్ స్పీకర్:— రాజశేఖరరెడ్డిగారు దయచేసి కూర్చోండి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:— వారు దొంగతనం చేశారు బకాయిలు కట్టలేదు. వారు ఏమయినా మట్లాడవచ్చు. మమ్మలను త్రెటన్ చేస్తున్నారు

మేడమ్ స్పీకర్:— దయచేసి కూర్చోండి. రాజశేఖరరెడ్డిగారూ, క్వశ్చన్ నెం 180కి సంబంధించిన ప్రశ్న ఇది. సింగిల్ సప్లమెంటరీ అయినా కానీ మీరు అడిగిన వెంటనే అవకాశం యివ్వడం జరిగింది. మీరు చెప్పవలసినది చెప్పారు. ముఖ్యమంత్రిగారు రిప్లయ్ యివ్వడం జరిగింది. మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసినది చెప్పారు. ఇంకా చాలా ఇంపార్టెంట్ బిజినెస్ వున్నది. ఇంకా ఎవ్వరయినా మాట్లాడాలనుకుంటే డిమాండ్స్ వున్నాయి. బడ్జెట్‌పైన మాట్లాడడానికి అవకాశం కూడా వున్నది. మాట్లాడవచ్చు. ఆల్‌రెడీ మీరు అడగడం జరిగింది. నేను అవకాశం ఇచ్చాను. ముఖ్యమంత్రిగారు యివ్వవలసిన జవాబు యివ్వడం జరిగింది.

డా.వై.ఎస్ రాజశేఖరరెడ్డి:— మేడం మైక్ యివ్వ డి

మేడమ్ స్పీకర్:— రాజశేఖరరెడ్డిగారు ఈ ఇష్యూ మనం క్లోజ్ చేద్దాము మీరు అడగవలసినది అడిగారు, వారు యివ్వవలసిన రిప్లయ్ ఇవ్వడం జరిగింది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:— మిగిలిన వారి విషయంలో అయితే వేరే సంగతి. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రి ఈ విధమైన దారుణానికి పాల్పడితే, ఇంత తప్పు చేస్తే ఇది తప్పుగాకుండా పోతుందా? దీనికి సంబంధించిన సూపర్‌వైజర్స్ కానీ, లైన్‌మెన్‌లు కానీ, బిల్ కలెక్టు చేయవలసిన వారుకానీ, ఎవ్వరయితే ఇంతవరకు చేయకుండా వున్న వారిమీద చర్య తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారికి సంబంధించినవి కాబట్టి బకాయిలు వసూలు చేయలేదు. అధికారులు చేయవలసిన కర్తవ్యం సక్రమంగా నిర్వహించలేదు కాబట్టి వారిని ఎందుకు సస్పెండ్ చేయకూడదు? చిన్న వాళ్ళు కానీ, పెద్ద వాళ్ళు కానీ ఎవ్వరయినా సరే వారి కర్తవ్య నిర్వహణలో లోపం చేశారా, లేదా? దీనికి కారకులైన అధికారులను

ఎందుకు సస్పెండ్ చేయరు? ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఛైర్మన్‌తోసహా, సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను చాలా సందర్భాలలో పదేపదే చెప్పాను. ఎలక్ట్రిసిటీ బిల్స్ కానీ, టెలిఫోన్ బిల్స్ కానీ కట్టకపోతే నెక్స్ట డేనే డిస్‌కనెక్ట్ చేస్తారు. ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులు కానీ క్యాబినెట్ హోదాలో వున్నవారివి ఎవ్వరివయినా కానీ వెంటనే యూనిఫాంగా డిస్‌కనెక్ట్ చేస్తారు. ఆవిధంగా చేయమని నేను ఎన్నో సందర్భాలలో చెప్పాను. పేపర్లలో కూడా వచ్చింది. ఈ రోజు ఈ హౌస్ ద్వారా కూడా చెబుతున్నాను. ట్రాన్స్‌కో ఎం.డి.ని కూడా కోరాను. ఎవ్వరయినా కరెంట్ ఛార్జీలు కట్టని మరుసటి రోజే కట్ చేయమని అంటున్నాను. ఈరోజు కూడా నా కరెంట్ కనెక్షన్‌ను కట్ చేయమంటున్నాను. డిస్‌కనెక్ట్ నోటీసు యివ్వమనండి. డబ్బులు కడతారు. అది వాస్తవం అయితే అన్ని చర్యలు తీసుకోవలసిందిగా ఎం.డి.ని కోరుతున్నాను. వెనక్కు వెళ్లే సమస్యేలేదు. దీనివలన వారు రాజకీయ లబ్ధి పొందాలంటే పొందలేరు. వారివల్ల కాదు.

మేడమ్ స్పీకర్:- క్వశ్చన్ నెం.115.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- రాజకీయ లబ్ధి అంటున్నారు. ముఖ్యమంత్రిగారిపైన కేసు పెడతారా? ఎం.డి.ని సస్పెండ్ చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,, ఇదే హౌస్‌లో మనం చర్చ చేద్దాము. బకాయిలు కట్టని వారిపైన ఏమి చర్యలు తీసుకోవలయునో అవి తీసుకోడానికి ఇక్కడ చర్చిద్దాము. ఆ విధంగా చర్య తీసుకుందాము. ఇది దొంగతనం కాదు. బకాయిలు తప్ప ఇంకొకటి కాదు. డిస్‌కనెక్ట్ చేయమని నేను కోరాను. దానికంటే ఇంకొక పనిష్‌మెంట్ లేదు. ఆ విధమైన యాక్షన్ తీసుకుంటే చాలామంది ఈ హౌస్‌కు వచ్చే అవకాశాలు లేవు అని తెలియ జేసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్:- క్వశ్చన్ నెం.115.

(అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, అందరిమీద చర్య తీసుకోండి. ఇంతవరకు ముఖ్యమంత్రిపైన చర్య తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? ఎం.డి.ని ఎందుకు సస్పెండ్ చేయలేదు. ముఖ్యమంత్రిగారిపైన కేసు ఎందుకు పెట్టలేదు? ముఖ్యమంత్రిగారికి ఎందుకు శిక్ష వేయలేదు? మాటిమాటికి రాజకీయ లబ్ధి అంటారు. దొంగతనం చేసి తప్పు చేసి కూడా మరల మమ్మల్ని రాజకీయ లబ్ధి అంటారా? ఇంపార్టెంట్ ఇష్యూ ఇది. ఎం.డి.మీద కేసు పెడతారా, లేదా?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరు వారి, వారి స్థానాలలో లేచి నిలబడి "ఎం.డి.ని సస్పెండ్ చేయాలి". అని నినాదాలు చేయసాగారు)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మేము ప్రొటెస్ట్ చేస్తాము.

10.40 ఉ. మేడమ్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారికి కూడ నేను తెలియచేస్తున్నాను. బకాయిలు ఎవరెవరయితే కట్టవలసి ఉందో వారి చేత కట్టించేటట్లు ఆదేశాలు ఇవ్వవలసిందిగా..... .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం, అంతరాయం)

డా వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- మేడమ్, ఒక చిన్న సూపర్‌వైజర్ పొరపాటున పగటిపూట లైట్లు ఆర్పివేయలేదని చెప్పి ముఖ్యమంత్రి స్వయంగా సస్పెండ్ చేయడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి అధినేత, ప్రభుత్వాధినేత అయిన ముఖ్యమంత్రి తనకు సంబంధించిన మోటార్లకు, పంపుసెట్లకు విద్యుత్ బిల్లులు చెల్లించకపోతే, ఆ విషయం తెలిసి కూడ ట్రాన్స్‌కో ఎం డి.తో సహా మిన్నకుండాపోతే, ట్రాన్స్‌కో ఎం.డి.ని ఎందుకు సస్పెండ్ చేయకూడదు?

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గడిచిన రెండు సంవత్సరాలుగా బిల్లులు కట్టకుండా, కరెంటను వాడుకొంటున్నందుకు ముఖ్యమంత్రిగారు నైతిక బాధ్యత వహించి, ఇంతకుముందు జగజ్జీవన్‌రామ్ ఏ విధంగాఅ రాజీనామా చేశారో, ఆ విధంగా ఈయనగారు ఎందుకు రాజీనామ చేయకూడదు? చెప్పండి. ముఖ్యమంత్రివైపు, ట్రాన్స్‌కో ఎం.డి. వైపు తప్పులున్నాయి కాబట్టి, బిల్లులు చెల్లించకుండా దొంగగా కరెంటును వాడుకొంటున్నారు కాబట్టి, ముఖ్యమంత్రిగారిపైన, ట్రాన్స్‌కో ఎం.డి.పైన ఎందుకు క్రిమినల్ కేసు పెట్టకూడదు? ముమ్మాటికీ ఖచ్చితంగా జవాబు వచ్చేంతవరకు మాకు న్యాయం జరగదు, ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగదు, ఈ రాష్ట్రానికి సంబంధించిన సామాన్య ప్రజలకు న్యాయం జరగదు. చాల తప్పు ఇది. జవాబు చెప్పించవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్‌గాని, కమర్షియల్ కాని డొమెస్టిక్ కనెక్షన్స్ బకాయిలు వసూలు చెయడంలొ కాని, డిస్‌కనెక్టు చెయడంలొగాని కొన్ని ప్రొసిజర్స్ ఉన్నాయి ఈ హౌజ్‌లోనె చెప్పాను బయట చెప్పాను నేనె కాదు ఎవరు బిల్లులు పె చెయకపొయినా వెంటనె డిస్‌కనెక్టు చెయమని పేపర్లో కూడ ప్రకటనలివ్వడం జరిగింది. ప్రొసిజర్ ప్రకారం, ఎలక్ట్రిసిటి యాక్టు ప్రకాశం ఎటువంటి చర్య తీసుకొన్నా, నేనె ఏ మాత్రం అబ్జెక్టు చెయననిమీ అందరికి తెలియచేసుకొంటున్నాను చర్య తీసుకోమని చెపుతున్నాను.

మీరొకసారి ఆలొచిస్తే, అగ్రికల్చర్‌కు వాడుకొనె కరెంటు ఛార్జిలు కట్టవలసిందె. కట్టడం లేదు అది తప్పే. దానికె ట్రాన్స్‌కో ఎం.డి.ని సస్పెండ్ చెయమని అడిగె పరిస్థితి వచ్చిందంటె, ఇందులొ రాజకియ దురుద్దేశ్యం తప్ప ఇంకొకటి కాదు. మూడు నెలల క్రితమె మేము ప్రజల చేత ఎన్నుకొబడి ఇక్కడకు వచ్చాం. కాబట్టి 'మేము వీళ్లతొ (ప్రతిపక్షం వైపు చూపిస్తూ) చెప్పించుకొనవలసిన అవసరంలేదు. వీళ్ళు ప్రజల దగ్గరకు పొయె అవకాశమె లెదు. వీళ్ళు మళ్ళీ అధికారంలోకి రారు. అందుకె రాజీనామ చెయాలని డిమాండ్ చెయడం తప్ప ఇంకొకటి కాదు. నెను ప్రజలకు జవాబుదారీగా ఉంటాను. చీటికి మాటికి రాజీనామ కోరడం మీకు సమంజసంకాదు ఇది కేవలం మీ దివాళకోరుతనం తప్ప మరొకటి కాదని మీకు తెలియచెసుకొంటున్నాను.

మేడమ్ స్పీకర్ - క్వశ్చన్ నంబర్ 115.....

డా: వై: ఎస్: రాజశేఖర్‌రెడ్డి:- మేడమ్ మేము ప్రొటెస్టు చేస్తాం.......

మేడమ్ స్పీకర్:- రాజశేఖర్‌రెడ్డిగారూ, ఇందాక మీరడిగినపుడు అవకాశం ఇచ్చాను. మీరు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడ వారు చెప్పవలసింది వారు చెప్పారు. ఐ యామ్ గొయింగ్ టు నెక్స్ట్ క్వశ్చన్......

(అంతరాయం)

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి:- మేము ప్రొటెస్టు చేస్తాం. చెప్పనీయండి. ప్రొటెస్టు చేయడానికి మాకు అవకాశం ఇవ్వండి. We want to register our protest and we will stage a walk out.

మేడమ్ స్పీకర్:- ఇంతకు ముందు కూడ ప్రొటెస్టు చేసే దానికి అవకాశం ఇవ్వమంటే ఇచ్చాను. మళ్ళీ ఏమిటండి.......

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి, ట్రాన్స్‌కో వాళ్ళు కరెంటు దొంగతనాల గురించి ఫోటోలతో సహా అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చింది. అయినా కూడ, ఈ విధంగా దొంగతనంగా కరెంటు వాడుకోవడం జరుగుతున్నది. ఒకటి దయచేసి గమనించండి. నైతిక బాధ్యత వహించి, ఇంతకుముందు జగజ్జీవన్‌రామ్‌గారు ఏ విధంగా అయితే నైతిక విలువలు పాటించి, రాజీనామా చేశారో, అదే పద్ధతిలో నైతిక బాధ్యత వహించి, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ignorance of law cannot absolve a person of నాకు చట్టం తెలియక తప్పు చేశాను అంటే తప్పు ఒప్పు అవదు. తప్పు తప్పే. కాబట్టి ముఖ్యమంత్రిగారు చేసింది నూటికి నూరుపాళ్ళ తప్పే. వారు ఈ విధంగా పూర్తి బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న విధానాన్ని బట్టి, ప్రభుత్వయంత్రాంగ విధానాన్ని బట్టి మేము దీనికి పూర్తిగా నిరశన తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

మేడమ్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 115......

శ్రీ ఇ. దయాకర్‌రావు:- మేడమ్ వన్ మినిట్.....

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం):- అధ్యక్షా.... అధ్యక్షా....

శ్రీ ఎన్. నరసింహయ్య:- మేడమ్, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నేను ఈ హౌస్‌కు.........

మేడమ్ స్పీకర్:- మీరు కూడ నిరసన తెలియచేస్తారా?....

శ్రీ ఎన్. నరసింహయ్య:- మేడమ్, మేము కూడ ప్రజల చేత ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చాం. వాళ్ళు కూడ ప్రజల చేత ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చారు. కాబట్టి

ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌కు కూడ జవాబుదారీ. అంతేగాని నేను ప్రజలకే జవాబుదారిగా ఉంటాను అన్నారు మేము దానికి విచారం తెలియచేస్తున్నాం. వారు ఈ హౌస్‌కు జవాబుదారీగా ఉండను అని చెప్పిన దానికి నిరసన వ్యక్తం చేస్తూ, కూర్చొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చాల స్పష్టంగా చెప్పాను. ఇంతవరకు నా దగ్గర ఇన్ఫర్మేషన్ లేదు. వ్యవసాయ కనెక్షన్‌కు ఎంత కట్టాలో నేను చూడలేదు. కాబట్టి అలాంటిది ఏదైన ఉంటే వెంటనే కరెక్టు చేసి, పెనాల్టీతో సహా కట్టమని చెపుతాను.

ఈరోజు రాష్ట్రంలో మీరొకసారి ఆలోచిస్తే, అగ్రికల్చర్ నుండి రూ.270 కోట్ల బకాయిలు రావలసి ఉంది. అదే మాదిరిగా, ఆరు నెలలకు ఒకసారిగాని, సంవత్సరానికి ఒకసారి గాని రబీ, ఖరీఫ్ కాలాల్లో క్లియర్ చేస్తూ ఉంటారు. ఎక్కడైనా లేటు ఉంటే, పెనాల్టీతోసహా వారందరికి బిల్లులు ఇస్తూ ఉంటారు. దాని ప్రకారం బిల్లులు చెల్లించాలి. ఈ రాష్ట్రంలో ఇంతవరకు అగ్రికల్చర్ నుండి ఒక్క కనెక్షన్‌కు కూడ డబ్బులు కట్టలేదు. అలా అని డిస్‌కనెక్టు చేసిన సందర్భాలు ఈ రాష్ట్రంలో లేవు. ఎందుకంటె వ్యవసాయ రంగాన్ని వేరే విధంగా చూస్తున్నాం. నేను కూడ కట్టకపోతే తప్పకుండా కట్టవలసిన బాధ్యత నా మీద ఉంది. అయితే దానికి, దీనికి లింక్ పెట్టడం సమంజసం కాదు. బకాయిలు చెల్లింపులో డిలే మాత్రం అయింది. దానికే నేను క్రైమ్ చేసినట్లుగా చెప్పడం భావ్యంకాదు. నా దగ్గర కరెక్టు ఇన్ఫర్మేషన్ లేదు. నేను తెప్పించుకొని ఇమ్మీడియేట్‌గా కరెక్టు చేసుకొంటాను. అయితే, అంతదానికే రాజీనామ చేయమని కోరడం చాలా బాధాకరం. ఇప్పుడు ఎవరియతె వాకౌట్ చేశారో, ఆయన కూడ ఎన్ని కోట్ల రూపాయాలు కట్టాలో ఒకసారి ఆలోచించుకోమనండి. చాల బాగుంటుంది. నేను అయితే బకాయిలు కడతాను అని చెపుతున్నాను, వాళ్ల బకాయిలు కొన్ని కోట్ల రూపాయలు ఉన్నాయి. అయితే ఈ రోజున వారు వాకౌట్ చేసి బయటకు వెళ్లడం చాలా బాధాకరం.

**Sri Asaduddin Owaisi:-** How can the Chief Ministe say that? This House is the highest authority.

(Interruptions)

Madam, I am on point of order.

**Sri K. Vidyadhara Rao:-** Let him quote the rule.

**Madam Speaker:-** What is your point of order? Under which rule do you want raise the point of order?

**Sri Asaduddin Owaisi:-** I am quoting from the rules incorporated in the Code of Conduct which was unanimously accepted by this august House. In those rules, it was categorically stated that if one party has staged a walk out, no other party should open that issue again.

(Interruptions)

If the Members of a party have staged a walk out, you cannot comment on them.

(Interruptions)

They have staged a walk out and you cannot comment on them again. The Conduct rules are specific about the same. The rules did not permit them.

(Interruptions)

Madam Speaker:- I will not allow anybody to speak on that again.

10.50 ఉ.

(Interruptions)

Minister for Legislative Affairs, do you want to say any thing on the issue?

శ్రీ వై. రామకృష్ణుడు:- మేడమ్ స్పీకర్. ఒక ఇష్యూ రెయిజ్ చేసి వాకవుట్ చేశాక వాకవుట్ చేసిన సభ్యులు మళ్ళీ వచ్చి అదే ఇష్యూని ప్రస్తావించడం నిబంధనలకు వ్యతిరేకం. అది సాంప్రదాయం కూడా కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఆ ఇష్యూ కాదండి.

Madam Speaker:- If it is not that issue, let us go to question No.115.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ప్రొసీజరు ఉంది కాబట్టి మాట్లాడుతున్నాను. I am not talking about the issue, I am only talking about the procedure. అధ్యక్షా, ఇప్పుడు ఒక పార్టీ సభ్యులం వాకవుట్ చేశాం. మేము బయటకు పోయినపుడు మా ఆబ్సెన్స్‌లో మాపైన వ్యక్తిగతంగా గాని, సామూహికంగా గాని కామెంట్ చేయకుండా ఉండాలన్నది ఎస్టాబ్లిష్డ్ నారమ్. రూల్‌కూడా. ఆ విధంగా మా పైన కామెంట్స్ చేయబడి ఉన్నాయా అని మిమ్ముల్ను క్లారిఫికేషను అడుగుతున్నాను. ఆ విధంగా మా పైన కామెంట్స్ చేయబడి ఉంటే......

శ్రీ కె. విద్యాధరరావు:- మేడమ్ స్పీకర్.....

Madam Speaker:- What is your point of order?

Sri K. Vidyadhara Rao:- Madam Speaker, I would like to set the records straight. ఇదే సభలోను, 7, 8, 9వ సభలలోనూ నేను సభ్యుడను, తమకు కూడా తెలుసు. వాకవుట్ చేసేముందు ఏదైనా ప్రస్తావించితే, దానికి కౌంటర్‌గా పాలకపక్షం లేచి సమాధానం యిచ్చిన సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి. అనేక పర్యాయాలున్నాయి. ఇప్పుడు కూడా ఎవరి పేరూ ప్రస్తావించడం జరగలేదు. గత చరిత్రలోనిది గుర్తు చేయడం జరిగింది. అనేకమంది అనేక రకాలుగా కోట్లాది రూపాయలు ఎగనామం పెట్టినవాళ్ళు ఇప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకూ సమంజసం అని అనడం జరిగింది గాని ఎవరి పేరూ చెప్పడం జరగలేదు. వారు చేసిన ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

డా॥వై.ఎస్.రాజశేఖరరెడ్డి:— ఇష్యూ గురించి మాట్లాడితే ఏమీ అనడం లేదు. మేము వాకవుట్ చేసినపుడు, మా ఆబ్సెన్స్‌లో, మేము బయటకు పోయినపుడు మా గురించి గాని, లేకపోతే మా పార్టీ గురించి గాని డెరోగేటరీగా ఏమయినా మాట్లాడటం జరిగివుందా? ఇష్యూ గురించి మాట్లాడినదానికి మేము ఏమీ అనడంలేదు.

మేడమ్ స్పీకర్:— రాజశేఖరరెడ్డి గారూ, ఒక ఇష్యూపైన ఒక పార్టీకి సంబంధించిన సభ్యులు వాకవుట్ చేశాక అదే ఇష్యూపైన ఇంకా ఇతర పార్టీల సభ్యులు వాకవుట్ చేయడం గాని, నిరసన తెలియజేయడంగాని జరుగుతుంది. ఆ సందర్భంగా మిగిలిన పార్టీల సభ్యులు రెయిజ్ చేయడం, తద్వారా గవర్నమెంటు ఆన్సర్ చెప్పడం జరుగుతుంది. వారు యివ్వవలసిన వివరణ వారు యిస్తారు. అనేక సందర్భాలలో మనం చాలాసార్లు ప్రిసిడెంట్సు చూసి ఉన్నాము. వాకవుట్ చేశాక గవర్నమెంటు నుంచి కొత్త వివరణ యివ్వడం జరుగుతుంది. ఆ విధంగా యిచ్చారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:— అది కాదు మేడమ్.

మేడమ్ స్పీకర్:— లక్ష్మీనారాయణ గారూ మీరు కూడా సీనియర్ సభ్యులు, మీరూ ఉన్నారు గతంలో. మేజర్ ఇండస్ట్రీస్ మినిష్టరుగారు చెప్పినట్లు ఎవరి పేరూ మెన్షన్ చేయడం జరగలేదు.

డా॥వై.ఎస్. రాజశేఖరరెడ్డి:— వివరణ వేరు. మా పైన కామెంట్సు వేరు. రికార్డ్సు చూడండి. మా పైన కామెంట్సు చేశారో లేదో చెప్పండి.

మేడమ్ స్పీకర్:— రాజశేఖర్‌రెడ్డిగారి పేరు ఏదైనా ఉంటే రికార్డ్సులోకి వెళ్లదని తెలియజేస్తున్నాను. వారి పేరు మెన్షన్ చేసినట్లయితే రికార్డ్సు నుంచి తొలగించవడం జరుగుతుంది. వారిపేరు ఉంటే తొలగించడం జరుగుతుంది, లేకపోతే తొలగించబడదు. వారి పేరు చెప్పకపోతే రికార్డుల నుంచి తొలగించబడదు.

## ఆదిలాబాద్ జిల్లాలో క్రొత్త చెరువుల మంజూరు

49—

*115—సర్వశ్రీ టి. జనార్ధన్ (చిన్నూర్), జి. నగేష్, ఆర్.పి. భంజ్‌దేవ్ (సాలూరు) శ్రీమతి పి. సుభద్ర (ఆసిఫాబాద్), శ్రీమతి ఎస్. శ్యామలతీదేవి (శృంగవరపుకోట):— చిన్న తరహా నీటిపారుదల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆదిలాబాద్ జిల్లాలో క్రొత్తగా చెరవులను నిర్మించేందుకు ఎన్ని చెరువుల కోసం సర్వే చేశారు; ఎన్ని చెరువులను మంజూరు చేశారు;

(ఆ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి;

(ఇ) ఆదిలాబాద్ జిల్లాలో వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిన విషయం కూడా వాస్తవమేనా; ప్రస్తుతం అది ఏ దశలో వుంది?

చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ కె. ఇ. ప్రభాకర్):–(అ) (I) ఆదిలాబాదు జిల్లాలో 86,000 ఎకరాల ఆయకట్టును ఏర్పాటు చేసేందుకు 366 చెరువులకోసం దార్యాప్తు చేపట్టడమయింది.

(II) 197 చిన్నతరహా సాగునీటి చెరువులకోసం సర్వేలను పూర్తి చేయడమయింది. 56,100 ఎకరాల ఆయకట్టును సాగు చేయడానికి రూ.136.32 కోట్ల ఖర్చుతో అంచనాను తయారు చేయడమయింది.

(III) 134 చెరువులకోసం అంచనాలను మంజూరు చేయడమైంది. 31,700 ఎకరాలను సాగు చేయడానికి రూ.51.11 కోట్ల ఖర్చుతో వాటిని ప్రారంభించడమయింది.

(ఆ) ఒక దర్యాప్తు డివిజన్‌లో ప్రస్తుతమున్న సిబ్బందితో ఏడాదిలో దాదాపు 25 పథకాలకోసం మాత్రమే సవివరమైన దర్యాప్తును చేయవచ్చును. ఆ ప్రకారంగా, గత 5 సంవత్సరాలలో 134 చెరువుల దర్యాప్తును పూర్తి చేయడానికి వీలు పడింది.

(ఇ) అవునండి. ప్రభుత్వం 5–11–1997 తేదీగల సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (సాగునీరు.7) శాఖ ఎంఎస్.నెం.175, జి.వో. ద్వారా, రూ.8,038.00 లక్షల ఖర్చుతో వట్టివాగు ప్రాజెక్టు 1వ దశ, 2వ దశ పనులకోసం సవరించిన అంచనాకు పాక్షిక పరిపాలక ఆమోదాన్ని ఇచ్చింది.

1వ దశ పనులు పూర్తి కాగా, 24,500 ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని తగురీతి కల్పిస్తూ 2000, జూన్ నాటికి 2వ దశ పనులను పూర్తి చేయాలని సంకల్పించడమయినది. ప్రస్తుతానికి 85 శాతం 2వ దశ పనులు పూర్తి అయ్యాయి.

శ్రీ జి. నగేష్:– మేడమ్ స్పీకర్, ఈ మధ్య నా నియోజకవర్గంలోని బజహత్నూర్ ప్రాజెక్టుకు దాదాపుగా రూ.15 కోట్లతో ప్రభుత్వం మంజూరు యివ్వడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, అట్లాగే సంబంధిత మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇకపోతే, బోథ్ నియోజకవర్గంలో చిన్న సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఏ ఏ దశలలో ఉన్నాయి? అంతేకాకుండా నా నియోజకవర్గంలో బోథ్ ప్రాజెక్టుకు సంబంధించిన విషయంలో హెచ్.సి. క్లియరెన్సు, ఇంటర్‌స్టేట్ క్లియరెన్సు కూడా ఉంది. దీనికి ఎప్పటిలోగా మంజూరు యిచ్చి పనులు ప్రారంభిస్తారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

11.00 ఉ శ్రీ కె.ఇ.ప్రభాకర్:– గౌరవసభ్యులు బోథ్ నియోజకవర్గంలో ఏఏ ప్రాజెక్టు ఏఏ దశలలో వున్నాయని అడిగారు. 17 ప్రిలిమినరీ స్థాయిలో వున్నాయి. హైడ్రాలాజికల్ శాంక్షన్ అయినవి 7 వున్నాయి, మొత్తం ఎస్టిమేట్ చేసినవి 6 ఉన్నాయి. అన్నీ కలిపి 30 వరకు బోథ్ నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయి. బోథ్ ప్రాజెక్టు గురించి అడిగారు దానిని నాబార్డు 6వ దశలో చేర్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇసుక కాంట్రాక్టు సరళీకరణ

50---

*210-సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, ఎ.వి. సూర్యనారాయణ రాజు, గద్దె బాబు రావు, శితంశెట్టి వెంకటేశ్వరరావు, కె. కోటేశ్వరరావు (మధిర) - గనులు, భూగర్భ విజ్ఞాన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(ఎ) ఇసుక కాంట్రాక్టును సరళీకరించాలనే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, ఎప్పుడు;

(ఇ) ఇసుక కాంట్రాక్టును గ్రామస్థులకు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఈ) అయినచో, ఎప్పుడు;

(ఉ) లేనిచో, అందుకుగల కారణములేవి?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- (అ), (ఆ) స్థానిక సంస్థల ప్రతినిధుల నుండి అందిన విజ్ఞప్తిమేరకు, ప్రభుత్వ ఇసుక విధానాన్ని రూపొందించడమయింది. ఇసుకను వేలం వేసే అధికారాలను స్థానిక సంస్థలకు బదిలీ చేయడమయింది. బహిరంగ వేలంకోసం ఇసుకవున్న ప్రాంతాలన్నింటినీ గుర్తించడానికి జిల్లా స్థాయి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

(సి), (డి), (ఈ) ఈ ప్రశ్నలు ఉత్పన్నంకాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, గ్రామాలల్లో ఇసుక విషయంలో ఏవయితే కంట్రాక్టులు వున్నాయో వాటి విషయంలో చాలా చోట్ల లోకల్‌గా వున్నవారు వారు వారే ఎడ్జస్టు అయి గ్రామపంచాయతీలకు రావలసిన డబ్బు రాకపోవడం, కొన్నిచోట్ల దారిలేదని చెప్పి మధ్యలో వుండే భూములవారు వీరిని హెరాస్ చేసి వీరివద్దనుండి డబ్బు తీసుకొని ప్రభుత్వానికి రావలసిన, గ్రామ పంచాయతీలకు రావలసిన డబ్బును సక్రమంగా రానివ్వకుండా చేయడం జరుగుతోంది. గవర్నమెంట్ తీసుకొన్నప్పటికీ వారికి సిండికేట్ అవుతోంది. అందువలన ప్రభుత్వం ఆ గ్రామాలతో మాట్లాడి దారి ఎలాట్ చేయిస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. దీనికి ఖచ్చితమయిన ఆదేశాలు ఇస్తారా? అలాగే విజయవాడలో వుండే కృష్ణానది గాని ఇతర నదులుగాని బిడ్స్ కాల్ ఫర్ చేసి ఆక్షన్ చేస్తే ఎక్కువ డబ్బులు రావడానికి అవకాశం ఉంది కానీ ఒకేచోట మూసికింద కట్టి ఇవ్వడం వలన అక్కడ సిండికేట్ తయారవుతోంది. ఈ విధంగా కాకుండా తక్కువ ప్లేసెస్‌లో ఎక్కువ మందికి ఇవ్వడానికి ఆలోచన చేస్తారా? ఈ విధంగా ముక్కలుగా చేసి ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. స్థానిక సంస్థలకు ఆదాయం పెరుగుతుంది కాబట్టి ఆ రకమైన ఆలోచన చేస్తారా? ఎప్పటివరకు చేస్తారు?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, ప్రతి జిల్లాలో జడ్.పి.ఛైర్మన్‌గారు ఈ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా వుంటారు. జాయింట్ కలక్టరుగారు ఒక సభ్యులుగా జిల్లాలో వున్న

ఎం.పి.పి. ఛైర్మన్లలో ఒకరిని సభ్యులుగా జిల్లా కలక్టరు నామినేట్ చేస్తారు. జిల్లాలో గ్రామ పంచాయతీలలోని సర్పంచులలో ఒక సర్పంచిని సభ్యునిగా, ఎ.డి., మైన్స్ అండ్ జియాలజీ ఒక సభ్యుడుగా, జిల్లా పంచాయతీరాజ్ అధికారి మెంబర్ కన్వీనర్‌గా ఉండి జిల్లాలో ఎక్కడయితే స్యాండ్ వుందో ఆ స్థలాలను ఐడెంటిఫై చేసి ఆక్షన్ చేయడం జరుగుతుంది. ఒక లక్షలోపు ఆక్షన్ అయితే ఎం.ఆర్.వో. చేస్తారు. రూ.5 లక్షల లోపు ఆర్.డి.వో. చేస్తారు. రూ.5 లక్షల పైన వుంటే జాయింట్ కలక్టరు చేస్తారు. డెవలపింగ్ కమిటీలకు గాని, ప్రైవేటు వ్యక్తులకుగాని ఇవ్వడానికి ఎంతమాత్రము అవకాశం లేదు. కేవలం ఆక్షన్ ద్వారా గాని, సీల్డ్ టెండర్ల ద్వారాగాని ఈ కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఎక్కడయినా ఆ విధంగా జరిగినట్లు సభ్యులు సభదృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకొంటాము.

ఇక కృష్ణ, గోదావరి బేసిన్‌లలో వాటిని ఒకే యూనిట్‌గా తీసుకొని ఆక్షన్ చేస్తున్నారని అన్నారు. ఆ విధంగా చేయడంలేదు. మేజర్ రివర్స్‌ను కొన్ని భాగాలుగా డివైడ్ చేసి, ఉదాహరణకు కృష్ణా జిల్లాలో కృష్ణా బేసిన్‌ను 25 భాగాలుగా చేసి ఆక్షన్ చేయడం జరుగుతోంది. గ్రామ పంచాయతీలలో కూడా స్యాండ్ బేరింగ్ ఏరియాలను ఐడెంటిఫై చేసి ఆక్షన్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా వచ్చే ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- దారి కూడా వారికి చూపెడితే ఆక్షన్‌లో బిడ్డింగ్ పెరగడానికి అవకాశం ఉంది. చాలా స్థలాలలో, ఇసుక తీసుకొని వెళ్ళడానికి స్థలం లేనందున మధ్యలో వుండే పొలాలవారు సెపరేట్‌గా టోల్‌గేట్ టైపులో డబ్బు వసూలు చేస్తున్నారు. దీని గురించి ఆలోచన చేస్తారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- స్యాండ్ తేవడానికి ఎక్కడయినా ఇబ్బంది వున్నప్పుడు బిడ్ చేసుకొన్న వ్యక్తులు ఆయా వ్యక్తుల దగ్గరకు వెళ్ళి మాట్లాడుకొంటారు తప్ప ఆక్షన్‌లో ఎటువంటి కన్సెషన్ లేదు.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు

64- Sarvasri Kodela Sivaprasada Rao, P. Raghunatha Reddy, M. Anantha Varma, Y.V. Anjaneyulu, Smt. B. Shobha Rani, . Sarvasri P. Pulla Rao, D. Narendra Kumar and Challa Ramakrishna Reddy:- Will the Minister for Housing be pleased to state:

(a) the number of houses sanctioned under permanent housing scheme in the State,

(b) whether they have been completed in time;

(c) if not, the reasons therefor;

(d) whether it is a fact that the progress of the housing programme in the towns is very slow; and

(e) the present stage of construction of two storfeyed and three storeyed buildings under housing scheme in the towns?

A.-(a) The following are the allocation and sanctions under Weaker Sections Housing Programme during the year 1999-2000 upto 31-1-2000.

| Sl. No. | Scheme. | Allocations. | Admn. Sanction accorded. |
|---|---|---|---|
| 1. | RURAL | | |
| i. | Normal Housing | 5,00,000 | 2,32,370 |
| ii. | IAY | 89,621 | 89,621 |
| iii. | Speical Housing | 5,698 | 5,698 |
| 2., | URBAN | | |
| i. | EWS (U) | 37,000 | 19,033 |
| ii. | EWS(Spl) | 23,000 | 9,522 |
| | Total | 6,55,319 | 3,56,244 |

(b) Only 1,63,161 houses have been completed upto 31.1.2000. The break up is as follows:

COMPLETIONS

| | Rural | Urban | Total |
|---|---|---|---|
| Spillover | 63,019 | 17,984 | 81,003 |
| Current year | 75,906 | 6,252 | 82,158 |
| Total: | 1,38,925 | 24,236 | 1,63,161 |

(c) The construction year is from July to June. Maximum houses are targeted to be completed by the end of June, 2000.

(d) The achievement under urban housing during the year 1999-2000 is 24,236 upto 31.01.2000 which is higher than the achievement of 1998-99 i.e., 15,385 houses.

(e) The progress of (G+1 & G+2) buildings under Urban Housing Programme during 1999-2000 up to 31.1.2000 in the State is as follows:

| | | No. of Houses |
|---|---|---|
| i. | Spill over as on 1.7.1999 | 9,820 |
| ii. | Sanction during 1999-2000 | 5,735 |

| | | No. of Houses |
|---|---|---|
| iii. | Effective workload | 15,555 |
| iv. | Completed | 3,781 |
| v. | Balance | 11,774 |
| | Not Started | 9,328 |
| | Basement Level | 1,407 |
| | Lintel Level | 232 |
| | Roof Level | 566 |
| | Roof Cast | 241 |

44-Sarvasri M.V. Mysoora Reddy, K.R. Suresh Reddy, J.C. Diwakar Reddy, P. Indra Reddy, Kanna Lakshmi Narayana:- Will the Minister for Panchayati Raj and Rural Development be pleased to state:

(a) whether it is a fact that irregularities are taking place in the purc hase of Electrical equipments in several Minor Gram Panchayats in Nandikotkur, Jupadu, Pagidyala and Midthur Mandals of Kurnool District.

(b) whether it is also fact that Sarpanchas are violating Government norms by purchasing cheap quality electrial equipments; and

(c) if so, the action taken in the matter.

A-(a) No Sir. During the enquiry it is found that the authorised dealer at Nandikotkur of the Bajaj Electricals Ltd. and Cromption Greaves Ltd. have supplied the electrical items of the other" companies. Hence the names of the companies at Nandikotkur are deleted from the list of authorised dealer for supplying of electrical goods.

(b) No Sir.

(c) Does not arise.

194-Sarvasri P. Raghunatha Reddy and N. Anjaneyulu:-Will the Minister for Finance be please to state:

(a) whether it has been brought to the notice of the Government that many irregularities have taken palace in the works done under 'Janmabhoomi' Programme in Kalikiri Mandal of Chittoor District;

(b) whether it is a fact that there is no quality in the works done under 'Janmabhoomi' Programme in the Mandal; and

(c) if so, the action to be taken by the Government in the matter?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

22-Sarvasri D. Nagender, T. Jeevan Reddy, K. Venkat Reddy, N. Narsimhaiah and S. Rajaiah:- Wkill the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that white collar crimes are increasing in the State and;

(b) if so, the steps taken by the Government to stop the same?

A-(a) Yes Sir, There is an increase of 20.35% of white collar offences in the year 1999 when compared to 5.37% in the year, 1998.

(b) A very high priority has been accorded for tackling white collar offences by creating the post of Inspector General of Police, Economic offences Wing.

201-Sarvasri P. Gana Venkata Reddy Naidu and R.S.D.P. Appala Narasima Raju:- Will the Minister for Mines and Geology be pleased to state:

(a) the number of persons to whom the Government have issued licences for quarrying in Pedurthi of Visakhapatnam District;

(b) whether it is a fact that the land allotted for quarrying is situated in a residential area;

(c) whether the licences have been issued to blast the land in the area; and

(d) whether the same has been brought to the notice of the Government; if so, the action taken thereon?

A-(a) 10 quarry leases for Road Metal & Buidling Stone were granted in Pendurthy (M) of Visakhapatnam District by Deputy Director of Mines and Geology, Visakhapatnam.

(b) No, Sir.

(c) No licences have been issued so far.

(d) Yes Sir, The matter is under examination.

58-Sarvasri Asaduddin Owaisi, Akbaruddin Owaisi, Syed Sajjad and D. Nagender:- Will the Minister for Municipal Administration and Minorities Welfare be pleased to state:

(a) the number of Quazis functioning in twin cities;

(b) whether it is a fact that Naib Quazis are working in twin cities as per Sadaratul Aliay List issued by the Omore-e-Muzhabi Department;

(c) if so, the name of each Naib Quazi and Zone in which he is working as per the said list;

(d) whether it is also a fact that the District Collector, Hyderabad recommended and sent a letter dated 7-4-1986 to the Government to appoint all Naib Quazis in their respective Zones,

(e) whether it is also a fact that the Government had received a representation from the Citizen Welfare Organisation and Public Representatives to appoint the existing Naib Quazis of twin cities as Quazis in their respective Zones; and

(f) if so, the action taken in this regard?

A-(a) Seven Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) No, Sir.

(e) Yes, Sir.

(f) Naib Quazis posts are not existing as per the Quazis Act, 1880. However the matter is under examination of the Government.

204-Sri Dharmana Prasada Rao:- Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

(a) the number of Primary Health Centres (PHCs) being run without regular Doctors in the State; and

(b) the steps being taken by the Government to appoint regular Doctors in such Primary Health Centres?

A-(a) There are 86 Primary Health Centres running without regular Doctors in the State.

(b) The 86 Primary Health Centres will also be provided with regular Doctors during the ensuing recruitment of the Doctors. However, medical facilities are made available to the public in these Primary Health Centres by deputing Medical Officers from nearby Institutions.

107-Sarvasri S. Venkteswara Rao, Gadde Babu Rao, K. Jayaram, N. Anjaneyulu, P. Raghunath Reddy, G. Butchaiah Chowdary and Smt. Varalakshmi:- Will the Minister (School Education) be pleased to state:

(a) whether any representation has been received from A.P. EdCET'98 students Forum Convenor requesting the State Government to increase B.Ed. seats to 10,000 during the academic year while giving permission to 73 new Colleges.

(b) if so the action taken by the Government;

(c) whether it is also fact that though 60,000 students have qualified for EDCET'99, only 8,000 seats are available in 58 Colleges;

(d) if so, the steps taken by the Government to accommodate the remaining qualified students;

(e) whether it is also a fact that B.Ed. Colleges are not available in Medak, Karimnagar, Adilabad and Chittoor Districts and;

(f) if so the steps taken by the Government to establish the B.Ed. Colleges in those District?

A- (a) Yes Sir. The Convenor A.P. EdCET'98 qualified students forum has submitted representation to the Hon'ble Chief Minister dt.6-1-1999 requesting for action to accord permission to the new B.Ed. Colleges during the academic year 1999-2000 by addressing Regional Director, National Council for Teacher Education, Bangalore to take action to permit the new Colleges during 1999-2000. But the forum has not made any request to increase B.Ed. seats to 10,000.

(b) On receipt of the said representation Government have addressed the Regional Director, Soughtern Regional Committee, National Council for Teacher Education, Bangalore requesting to approve the new B.Ed. Colleges in A.P. The Southern Regional Committee, National Council for Teacher Education, Bangalore has accorded permission/recognition to 22 new B.Ed. Colleges in the State during the academic year 1999-2000 and that Government have accorded clearance for functioning 21 Colleges during 1999-2000 vide G.O.Ms.No.86 Education, dated 16.11.1999, G.O.Ms.No.106, Education, dated 21.12.99 and G.O.Ms.No.94, Education, dated 4-12-1999 and one Society has withdrawn their College. Accordingly the said new B.Ed. Colleges started functioning during academic year 1999-2000 and the Convenor, EdCET has also allotted candidates to these new Colleges.

(c) No Sir.

(d) As per the information furnished by the Conveynor, EdCET'99 1,76,408 candidates appeared for EdCET'99 of whom 1,34,909 candidates qualified in EdCET'99. In addition to 9,255 seats in the existing 58 Colleges, in the 21 new Colleges of Education additional seats of 2120 are provided. Therefore the total seats available for EdCET qualified seats is 11,375.

It has been proposed to establish 73 new B.Ed. Colleges in addition to the existing 58 Colleges in order to cater to the needs of the qualified candidates in EdCET. So far No Objection Certificates have been issued to 40 Private Educational Societies to establish Colleges in the State of Andhra Pradesh, of which National Council for Teacher

Education permitted 22 Colleges and the remaining 18 Colleges are pending consideration with National Council for Teacher Education, Bangalore. The Commissioner and Director of School Education has already addressed the Regional Director, Nlational Council for Teacher Education, Bangalore requesting to consider for issue of remainint B.Ed Colleges during the yedar 1999-2000 in view of the growing demand of the teachers in the State. The orders from National Council for Teacher Education, Bangalore are awaited.

(e) Prior to 2000, there were no B.Ed. Colleges in Medak, Adilabad, Chittoor and Karimnagar Districts.

(f) In G.O.Ms.No.86 Education dated 16-11-1999 orders were issued permitting one College in Medak District viz. Islamia College of Education 2 Colleges of Education in Karimnagar District viz., (1) Trinity College of Education, Peddapalli, Karimnagar and (2) Aurora College of Education, Jagtial, One College of in Adilabad viz., Panchasheel College of Education, Nirmal, Adilabad District; and one College of Education in Chittoor District viz., Viswam College of Education, Madanapalli.

108-Sri N Anjaneyulu:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that the Government have sanctioned a Bus Depot long back at Yellareddy in Nizamabad District; and

(b) if so, the time by which the work wil be completed?

A-(a) & (b) No Sir. Bus Depots are sanctioned by the Board of A.P.S.R.T.C. depending upon the need and viability. The viability of construction of Bus Depot at Yellareddy is being examined by Corporation.

212-Sri V. Purushotham Reddy:- Will the Minister for Municipal Administration and Urban Development be pleased tos state:

(a) whether there is any proposal to erect the statues of Late Nelam Sanjeeva Reddy and Late Sri Kasu Brahmananda Reddy Former Chief Minister of Andhra Pradesh;

(b) if so, the place selected therefor together with the area of land proposed to be allotted?

A.-(a) No, Sir.

( b) Does not arise.

## జీరో అవర్

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు):- మేడం స్పీకర్, చిత్తూరు జిల్లాలో ప్రతిరోజు కనీసం 30, 40 మంది గ్యాస్ట్రోఎంటిరిటిస్, అతిసార వ్యాధి, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు సోకి బాధపడుతున్నారు మేడుకుర్తి గ్రామంలో 30 మందికి బాగాలేదు. మొన్న మార్చి 25న కననిగిరిలో 31 మందికి బాగాలేదు కొత్తగాండ్ల పల్లి గ్రామంలో మార్చి 5న 18 మందికి ఈ వ్యాధులు రావడం జరిగింది. కందుకూరులో 10 మందికి, పుంగనూరులో 20 మందికి పోయిన మాసం పాకాలలో 60 మందికి, రేణిగుంటలో 50 మందికి, పుత్తూరులో 20 మందికి ఈ వ్యాధులు రావడం జరిగింది. ప్రతిరోజూ పేపర్లో కూడా ఈ విషయం వస్తున్నది. ఈ వ్యాధులకు హాస్పిటల్స్‌లో మందులస్టాకు లేదని చెబుతున్నారు. దీనిని నివారించడానికి, చిత్తూరుజిల్లాలో ప్యూర్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేయడానికి మంత్రిగారు స్టేట్‌మెంట్ చెయాలని కోరుతున్నాను.

Sri K. Vijaya Rama Rao:- I have noted down. The Minister concerned will reply.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి:- మంత్రిగారు సభలోలేరు కాబట్టి ఇమీడియట్‌గా మందులు సరఫరా చేయడానికి డైరెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను

Sri K. Vijaya Rama Rao:- The matter has been noted. Action will be taken by the Minister concerned.

శ్రీ టి. వెంకటరమణారెడ్డి (మెట్‌పల్లి) :- మేడం స్పీకర్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల రైతులకు సంబంధించిన సమస్య. ఎస్.ఆర్.ఎస్.పి.లో సుమారు 20 టి ఎం సి. వాటర్ ఉన్నప్పటికీ ఈనెల 30వ తేదీవరకే రైతులకు నీళ్ళు ఇస్తామని ప్రభుత్వం డెడ్‌లైన్ పెట్టడం జరిగింది. కనీసం ఏప్రిల్ 15వ తేదీవరకు వాటర్ ఇవ్వకపోతే రైతుల పంటలు చేతికి రావని మంత్రిగారికి తెలుసు. ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. ఈ విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- వారు చెప్పిన ఎస్.ఆర్.ఎస్.పి. విషయం తప్పకుండా పరిశీలిస్తాను

11 10 ఉ. శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, ఆరోగ్యశాఖా మంత్రిగారు హౌస్‌లోకి వచ్చారు, నేను ఇందాక ప్రస్తావించిన అంశంపై ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్:- మీరు చెప్పింది ఆమె నోట్ చేసుకున్నారు. She will take necessary action. Please resume your seat.

شری اکبرالدین اویسی :- محترمہ اسپیکر صاحبہ، شہر حیدرآباد میں اقلیتوں پر ظلم وستم کیا جارہا ہے اور مسلمانوں کو قتل بھی کیا جارہا ہے ۔ بالخصوص مسلمانوں پر روزآنہ ایسے واقعات ہوتے جارہے ہیں۔ چند دن قبل چادر گھاٹ کے پاس ایک مسلم لڑکی جس کی عمر صرف ۱۵ سال تھی آسے وہاں کا ایک روڈی شیٹر مسٹر کمل لے کر فرار ہوگیا ہے ۔ اس لڑکی کے والدین کافی پریشان ہیں وہ لوگ کئی بار پولیس سے نمائندگی کرنے کے باوجود پولیس کوئی کارروائی نہیں کررہی ہے اور اس کمل کو گرفتار نہیں کررہی ہے ۔ اس سے صاف ظاہر ہے کہ پولیس خود اسمیں شامل ہے ۔ اسی طریقہ سے ایک لڑکا جس کا نام شاہین تھا وہ پان شاپ کی دوکان پر کام کرتا تھا اسکو چاقو مار کر اس لڑکے کو قتل کردیا گیا ۔ بعض شر پسند لوگ شہر حیدرآباد کی پرامن فضاء کو خراب کرنا چاہتے ہیں۔ میں ہوم منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ میں نے ان دو واقعات کو آپ کے علم میں لایا ہوں آپ فوری کوئی مثبت اقدام کریں اور ایسے واقعات آئندہ نہ ہونے کیلئے کوئی اچھا اقدام بھی کریں تاکہ شہر میں امن وامان رہے ۔

శ్రీ ఎన్. నరసింహయ్య:- అధ్యక్షా, రాష్ట్రంలో 25,000 గ్రామ పంచాయతీలలో బడుగు, బలహీన, దళిత, వెనుకబడిన కులాల వారు పనిచేస్తున్నారు. సర్పంచెస్ నెలనెలా జీతం ఇవ్వడంలేదని గొడవ చేస్తే, ఆ గ్రాంట్స్ సక్రమంగా రావడంలేదని ట్రెజరీ ద్వారా ఇవ్వమని చెప్పారు. వారు చాలా కాలంగా ట్రెజరీల ద్వారా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం ఒక కట్ ఆఫ్ డేట్ ఇచ్చి, 1981 వరకు వున్న వారికి మాత్రమే ట్రెజరీ ద్వారా ఇస్తామని అన్నారు. వేలాది మంది పారిశుధ్య పనిచేస్తున్న క్రింది కులాల వారు ఉద్యోగాలు పోయి బయటపడే పరిస్థితి వస్తుంది. అందుచేత కట్ ఆఫ్ డేట్ కాకుండా గతంలో 10, 15 సంవత్సరాల నుంచి సర్పంచుల ద్వారా ఎవరెవరికి జీతాలు వెళ్లిస్తున్నారో, వారికందరికీ ట్రెజరీల ద్వారా జీతాలు ఇప్పించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 212 జి.ఓ ప్రకారం గ్రామ ఉపంచాయతీ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, వారికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని, వారికి సర్వీసు రికార్డులను పెట్టాలని, వెట్టి చాకిరీ లేకుండా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాసరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలన చేస్తాము.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి:- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించింది. తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద నంద్యాల డివిజన్‌లో 35 డిస్ట్రిబ్యూటరీలు వుంటే, 25 డిస్ట్రిబ్యూటరీలు ఆళ్లగడ్డ తాలూకాకు సంబంధించినవే వున్నాయి. దానిక్రింద దాదాపు 65,000 ఎకరాల భూమి సాగు చేయవలసిన అవసరం వుంది. కానీ ఇంతవరకు ఒక్క ఎకరాన్ని కూడా తెలుగుగంగ క్రింద సాగులోకి తీసుకోలేదు. అధికారులను అడిగితే మేము ఒక్క ఎకరాన్ని కూడా సాగులోకి తీసుకోలేమని చెబుతున్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో

చాలా నీరు వున్నప్పటికి ఎంతమాత్రము అది ఉపయోగంలేకుండా పోయింది. ఈ 65,000 ఎకరాలు వర్షాధారంగాను వున్న భూమి కాబట్టి ఈ సంవత్సరం కనీసం 20,000 ఎకరాలన్నైనా సాగులోకి తీసుకుని, 3,4 సంవతసరాలలోపల 65,000 ఎకరాలను సాగులోకి తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- గౌరవ సభ్యులు చెప్పిన సూచనను, వారి ఆవేదనను అర్థం చేసుకుని నోట్ చేసుకున్నాను, తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి బ్రహ్మయ్య (రాజంపెట):- మేడమ్ స్పీకర్, కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలంలోని కొత్తపల్లిగ్రామ నివాసియైన ఎర్ర శీనును 9-2-99వ తేదీన నక్సలైట్లు కాల్చి చంపారు చంపిన తరువాత కడప, చిత్తూరు జాయంట్ దళం పేరుతో ఒక ఉత్తరాన్ని, హతునియొక్క వేతికిగల వాచీ, ఉంగరాలతో కలిపి పంపించడం జరిగింది అతని భార్యకు 19 సంవత్సరాలు. గత 6 నెలల నుంచి ప్రభుత్వ సహాయంకోసం ఆ 19 సంవత్సరాల విధవరాలు సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతోంది. గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారికి కూడా తన విన్నపాన్ని ఇవ్వడం జరిగింది. ఈ విన్నపాన్ని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆమె రిక్వస్ట్ 6 నెలల నుంచి అదే విధంగా వుంది. ఉమేష్ చంద్రగారు ఎస్.పి.గా వున్నపుడు జరిగిన జాయింట్ ఎన్‌కౌంటర్‌లో కొందరు నక్సలైట్లు చనిపోయారు. హతుడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఎన్‌కౌంటర్ జరిగిందని అనుమానించి 9-2-1999న అతనిని చంపివేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన వార్తా పత్రికలను, ఆమె విన్నపాన్ని తమకు పంపుతున్నాను ఆమెకు ఏమైనా ఉపాధిని కల్పించవలసిందిగా కోరుతున్నాను

శ్రీ టి దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసనసభ్యులు ఇచ్చిన రిప్రజంటేషన్‌ను తీసుకుని, తప్పనిసరిగా దానిమీద చర్య తీసుకుంటాము.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

Madam Speaker:- Now, all the papers are deemed to have been laid.

A copy of each of the 54th and 55th Annual Reports of the Praga Tools Limited for the years 1997-98 and 1998-99 in compliance with Section 619-A (2) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2000, క్రిమినల్ ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

Sri P. Chandrasekhar:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000."

Madam Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

2. 2000, ఆంధ్రప్రదేశ్ విలాసాలపై పన్ను (సవరణ) బిల్లు

Smt. J. Lakshmi Padmavathi:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Luxuries (Amendment) Bill, 2000."

Madam Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Luxuries (Amendment) Bill, 2000."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

Madam Speaker:- Now, Tea-break for 15 minutes.

(The House then adjourned for Tea-break at 11-18 a.m. to meet again after 15 minutes)

(సభ టీ విరామానంతరం 11 36 ని.లకు తిరిగి సమావేశమైనది)

(ప్యానల్ ఛైర్మన్ శ్రీ ఎం వి కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. విజయరామరాజు:- అధ్యక్షా, కోరంలేదు

ఛైర్మన్:- ఉంది.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, కోరంలేదని మా సభ్యులు అన్నారు. ఉన్నదని మీరన్నారు. సభలో మా వైపే (ప్రతిపక్ష సభ్యులు) ఎక్కువ మంది ఉన్నారు. అటువైపు (పాలకపక్షం) అన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎంత ఇంట్రెస్ట్ ఉందో కనిపిస్తోంది.

(అంతరాయం)

Chairman:- I request the Hon'ble Minister for Home, on behalf of the Hon'ble Minister for Finance, to present the Supplementary Estimates of Expenditure for 1999-2000.

Sri T. Devender Goud:- Mr. Chairman, Sir, on behalf of the Hon'ble Minister for Finance. I beg to present the Supplementary Estimates of Expenditure for 1999-2000.

Chairman:- Now, I shall take-up the notice given by Sri Butchaiah Chowdhary, M.L.A. under Rule 304 regarding attack on the Trade Union Leader in Rajhamundry Police Station-III, by Sri Gadde Ramamohan Rao, M.L.A. Sri Butchaiah Chowdhary garu.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: (1) రాజమండ్రి 3వ పోలీసు స్టేషనులో కార్మిక సంఘ నాయకునిపై ఎమ్.ఎల్.ఎ శ్రీ గద్దె రామమోహన రావు దాడి గురించి.

శ్రీ జి బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, 20-3-2000 తేదీనాడు రాజమండ్రికి 3వ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో జరిగిన దురదృష్టకర సంఘటనను గురించి చెపుతాను.

శ్రీ ఎన్ వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- బుచ్చియ్యచౌదరిగారూ, మీరు గతంలో పోలీసులను కొట్టడం జరిగింది బ్రాంది షాపులు ఉన్నప్పుడు.....

(అంతరాయం)

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి:- వరదరాజులరెడ్డిగారు, బ్రాంది షాపులు ఉన్న మాట వాస్తవమే ఏమైనా తప్పులు చేశామా? ఎందుకలా మాట్లాడతారు. తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎన్.వరదరాజులరెడ్డి:- మాట్లాడండి. మాట్లాడండి.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి:- రాజమండ్రి పట్టణంలో 20-3-2000 నాడు గౌరవ ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఒక సామాన్య కార్మికనాయకుడికి చేసిన అన్యాయం గురించి సభ దృష్టికి తీసుకువస్తున్నాను శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసు స్టేషన్‌లో

11 40 ఉ. న్యాయం చేయమని పోలీసు స్టేషన్‌కు కంప్లైంటు ఇవ్వడానికి పోలీసు స్టేషన్‌కు పోతే ఎస్.ఐ. రూమ్‌లోనే అతనిమీద జరిగిన దౌర్జన్యం, హత్యాప్రయత్నం గురించి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. ఈ మధ్యకాలంలో రాజమండ్రిలో కొన్ని యూనియన్ నాయకులు వారు చేస్తున్న దోపిడి విధానానికి ఆగ్రహించి కార్మికులు ఆ యూనియన్ నుంచి తప్పుకొని వేరే యూనియన్లు పెట్టుకోవడం జరుగుతావున్నది.

ముఖ్యంగా ఆటో యూనియన్ కార్మికులు, బట్టల కొట్లలో పనిచేస్తున్న కార్మికులు. ఎవరైనా సరే వారికి జరిగిన అన్యాయం గురించి ఆ యూనియన్ నుండి విడిపోయి వేరే నాయకుని నాయకత్వంలో యూనియన్ పెట్టుకొని తమ సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తున్నారు. నా సందర్భంగా ఒక పాంప్లెట్‌కూడా తీశారు. వారు చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతూ ఒక పాంప్లెట్ కూడా వేశారు. దాంట్లో రాజమండ్రి హోల్‌సేల్ రిటైల్ క్లాత్ వర్కర్సు నేషనల్ యూనియన్ పేరుతో వస్త్ర కార్మికుల స్థితిగతులను మెరుగుపరుస్తామని చెప్పిన వాళ్ళు లేబర్ డిపార్టుమెంటు చర్యలు తీసుకొంటూ వాళ్ళకి జీతభత్యాలు పెంచుతున్న పరిస్థితుల్లో నాయకులు వాళ్ల దగ్గర నెల జీతం తీసుకోవడం సర్వీస్ సెటిల్‌మెంటు చేసేటప్పుడు 5 శాతం కమీషన్ తీసుకోవడం జరుగుతున్నది. ఆటోలైన్లో పెట్టాలంటే 5 వేల రూపాయలు, బి.గ్రేడ్ సెంటర్ అయితే మూడు వేల రూపాయలు, సి. గ్రేడు సెంటర్ అయితే రెండు వేల రూపాయలు వసూలు చేయడం జరుగుతున్నది. సామాన్య కార్మికులైన మమ్ములను ఇబ్బంది పెడుతున్నారు కనుక దీనిమీద ఐ.ఎన్.టి.యు.సి. స్టేటు నాయకులు కాని, జిల్లా నాయకులు కాని పెద్దలు యాక్షన్ తీసుకోమని మాత్రం పాంప్లెట్‌లో వేశారు. ఒక్క ఎం.ఎల్.ఎ. మీద కాని నాయకుడి మీద కాని ఏమీ చెప్పకుండా వాళ్ళు పాంప్లెట్ పంచుతావుంటే ఆరోజున బట్ల కొట్లో పనిచేసే కార్మికుని మీద ఐ.ఎన్.టి.యు.సి.కి చెందిన వాసంసెట్టి గంగాధరరావు అనే వ్యక్తి నాయకత్వంలో ఆ కార్మికులను కొట్టుకొంటూ వారియొక్క ఐ.ఎన్.టి.యు.సి. ఆఫీస్‌కు తీసుకొని వెళ్ళడం, ఆ తరువాత గొడవ జరుగుతుందని వదిలి వేయడం జరిగింది. ఆ తరువాత మరల కోటగొమ్మం సెంటర్లో దుర్గాప్రసాదు అనే కార్మికుడిని కొట్టిన పరిస్థితులో టి.ఎన్.టి.యు.సి.కి చెందిన వెల్లంకి ప్రసాద్ సారధ్యంలో ఆ కార్మికుడిని తీసుకొని రాత్రి 10.30 తరువాత 3వ టౌను పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. అన్యాయం చేస్తున్నారు, కొడుతున్నారు దయచేసి అతని రక్షణ కల్పించమని కోరడంకోసం వాళ్ళు పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. వాళ్ళు పోలీసు స్టేషన్‌లో ఉన్నప్పుడు ఎస్.ఐ.కాని, సి.ఐ.కాని లేరు. పోలీసు సిబ్బంది మాత్రం ముగ్గురు, నల్గురు ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడ ఐ.ఎన్.టి.యు.సి.కి చెందిన వి.గంగాధరరావు అతనిమీద కలబడడం, ఇదే సందర్భంలో కడియం శాసనసభ్యులు జక్కంపూడి రామమోహనరావుగారు దాదాపుగా 100 మంది అనుయాయులతో పోలీసు స్టేషన్‌కు వెళ్లడం జరిగింది. బాధ్యత కల్గిన శాసనసభ్యుడే స్వయంగా చేయిచేసుకొని అతన్ని దాదాపుగా 35 నిముషాలసేపు కొట్టడం, పోలీసుల దగ్గర తుపాకి లాక్కొని మడమ తిప్పి కొట్టారని ఈ సందర్భంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. చితకబాది కొట్టిన తరువాత పోలీసు కానిస్టేబుల్ దానిని ఉపయోగిస్తారని లాక్కొని అప్పుడు పరారు అయ్యారు. నట్టనడి రోడ్డుమీద ఉన్న పోలీసు స్టేషన్‌లో పిటీషన్ పెట్టుకోడానికి వచ్చిన బాధితుడికి రక్షణ లేకుండా, దిక్కు లేకుండా పోతే సామాన్య ప్రజలకు ఏవిధంగా రక్షణ కల్గించగలరని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఏమి చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నాను. వాళ్ళు 35 నిముషాల సేపు కొట్టి తుడుచుకోడానికి ఖర్చీఫ్ ఇచ్చానని ఎం.ఎల్.ఎ.గారే చెబుతున్నారు.

(అంతరాయం)

వారి భాషలో చెప్పాలంటే *** వుందా అని నేను అడుగుతున్నాను. సామాన్య కార్యకర్తను పట్టుకొని పోలీసు స్టేషన్‌లో కొట్టి నిరంతరం సమర్థించడానికి ఏ మాత్రం *** ఉందా అని రాజశేఖరరెడ్డిగారి భాషలో నేను అడుగుతున్నాను రౌడీయిజం పోషించారు కనుకనే ఇవాళ దిక్కు లేకుండా ప్రతిపక్షంలో కూర్చొన్నారు. ఈ రాష్ట్రాన్ని నిరంతరంగా పరిపాలించిన ఇలాంటి అప్రామ్యపు ప్రజాస్వామ్య విధానలవల్లే మీకు దిక్కు లేకుండా పోయింది మీరు ఈ జన్మలో అధికారంలోకి రాలేరని కూడా చెబుతున్నాను.

డా ఎం వి.మైసూరారెడ్డి:- అధ్యక్షా, రెండు రోజుల క్రితమే ఈ శాసనసభలోనే *** అంటే అన్‌పార్లమెంటరీ కాకపోయినా స్పీకర్ స్థానం నుంచి ***. అనే మాటను రికార్డు నుంచి తొలగించారు. తమరు ఏమి రూలింగ్ ఇస్తారో ఇవ్వండి.

శ్రీ జి బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, బహుశ మైసూరారెడ్డిగారికి జ్ఞానోదయం అయిందని నేను అనుకొంటున్నాను. ఆ భాష సరైంది కాదని అన్నారు. ఆ విధమైన పదాలు ఉచ్చరించడం సరైనదికాదని ఎదైతే మేము చెప్పామో దానిని ఇవ్వాళ అయినా ఒప్పుకొన్నారు సంతోషం ఇక మీద ఆ పదాలను ప్రయోగించను. రాత్రి 10.30 సమయంలో దాదాపు 100 మంది అన్‌లావుల్‌గా అసెంబ్లీ రైయటింగ్ చేస్తే ఎలాంటి చర్య తీసుకొన్నారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను అర్ధరాత్రి 10.30 తరువాత పోలీసు స్టేషన్‌లో చొరబడి ఎస్ ఐ రూములో కొడితే ప్రభుత్వం వారు ఏమి చర్యలు తీసుకొన్నారు చెప్పమని నేను కోరుతున్నాను. మరుసటి రోజు పోలీసు స్టేషన్‌కు వచ్చి మేము సంతకం పెడతామని అంటే సంతకం పెట్టించుకొని ఇంటికి వెళ్ళండని పంపించారు. ఏవిధంగా శాంతి భద్రతలు కాపాడతారని నేను అడుగుతున్నాను. మీ ఎస్.ఐ. ఏమి చేశారు, మీ సి.ఐ. ఏమి చేశారు? ఆయన ఎం.ఎల్.ఎ. అని భయపడి పోయి ఆయన రౌడీయిజం చెలాయిస్తారు- ఆయన ఆ మన రౌడీ షీటరు కనుక ఇదే విధంగా చేస్తామని ప్రభుత్వం వారు అంగీకరిస్తే రేపు పొద్దున నడిబజారులో అందరిని కొడుతూవుంటే ఇదే విధంగా చేస్తారా అని నేను అడుగుతున్నాను. ఇవాళ్ళ దాదాపు 18 ఇన్‌జ్యూరీస్ ఉన్నాయి అని ఆసుపత్రికి పంపించారు. తీవ్రంగా కొట్టిన దెబ్బలు అని రికార్డు చేస్తే మీ చట్టం ప్రకారం యాక్షన్ తీసుకొన్నారా అని నేను అడుగుతున్నాను. ఏవిధంగా రక్షించగలరని నేను అడుగుతున్నాను. అన్‌లాఫుల్ అసెంబ్లీ రైయటింగ్ కోసం 140, 147, 148, 149 ఐ.పి.సి. సెక్షన్‌ల క్రింద కేసు వేశారా అని నేను అడుగుతున్నాను. మీరు వేసే చార్జి షీటు మీద ఎలాంటి చర్య తీసుకొంటారని నేను అడుగుతున్నాను. అదే విధంగా క్రిమినల్ ట్రెస్‌పాస్ క్రింద పర్మిషన్ లేకుండా వాళ్ళు పోలీసు స్టేషనల్లో దౌర్జన్యం చేస్తే ఐ.పి.సి. సెక్షన్ 448 క్రింద మీరు చర్య తీసుకొన్నారు. ఏ చట్ట ప్రకారం మీరు యాక్షన్ తీసుకొన్నారని అడుగుతున్నాను. పోలీసు స్టేషన్‌లో బీభత్సం చేసి పోలీసు కంట్రోల్ లేకుండా చేసి మొత్తం శాంతి భద్రతలకు విఘాతం కల్పించి నగరాన్ని భయభ్రాంతులకులోను చేస్తే రూల్సు ప్రకారం ఏమి చేశారు? 147, 353, 324 రెడ్‌విత్ 34 ఐ.పి.సి. వేశారు. మీరు సంతకం పెట్టి ఇంటికి వెళ్ళండి

మళ్ళీ రేపు పొద్దున కర్రలు తీసుకొని ఇంకొక వందమందిని తీసుకొని మీరు ఇలాగే స్వేచ్ఛగా నిర్భీతిగా కొట్టుకోడానికి మీరు అవకాశం కల్పిస్తామని పోలీసు స్టేషన్ వారు మర్యాదలు కొనసాగించి పంపిస్తున్నారు. పోలీసు స్టేషన్‌లో న్యాయం చేయమని వెళ్తే వాళ్ళను వారు కొడితే బెయిలేబుల్ ఎఫెన్సు అయితే పోలీసు స్టేషన్‌లో దాడిచేస్తే చట్టం నాకు అయితే తెలియదు. నేను న్యాయశాస్త్ర కోవిదుడను కాను. చట్టంగురించి పెద్దగా అవగాహన లేదు. దయచేసి హోంశాఖ మంత్రిగారు విచారణ చేసి న్యాయ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజున కార్మికులు తమ కష్టాలను ఎదిరించి న్యాయం చేసుకోవడం కోసం వారు వేరే యూనియన్‌లోకి వెళితే అది తప్పుగా చూపిస్తూ వాళ్ళమీద దాడిచేస్తూ వుంటే రక్షణ కల్పించకుండా వాళ్ళమీద దాడికి అవకాశం కల్పించడం చాలా దురదృష్టకరం. ఈ సందర్భంగా నేను రాజశేఖరరెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ యూనియన్ లీడర్సు అయితే ఉన్నారో ఎవరైతే దోపిడి చేస్తున్నారో వాళ్ళను అదుపుచేస్తే కార్మికులు యూనియన్ నుంచి బయటకు వెళ్ళారు. రామామోహనరావుగారిని రాజశేఖరరెడ్డిగారిని విమర్శించడం కాదు, ఎవరైతే కార్మిక నాయకులుగా చలామణి అవుతున్నారో వాళ్ళు చేసే తప్పులు సమర్ధించుకొంటూ కూర్చొంటే యూనియన్ చిన్నాభిన్నం అవడం తప్పదు. రేపు పొద్దున మీరు 10 మందిని కొడితే మే ముందే 100 మందిని కొడితే మళ్ళీ మీరు ఊర్లువదలి పెట్టిపోయే పరిస్థితి వస్తుందని గమనించవలసిన అవసరం వుంది. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా యదేచ్ఛగా వారి అభిప్రాయాలను చెప్పుకొనే అవకాశం వుంది. వారు పాంప్లెట్ వేసుకొన్నారు ఎవర్నీ కూడా కించపరచకుండా తమకు జరిగిన అన్యాయాలను గురించి ప్రజలకు తెలియచెప్పడం జరిగింది. ఒక ప్రజాప్రతినిధి 3వ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి

11.50 మ. కొట్టడం, హత్యాకాండ చేయటం ఏవిధమైన విధానమో ఆలోచించాలి. హత్య చేయటానికి ప్రయత్నించి తీవ్రంగా గాయపరిచారు కాబట్టి 307 ఐ.పి.సి. క్రింద అటెంప్ట్ టు మర్డర్ కేసు వారిపై వేయాలి, మీరు వేశారా? అలాంటి చర్యలు తీసుకున్నారా? గతంలో కూడా ఇదేవిధంగా ఈ శాసనసభ్యులు పోలీస్ స్టేషన్లకు వెళ్ళి దాడులు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. రాజమండ్రిలో ఒక పత్రికా ప్రకటనలో నిన్న వారు చెప్పారు, "ఈయన ముఖ్యమంత్రిగారిని గతంలో తిట్టారులే అవన్నీ మేము చెబుతాము" అని అన్నారు, చెప్పమనండని చెబుతున్నాను. రాజకీయ విభేదాలలో, పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు కొన్ని సందర్భాలలో చేసి ఉండవచ్చు, దానికీ దీనికి సంబంధం లేదు. ఈరోజున మేము రక్షణకు వచ్చామని చెబుతున్నారు. ఇప్పుడే వరదరాజులుగారు చెప్పారు, నా మీద దాడి జరిగినా ఆ రోజు నేను పోలీస్ స్టేషన్‌మీద దాడి చేయలేదు, ఎదుటి వ్యక్తిమీద దాడి చేయలేదు, నిరాహారదీక్షలో కూర్చున్నాను. ఒక రోజు ఉదయంనుండి సాయంత్రంవరకు నిరాహారదీక్షలో కూర్చున్నాను. కాంగ్రెస్ మిత్రులు, నా సన్నిహితులు వచ్చారు, బహిరంగసభలో మేము చెప్పవలసింది చెప్పాను, తరువాత ఎవరింటికి వారము వెళ్ళిపోయాముగాని ఈ విధంగా చేయలేదు. దాడిచేయలేదు, ఎవరిని దాడికి ప్రోత్సహించ లేదు. ఈ విధమైన విధానం సరైనది కాదు. దీనిమీద సరైన చర్య తీసుకుని బాధితులకు న్యాయం చేయటానికి దోషులను శిక్షించమని కోరుతున్నాను. 100 మంది వచ్చి

అన్‌లాఫుల్‌గా పోలీస్ స్టేషన్‌మీద దాడిచేస్తే నలుగురిని బెయిలబుల్ సెక్షన్స్ క్రింద పంపించడం సరైనది కాదు. సరైన చర్యలు తీసుకోమని మీ ద్వారా హోంమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి:- వారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డిగారూ, దయచేసి మీ సభ్యులను కంట్రోల్ చేయమని చెబుతున్నారు. రాష్ట్రానికి రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రా లేక చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రా? మా రాజశేఖరరెడ్డిగారికి చెబుతారేమిటి? ఈ విషయం చంద్రబాబునాయుడుగారికి తెలియచేసుకోవలసినదిగా కోరుతున్నాను

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు:- అధ్యక్షా, రాజమండ్రి శాసనసభ్యులు బుచ్చయ్య చౌదరిగారు నేను రాజమండ్రిలో ఒక పోలీస్ స్టేషన్‌లో దౌర్జన్యం చేశానని ఒక 304 ఇచ్చారు. బుచ్చయ్యచౌదరిగారు ఇటీవల నన్ను చాలా ఆప్యాయంగా 'తమ్ముడు' అని పిలుస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, అసలు బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడటం మొదలుపెట్టినప్పటినుండి ఒక ముగ్గురు శాసనసభ్యులు మేమేదైనా లేవనెత్తుతుంటే అక్కడినుండి డిస్టర్బ్ చేయటం, ఆయన మాట్లాడేది కూడా సరిగా వినపడకుండా చేస్తూ ఆయనకు మద్దతుగా అరవటం చేస్తున్నారు. నేను రిక్వెస్టు చేసేదేమంటే ఇద్దరం శాసనసభ్యులమే, వేర్వేరు పార్టీలవారము, ఎవరి పొరపాటు ఉన్నా కూడా సర్దుకునిపోవాలి, తప్పులు మానేయమని చెప్పాలి తప్ప మీరక్కడినుండి కొంతమందిని సపోర్టు చేసి మేమిక్కడినుండి సపోర్టుచేసే విధానం సరికాదు. గౌరవసభ్యులు చాలా మంచి పద్ధతిని, మంచి సాంప్రదాయాన్ని లేవనెత్తారు. బుచ్చయ్య చౌదరిగారు ఇటీవల చాలా ఆప్యాయంగా నన్ను 'తమ్ముడు' అని పిలుస్తున్నారు. ఏమి జరిగింది తమ్ముడు, ఎలా జరిగింది, గోలకు కారణం ఏమిటి తమ్ముడు అని ఒక్క ఫోన్ చేసి నన్ను అడిగి ఉంటే జరిగిన విషయాలను నేను ఆయనకు ఎక్స్‌ప్లెయిన్ చేసి ఉండేవాడను. ఒక సీనియర్ శాసనసభ్యునిగా ఆయన పరిష్కారానికి ప్రయత్నం చేస్తే చాలా బాగుండేది. ఎంతో విలువైన ఈ సభలో ప్రజాసమస్యలు ఎన్నో ఉండగా అక్కడ జరిగిన ఒక సంఘటనను ఈ సభలో చర్చించవలసిన అవసరం, అందులో వారు అధికార పార్టీలో ఉంటూ హోంమినిష్టర్‌గారు మరియు డిపార్ట్‌మెంట్ తప్పు చేస్తున్నట్లు ఆయన చెప్పటం, మరలా కాదనో, అవుననో మేము చెప్పటం, అదంతా చాలా చిత్రంగా ఈ రోజు చర్చ ఉంది. నేను 1989లో ఒకసారి శాసనసభ్యునిగా చేశాను. ఈ రకమైన వింత చర్చ ఎప్పుడూ చేయలేదు. అందువల్లే ఈ మాట అంటున్నాను.

అధ్యక్షా, న్యాయస్థానాలు కూడా ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆ వ్యక్తి క్యారెక్టర్, జరుగుతున్న విషయాల పూర్వాపరాలు తెలుసుకుంటుంది. అందువల్ల నాకు రెండు నిమిషాలు ఎక్కువ సమయం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఎవరైనా నిజానిజాలు చెబుతున్నాననే భయంతో డిస్టర్బ్ చేయటానికి ప్రయత్నం చేస్తే కొద్దిగా వారిని ఆపు చేయమని తమరికి ముందుగా రిక్వెస్ట్ చేస్తున్నాను. జరిగిన సంఘటన చాలా దురదృష్ట కరమైన సంఘటన అని ఆయనతోపాటు నేనూ ఏకీభవిస్తున్నాను. ఆయన మాట్లాడుతూ ఏమి చేస్తుంది పోలీసు డిపార్ట్‌మెంట్, ఏమి చేస్తుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం అని అన్న మాటలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. శాసనసభ్యునిగా ఈ సీట్లో కూర్చొనగలిగిన శక్తిసామర్థ్యాలు ఉన్నవాడిని కాను నేను. మా తండ్రి, తాత కనీసం పంచాయతీ బోర్డ్ మెంబర్ కూడా కారు. ఒకపూట ఉంటే ఒక పూట ఉండనటువంటి చాలా చిన్న కుటుంబం నుండి వచ్చాను. ఏడుగురము అన్నదమ్ములము మేము. మా తండ్రిగారు ఒక సినిమా హాలులో ఒక చిన్న గుమాస్తాగా చేస్తూ మా కుటుంబాన్ని కష్టపడి పోషించే పరిస్థితులో ఉన్న కుటుంబం నుండి వచ్చినవాడను నేను. కాబట్టి నేనైనంతవరకు ప్రజలకు సన్నిహితం అవుతూ ఒళ్లు దగ్గరపెట్టుకుని ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొనేప్పుడు చాలా జాగ్రత్తగా పనిచేయటానికి నేను ప్రయత్నం చేసాతను. గతంలో మీకు తెలియంది కాదు, రాజమండ్రి విషయాలు చాలామందికి తెలుసు. ఆయన నేను రాజకీయాల్లోకి దిగినప్పటినుండి ఏదో ఒక రకంగా ఇబ్బందులుపెట్టడానికి ప్రయత్నంచేస్తూనే వచ్చారు. రౌడీషీటర్, రౌడిషీటర్ అని రెండుసార్లు ప్రస్తావించారు. ఎక్కడి నుండి వచ్చింది ఆ రౌడీషీట్? ఎలా వచ్చింది? ఆయన ప్రమేయంతో 22 కేసులు, ఒక మర్డర్ కేసు నామీద పెట్టడం జరిగింది. ఒక్క కేసు కూడా కోర్టులో నిలబడకపోతే......

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– అధ్యక్షా.....

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు:– నన్ను చెప్పనీయండి, అయిపోయిన తరువాత మీరు చెబుతారుగాని. మీకు ఛైర్ మీద నమ్మకం లేదా? తరువాత ఆయనకు అవకాశం వస్తుంది కదా. నా ఆవేదనను చెప్పనీయండి, వినండి. ఆయన కేసులు పెట్టించటంలోనే ఇంటెరెస్ట్, పెట్టిన కేసుల్లో సాక్ష్యం కోర్టులో చెప్పించి ఇదిగో ఈ తప్పు చేశాడు, శిక్షించాలని చెప్పిన పాపానపోలేదు. ఆయన సొంత తమ్ముడు నా మీద కేసు పెడితే ఆయన కూడా వచ్చి సాక్ష్యంచెప్పలేదు. కోర్ట్ ఆఫ్ లా మీద, జుడిషియరీమీద నమ్మకం ఉంటే కేవలం కేసులు పెట్టించటమే కాకుండా తరువాత కూడా ఇంటెరెస్ట్ తీసుకుంటారు. ఈ కేసు మీద కూడా తరువాత ఇంటెరెస్ట్ తీసుకోండని చెబుతున్నాను. ఆ రోజు జరిగిన సంఘటనల విషయానికొస్తే 10.00 గంటలకు పోలీస్ స్టేషన్‌లో సంఘటన జరిగిందని అంటున్నారు.

దానికి ముందు 9 30 గంటలకు ఐ ఎన్ టి యు సి కార్యాలయంమీద ఆయన ఎవరైతే ప్రసాద్ అని చెబుతున్నారో ఆయన 25 మంది మనుష్యులతో వచ్చి కార్యాలయాన్ని ధ్వంసం చేసి అక్కడ నానా గందరగోళం సృష్టించారు కంప్లైంట్ ఇవ్వటానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాము, అవతలి వ్యక్తి కూడా వచ్చారు వచ్చిన తరువాత ప్రసాద్, కంప్లైనెంట్, దెబ్బలు తిన్నాడని, చెబుతున్నారో ఆయన గత చరిత్రను కూడా పరిశీలించాలని కోరుతున్నాను విజయవాడ గుణదల పోలీస్ స్టేషన్‌లో ఆయన్ను గోపాలరావు అనే ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తన్నితరమగా రాజమండ్రి వచ్చి పడ్డాడు విజయవాడ 7 టౌన్ పోలీస్ స్టేషన్, దయచేసి హోంమినిస్టర్‌గారు నోట్ చేసుకుని ఆ పర్టిక్యులర్స్ తెప్పించుకోవాలి ఒక కిడ్నాప్ కేసులో, కొన్ని పంచాయతీలు, సెటిల్‌మెంట్ కేసుల్లో కొన్ని రాజకీయపార్టీలను అడ్డంపెట్టుకుని పనిచేశారు కొంతకాలం కాంగ్రెస్, కొంతకాలం సి పి ఐ ను, కొంత కాలం తెలుగుదేశంను అడ్డంపెట్టుకుని అక్కడ తప్పులు చేస్తుంటే అక్కడి పోలీస్ డిపార్టు మెంట్ హెచ్చరించి నాలుగుసార్లు పోలీస్ స్టేషన్లో పెట్టి తన్నగా వచ్చి రాజమండ్రిలో పడ్డాడు ఆయన ట్రేడ్ యూనియనిస్టు అని ఈయన చెబుతున్నారు, చాలా సంతోషం ట్రేడ్ యూనియనిస్టు అయితే ఆయన రిజిస్టర్ చేసిన ఒక్క రిజిస్ట్రేషన్ నంబర్ బుచ్చయ్య చౌదరిగారు చూపగలరా? ఏ యూనియన్ అయినా రిజిష్టర్ చేసి ఒక టి ఎన్ టి యు సి అనిగాని, లేక మరొకటి అనిగాని యూనియన్ పెడితే అది వేరే విషయం ఎన్ టి రామా రావుగారి పేరుమీద ఎన్.టి ఆర్ రిక్షా వర్కర్స్ యూనియన్, ఎన్ టి ఆర్ ఆటో వర్కర్స్ యూనియన్ అని ఉన్న పేర్లను గోరంట్ల ఆటో వర్కర్స్ యూనియన్, గోరంట్ల రిక్షా వర్కర్స్ యూనియన్ అని చెప్పి పెడుతున్నారు ఈ విధమైన సంఘటనలు నేను ఈ రాష్ట్రంలో ఎక్కడా చూడలేదు, దేశంలో ఎక్కడైనా ఉన్నాయేమో నాకు తెలియదు ఈయన పేరుమీద పెట్టాలనే కండిషన్ పెట్టి పెట్టించుకున్నాడు, చాలా సంతోషం ప్రజాస్వామ్య పద్ధతిలో కార్మికులను ఆకట్టుకుని యూనియన్లను పెట్టవచ్చు, వారి సమస్యలను తీర్చవచ్చు ఆయన చేతిలో పట్టుకుని చదివి వినిపించిన పాంప్లెట్ తమరు తెప్పించుకుని చూడండి పేరు, ఊరు లేనటువంటి పాంప్లెట్ ఉద్రిక్తలకు దారితీస్తుందా, లేదా? ఎవరైనా శాసనసభ్యులు దయచేసి చెప్పండి ఈ సభలోనే వారు చెబుతున్నారు ఏ పేరు, ఊరు లేదని చెబుతూ మరలా ఆయనే ఆ పాంప్లెంట్‌ను చదివి వినిపిస్తున్నారు ఇదెక్కడి ధర్మండీ? ఫలానా గంగాధరం తప్పు చేస్తున్నాడు, ఫలానా ఐ ఎన్.టి యు.సి తప్పు చేస్తుంది, ఫలానా రామ్మోహనరావు తప్పుచేస్తున్నాడని చెప్పి ఆయన పేరు వేసి, ఇట్లు నో అండ్ నో ప్రసాద్ అని వేస్తే అది ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన విధానం ఇట్లు, దగాపడిన ఒక కార్మిక సంఘం అంటే దొంగతనం అక్కడే తెలిసిపోతుంది కదా? మేము ఆ కార్మిక సంఘాలను అడ్డుపెట్టుకుని తప్పులు చేస్తుంటే డైరెక్టుగా .మా పేర్లు ఎందుకు ఉపయోగించలేదు? అసలు ఆ పాంప్లెట్‌లను మీరు ఎట్లా ఎంకరేజ్ చేస్తారు. ఎంకరేజ్ చేయటమే కాదు ఆ పాంప్లెట్ మీ రైటింగ్‌తో, మీ కవిత్వంతో మీరు సొంతగా తయారు చేసిన పాంప్లెట్ కాబట్టి ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రత్యక్షంగా ట్రేడ్ యూనియన

ఆర్గనైజేషన్స్ తరఫున ముందుకురాలేక. ఈ రకమైన అవినీతి విధానాలు పాంప్లెట్‌లో వేయటం, అక్కడ నలుగురు బట్టల వర్తకులు అంటే ఓనర్స్ సపోర్ట్‌తో మూడు వేలమంది కార్మికులు మా వైపున ఉంటే 60 మందిని ఈయన వైపుకు తీసుకెళ్ళి ఒక పాంప్లెట్ వేశారు అధ్యక్షా. మేము కార్మికులకు ద్రోహం చేసేవారమైతే మరలా ఎన్నికలో మేమెలా ఎలక్ట్ అవ్వగలిగాము? ఇంకొకటి ఇచ్చారు అధ్యక్షా, రూ.18 లక్షలు హార్లిక్స్ ఫ్యాక్టరి అగ్రిమెంట్‌లో, ఐ.ఎన్.టి.యు.సి. వారు కాజేశారని వారు చెప్పటం జరిగింది, అదేదో మేము కోర్టులో తేల్చుకుంటాము, అది వేరే విషయం. హార్లిక్స్ ఫ్యాక్టరీ విషయంలో మేము రూ.18 లక్షలు కాజేశామని ఆయన అన్న తరువాత జరిగిన ఎన్నికలో మేమే ఎలక్ట్ అయ్యాము. కార్మికులు మమ్మల్ని ఎలా ఎన్నుకోగలిగారు అధ్యక్షా? కార్మికులు ప్రతి చిన్న విషయం చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఆసియాలోనే అతి పెద్ద పేపర్ మిల్లులో, ఈనాడు రికగ్నిషన్ పొందాము. హార్లిక్స్‌లో, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వర్కర్స్ యూనియన్‌లో, కోస్టల్ పేపర్ మిల్స్‌లో, అన్ని యూనియన్స్‌లో, అనగా రాజమండ్రిలో 40 యూనియన్స్ ఉంటే ఆ 40 యూనియన్స్ మేము ఆర్గనైజ్ చేస్తున్నాము. మా
12 00 మ యూనియన్స్‌లో, 20 వేల మందికి సభ్యత్వం కూడా ఉంది. ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్స్‌లో కార్మికులు అడిగినటువంటి పనులు చేస్తేనే స్టాండ్ అవుతాం గాని గాలి వుంటే గెలవడం, గాలి లేకుంటే గెలవకపోయే పరిస్థితి ఉండదని మనవి చేస్తున్నాను. టి.ఎన్.టి.యు.సి.గా రిజిస్ట్రేషన్ చేయించి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు యూనియన్ పెట్టించారు, మొత్తం మిల్లునే ఎత్తేశారు. అదేవిధంగా గవర్నమెంట్ సా మిల్లులో ఒక యూనియన్ పెట్టించారు, గవర్నమెంట్ 'సా' మిల్లునే ఎత్తేశారు, అక్కడ వెయ్యిమంది రోడ్డుమీద పడ్డారు, యిక్కడ మూడు వందల మంది రోడ్డుమీద పడ్డారు. ఆయన మంత్రిగా ఉన్నపుడు మున్సిపల్ వాటర్‌వర్క్స్‌లోని తొమ్మండుగురును బయటకులాగి యూనియన్ పెడితే అది తొమ్మిది రోజులు కూడా ఉండలేదు. తర్వాత ఆ తొమ్మిది మంది మాదగ్గరకు వస్తే, దీనివెనుక ఫలానా సూపర్‌వైజర్స్, ఎ.ఇ.లున్నారని వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే వారు కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకుని పనిచేస్తున్నారు. ప్రతిక్షణం కూడా......

(తెలుగుదేశంపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అయ్యా, ఆయన సభ్యుడే, నేను కూడా సభ్యున్నే, అందరికీ యిక్కడ సమానమైన హక్కులుండాలని భావిస్తున్నాం, నేను మరో అయిదు నిమిషాల్లో పూర్తి చేస్తాను, మీరేమైనా చెప్పదలచుకుంటే నేను మాట్లాడిన తర్వాత చెప్పండి, నాకేమీ అభ్యంతరంలేదు. అధ్యక్షా, సబ్జెక్ట్‌లోకి వస్తున్నాను. ఈ కేసుకు సంబంధించి ఆరోజు రాత్రి పది గంటలకు జరిగిన యిన్సిడెంట్ గురించి మరొకసారి ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను.

శ్రీ డి. బుచ్చయ్యచౌదరి:— అధ్యక్షా, 304వ నిబంధన క్రింద 20వ తారీఖున జరిగిన సంఘటన గురించి చెబుతున్నాను, ఆయన చాలా లోతుగా వెళుతున్నారు,

చెప్పాలంటే నేను కూడా నాలుగు గంటలపాటు చెప్పగలను. ఏడ్వైతే అథర్వైజ్‌గా జీతాలు సెటిల్ మెంట్ అయిన తర్వాత ప్రతి కార్మికుని దగ్గర వసూలు చేసిన విషయంలో, హార్లిక్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం దగ్గర బలవంతంగా డబ్బులు వసూలు చేయడానికి వెళితే, దానిపై యిదే శాసనసభలో సి.పి.ఐ., సి.పి.ఎం., తెలుగుదేశం పార్టీలవాళ్ళం రెయిజ్ చేశాం, రూ.18 లక్షలు వసూలు చేస్తామని చెప్పినపుడు దాన్ని మేము ఆపిన సంగతిని మరచి పోతున్నాడు ఈ పెద్దమనిషి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:- మీకు ఓపిక ఉంటే ఎంక్వైరీ చేయండి, తెలుస్తుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- మీరు అదే దోపిడీ విధానంతో, యూనియన్ పేరుతో బట్టల కార్మికులను, ఆటో కార్మికులను దోపిడీ చేస్తున్నారు.

(అంతరాయం)

యూనియన్ మీద దాడి చేశారని అంటున్నారు, మీరు ఎన్నింటికి కంప్లెయింట్ యిచ్చారు, 10.40కి జరిగితే 12.30కు యూనియన్ ఆఫీసుమీద దాడి చేశారని కంప్లెయింట్ యిచ్చారు. అక్కడున్న ఇన్‌ఛార్జ్ డి.ఎస్.పి. ఏమంటున్నారంటే, ఈ సంఘటన మీకంటే మాకే ఎక్కువగా అవమానం. పోలీసు స్టేషన్లో, పోలీసుల సమక్షంలో ఒక వ్యక్తిపై దౌర్జన్యం చేయడం సరైన పద్ధతికాదు, యిది మీకంటే మాకే ఎక్కువగా అవమానం, ఈ సంఘటన మా డిపార్టుమెంటుకు ఒక మచ్చ అని రాజమండ్రి ఇన్‌ఛార్జ్ డి.ఎస్.పి. (మైల వరం డి.ఎస్.పి-గా ఉన్నారు) ఎ.ఎస్.ఎన్.రెడ్డి అనడం జరిగింది. యూనియన్ సంఘటనల గురించి చెప్పాలంటే చాలా జాతకాలు చెబుతాను, మేము గౌరవం యివ్వడానికే ప్రయత్నం చేస్తాం, అయితే ఆగౌరవాన్ని నిలబెట్టుకునే బాధ్యత మీమీద ఉంది. ఒక వ్యక్తిగా వెళ్ళి..

(అంతరాయం)

ఐ.ఎన్.టి.యు.సి. చేసే తప్పుల గురించి చెబితే, అది తప్పని చెప్పే హక్కు ఎవరిచ్చారు వీరికి? పోలీసులు చెప్పారా? ఇంకా చేసిన తప్పును సమర్థించుకుంటున్నారు ఈ పెద్ద మనిషి. అధ్యక్షా, ఎన్నో సంఘటనలు జరిగాయి, యిదివరలో పోలీసులపై దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి, కాంగ్రెస్ హయాంలో పదివేల కేసులు పెట్టారు.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:- ఈరోజు మీరు ఎనిమిది వందల కేసులను ఎత్తేశారు, దాని గురించి చెప్పండి.

Chairman:- My simple request is this. Do not prolong the issue. Make a short speech. You have to complete within two or three minutes.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:- అధ్యక్షా, ఆరోజు పది గంటలకు మేము కంప్లెయింట్ యివ్వాలని వెళ్ళాం, 12 గంటలకు యిచ్చామని వారు అంటున్నారు, యిది చాలా విచిత్రంగా ఉంది వారు కూడా వచ్చామని అంటున్నారు, 'ఈనాడు' పత్రిక చూస్తే అందులో క్లియర్‌గా ఉంటుంది. అందరం కంప్లెయింట్ యివ్వడానికి స్టేషన్‌కెళితే అక్కడ గంగాధర్, ప్రసాద్ అనే యిద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ జరిగినటువంటి విషయం వాస్తవమే. ప్రసాద్ గంగాధర్‌పై చేయి చేసుకోవడం, తర్వాత గంగాధర్ మద్దతుదార్లు ప్రసాద్‌పై చేయిచేసుకోవడం, ఈ రెండు సంఘటనలు అక్కడ జరిగాయి. ఈ రెండు సంఘటనలు జరుగుతున్నపుడు టుటౌన్, త్రిటౌన్ ఎస్.ఐ.లు యిద్దరు కూడా అక్కడకి వచ్చారు. చాలామంది పోలీసులుకూడా వచ్చారు. నిజంగా పోలీసుల చేతిలో ఉన్న తుపాకులను లాక్కొని మేము వాళ్ళను అవమానపరిస్తే, అంత పెద్ద బలగాలు ఉన్న పోలీసులు మమ్మల్లను వదులుతారా అధ్యక్షా? ఇతర జిల్లాల మాదిరిగా కాదు. తూర్పు గోదావరి జిల్లాలో చిన్న సంఘటనలు జరిగినా పోలీసులు చాలా పెద్దగా స్పందిస్తారు.

(అంతరాయం)

రాయలసీమలో జరిగిన గొడవలను కూడా మా అకౌంట్‌లో వేయాలని చూస్తున్నారు. మీరు వెనకాలవుండే యివన్నీ జరిపిస్తున్నారు. అధ్యక్షా, ఆ సంఘటన జరిగిన తర్వాత అక్కడి నుంచి వెంటనే మమ్మల్లను యింటికి వెళ్ళిపోమని పోలీసులు చెప్పారు. అప్పుడు నేను మాట్లాడుతూ, ఇది కాదండే, అతనికి దెబ్బలు తగిలాయి, హాస్పిటల్‌కు పంపించండి అని అంటే, వాళ్ళెవరూ పట్టించుకోకపోతే, నాజేబులో ఉన్న కర్చీఫ్‌ను తీసి, తడిపి అతని గాయాలను తుడిచి, వాళ్ళెవరూ అతని గురించి యింట్రెస్ట్ చూపించకపోతే అతన్ని నా కారులో హాస్పిటల్‌కు తీసుకెళ్ళడం జరిగింది. ఆ వ్యక్తి మీద వేళ్ళకు ఎంత అభిమానం ఉందో చెబుతున్నాను. అతన్ని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించి, కారు వచ్చేవరకు అక్కడే కూర్చున్నాను. పోలీసులు నాతో కబుర్లు చెప్పారు, జరిగిన సంఘటన యొక్క పూర్వాపరాలను తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు. పేరు, ఊరు లేకుండా పంచినటువంటి పాంప్లెట్స్‌మీద, ప్రింటింగ్‌కు సంబంధించి సెక్షన్స్ ప్రకారం...... ఆ యాక్ట్ క్లియర్‌గా ఉంది, దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పి పోలీసులు మమ్మల్లను యింటికి పంపించారు.

ధర్నా చేశారని అంటున్నారు, వందమంది కార్మికులు వచ్చిన మాట వాస్తవమే. మా ఆఫీసు మీద దౌర్జన్యం చేశారని, వాళ్ళను అరెస్ట్ చేయమని ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తే, పోలీసులు వారందరికీ నచ్చచెప్పి యింటికి పంపించడం జరిగింది. అయితే మరునాడు ఉదయం పది గంటలకు సి.ఐ.గారు ఫోన్ చేసి ఏమండీ, మిమ్మల్లను అరెస్ట్ చేస్తున్నాం, స్టేషన్‌కు రావాలి, బెయిలు తీసుకొని వెళుదురుగాని అని చెప్పారు. నేను చట్టాన్ని

గౌరవించి స్టేషన్‌కు వెళ్ళి, అయ్యా, రాత్రి ఆఫీసు మీద దాడి చేసిన వారిమీద ఏమి చర్యలు తీసుకున్నారని అడిగాను. ఇక్కడ జరిగిన సంఘటనకు నాకు ప్రత్యక్షంగా ప్రమేయం ఉన్నప్పటికీ, లేనప్పటికీ దానికి ఒక సమస్య చేసి, మీకు తలకాయనొప్పి తీసుకురాదలుచుకో లేదని చెప్పాను. అపుడు పోలీసులు నాకు వెంటనే బెయిల్ యిచ్చి పంపించారు. తర్వాత వాళ్ళందరూ ధర్నా చేశారు. అధ్యక్షా, విచిత్రమేమంటే, రాజమండ్రిలో రాస్తారోకోలు, ధర్నాలు అన్నీ కూడా అధికార పార్టీ వాళ్ళే చేస్తుంటారు. వాళ్ళ ప్రభుత్వ అసమర్థతను గుర్తు చేసే విధంగా చేస్తుంటారు. దీని గురించి ఒక పత్రికలో ఎడిటోరియల్ కూడా వచ్చింది. మేమైతే అపోజిషన్ పార్టీలో ఉన్నాం కాబట్టి అవన్నీ చేయడానికి అవకాశం ఉంటుంది. హోం మినిష్టర్‌గారిని ఎంక్వైరీ వేయమని చెప్పండి, తెలుస్తుంది. గతంలో ఎన్నోసార్లు చేశారు. నన్ను కొట్టేశారు మొర్రో అని ఆయన యిపుడే చెప్పారు. అంబేద్కర్ విగ్రహం వద్ద వాళ్ళ పార్టీకి చెందిన సభ్యుడు, మాజీ మున్సిపల్ మంత్రిగారైన సత్యనారాయణ, పరవాడ ఎమ్మెల్యేగారి సమక్షంలో, నన్ను కొట్టారని బాధపడితే ప్రజాస్వామ్యం నిలబడాలనే ఉద్దేశ్యంతో అందరమూ ఆయనకు మద్దతునిచ్చాం. డి.ఎం.హెచ్.ఎస్.స్కూల్‌లో జన్మభూమి కార్యక్రమంలో రెండు వర్గాలు కొట్టుకొని, జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వారిని వదలాలని నిరాహార దీక్ష చేస్తూ, రోడ్డుకు అడ్డంగా కూర్చున్నారు. ఈయన విద్యార్థులమీద కూడా చేయిచేసుకున్నారు. జనవరి మూడు నుంచి పదవ తారీఖువరకు జరిగిన జన్మభూమి కార్యక్రమంలో చిన్న వయసున్న ౧౮ ఏళ్ళ విద్యార్థినే, విద్యార్థులమీద, ఎ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థులను కాలర్‌పట్టుకొని స్వయంగా చేయిచేసుకుంటే పత్రికలన్నీ ఆ వార్తను వ్రాశాయి. సిటి కేబుల్ కేసెట్స్‌ను కూడా చూపిస్తాను, చూస్తే మీరు ఆశ్చర్యపోతారు, దానిమీద కూడా ఏవిధమైన చర్యలు తీసుకోలేదు. ఎ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థులను నడిరోడ్డుమీద కొట్టినటువంటి సంఘటనలు ౧౨-౧౦ఉన్నాయి. వారు చెబుతున్నది అన్ని పత్రికలలో వచ్చింది. వాటిమీద ఏమి చర్యలు

మ. తీసుకోలేదు. మరునాడు, మరల ధర్నా చేశాడు. మేము జన్మభూమిలో ఉంటే ధర్నా చేయడమేమిటని అంటున్నారు. ఎన్ని ధర్నాలో, ఎన్ని రాస్తారోకోలో చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంమీద కానీ, అక్కడ ఉన్న అధికారులమీద కాని, ఏ క్షణంలోను ఆయనకు నమ్మకంలేదు. రాజకీయాలలో నిలకడ లేదు. నేను పుట్టినప్పటి నుండి ఒకటే రాజకీయ పార్టీలో ఉన్నాను. దానినే నమ్ముకున్నాను. ఒకటే పార్టీలో ఉన్నాను. వేవ్‌కు వ్యతిరేకముగా నేను గెలిచాను. నేను మంచి పద్ధతిలో లేకుంటే గెలుస్తానా? ఆయన అలా గెలిచాడా? ఆయన ఓడిపోయిన సందర్భాలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రూ.౭౦౦ కోట్లు తిన్నాడని అన్నారు. వివరాలు అన్నీ పంపుతున్నాను. నిలకడ ఉండాలి. కావలసి వచ్చే, అండర్‌స్టాండింగ్ కుదిరో ఇప్పుడు ప్రక్కన కూర్చో పెట్టుకున్నారు. వాతావరణం చూసి రకరకాలుగా దూరే అలవాటు ఆయనకు ఉంది. ఆయన క్యారెక్టర్ గురించి చెబుతున్నాను. ఆయనకు నిలకడ ఎక్కడ ఉంది? ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే పదమూడు వేల ఓట్లు కంటె ఎక్కువ రాలేదు. ఎంక్వైరీ జరిపించమని రెక్వెస్ట్

చేస్తున్నాను. మేము ఇద్దరము ఏమేమి తప్పులు చేశామో, అధికారం ఎంత ఉందో, డబ్బు ఎంత ఉందో విచారణకు ఒప్పుకోండి. మీరు ప్రభుత్వములో ఉన్నారు కాబట్టి ఉన్నత స్థాయి దర్యాప్తును నియమించుకోగలిగినట్లయితే, ఆయనకు వెయ్యి నమస్కారాలు....

ఛైర్మన్:– ప్లీజ్ క్లోజ్ ఇట్.

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:– 304 ఎందుకు పెట్టారో తెలియాలి కదా.

ఛైర్మన్:– మీ గురించి చెప్పాలి కాని రాజమండ్రి హిస్టరీ అంతా చెబితే ఎలాగండి?

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:– 304 పెట్టి.....

ఛైర్మన్.– మీరు చాలా సేపు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.....

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:– అవతల వారి మీద యాక్షన్ తీసుకోలేదు....

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:– 304లో అయన పైన విపరీతమైన అలిగేషన్స్ పెట్టిన తరువాత వాటికి జవాబు ఇవ్వవలసిన అవసరం ఉంది. మధ్యలో చెప్పింది చాలు. అని సభ అధ్యక్షులు మీరే కంక్లూజన్‌కు వస్తే ఎలా?

ఛైర్మన్.– ఆయన మీద ఎలిగేషన్ వచ్చింది. దానిని వదిలి రాజమండ్రి హిస్టరీ చెబితే ఎలా?

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:– నేను వాళ్లకు ఒక్కటే రెక్వెస్ట్ చేస్తున్నాను. ఏ ఉద్దేశ్యముతో ఆరోపణలు చేశారో, ప్రభుత్వం ఏమి చర్య తీసుకుందో కూడా తమ ద్వారా వినదలచుకున్నాను. ఐ.ఎన్.టి.యు.సి. ఆఫీసు మీద దాడి చేసిన వారిని ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు? ఒక్కరి మీద కూడ చర్య తీసుకోలేదు.. రామమూర్తి నాయుడుగారి విషయంలో సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు చెప్పినట్లు ఇన్‌వెస్టిగేషన్, ఇన్‌వెస్టి గేషన్‌లో ఉందని అంటున్నారు.......

(అంతరాయం)

సభలో ఉండటానికి ఆయన శాసనసభ్యుడు కాదు. ప్రజలు సభలోకి వెళ్లవద్దు అన్నారు. ఆయన సభలో లేరు. అతనికి అర్హత లేదు. అందుకుని అరుణ కుమారిగారిని గెలిపించారు...

(అంతరాయం)

రాజమండ్రిలోకాని, కడియంలో కాని.... మేకు ఇద్దరం రాజీనామా పేపర్స్ సబ్‌మిట్ చేస్తాము. ఇద్దరం కాంటెస్ట్ చేస్తాము. రెండు నియోజకవర్గాలలో ఎక్కడైనా ఛాలెంజ్ చేస్తున్నాను. ఓపెన్‌గా చెబుతున్నాను. మీరు స్టాండ్ అవ్వండి. *** ....

(అంతరాయం)

Chairman:- The challenge is unparliamentary and hence it does not go on record. It is expunged. Challenges do not go on record.

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:- నేను గెలుస్తాను. వాజ్‌పేయిగారు మొట్టమొదట అక్కడ మీటింగు పెట్టడంవల్ల, బి.జె.పి. వాళ్లవల్ల ఆయన గెలిచాడు. నన్ను కంటెస్ట్ చేయనివ్వండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- 304లో స్కోప్ ఏమిటి? కొంచెం తెలుసుకోవాలను కుంటున్నాను. ఏదైతే నేరం జరిగిందని వచ్చిందో, దాన్ని ఇక్కడ చెప్పాము. దానిమీద హోమ్ మినిస్టరుగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత వారు ఆరోపణకు గురి అయ్యారో...

(అంతరాయం)

ఆయన చాలా ఉపన్యాసాలు చెబుతున్నారు. స్కోప్ ఏమిటి? అలా చెప్పాలంటే రెండు, మూడు గంటలు అనర్గళంగా చెప్పవచ్చు. ఇందాక ఛాలెంజ్ చేశారు. జిల్లాలో హయ్యెస్ట్ 23 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాను. ఆయన అత్యేసరు 800 ఓట్లతో గెలిచారు. కన్ను లొట్టపోయి గెలిచాడు. రౌడీయిజమ్ కాదు. ఈ రౌడీయిజమ్‌వల్ల ప్రజలు గుణపాఠం చెప్పారు. చచ్చి చెడి బయటపడి, దొంగ ఓట్లు వేయించుకోవడంవల్ల గెలిచాడు....

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:- అధ్యక్షా....

ఛైర్మన్:- మీది కంప్లీట్ అయిపోయింది. యు హావ్ టేకెన్ వెరీ లాంగ్ టైమ్.

*** Expunged as ordered by the Chair.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆయనను పూర్తి చేయనివ్వండి. నో అంటే ఎలా?

ఛైర్మన్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్, యు హావ్ టేకెన్ వెరీ లాంగ్ టైమ్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మీరు కూడా మా రెస్క్యూకు రాకపోతే కష్టమండి. ఒక శాసనసభ్యుడు ఇంకొక శాసనసభ్యుడి మీద ఎలిగేషన్ చేసారు. అతనికి అవకాశం ఇవ్వాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వెల్లంకి ప్రసాద్ అనే వ్యక్తి.....

(అంతరాయం)

12.20 మ. శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు:- మమ్మలను అభినందించాలి, డిపార్ట్‌మెంట్‌వారు పిలవగానే పోయాం.....

ఛైర్మన్:- క్లారిఫికేషన్‌లో మాట్లాడండి.....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇప్పుడే అభినందిస్తాను, ఐదు నిమిషాలు ఆగండి, చాలా అరిచారు కదా? మీరు చాలా విషయాలు చెప్పారు కదా? లెట్ మి ఆన్సర్, అసలు ఫ్యాక్ట్స్ ఏమీ తెలియకుండా.....

(అంతరాయం)

అధ్యక్షా, ఐ.ఎన్.టి.యు.సి.కి గంగాధరరావు అనే వ్యక్తి నాయకత్వం వహిస్తున్నారు. ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్స్ అక్కడ విభజించబడి ప్రసాద్ అనే వ్యక్తి ఇంకో డివిజన్‌ను ప్రారంభించి 20.3.2000 తారీఖున రాత్రి సుమారు గం.10.30కు దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి కొన్ని కరపత్రాలు పంపిణీ చేస్తుండగా గంగాధరరావు మద్దతు దారులు ఆయనను కొట్టారు. ఈ సంఘటనపై వెల్లంకి ప్రసాద్ అనే వ్యక్తి దుర్గా ప్రసాద్, ఇతరులను తీసుకువెళ్ళి రాజమండ్రి 3వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కంప్లెయింట్ ఇవ్వడానికి వెళ్ళారు. వారు కంప్లెయింట్ ఇస్తుండగా శాసనసభ్యుడు రాంమోహన్‌రావుగారు తమ అనుచరులతోపాటు పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించి ఆ పోలీస్ స్టేషన్‌లో నైట్ డ్యూటీ సిబ్బంది చెపుతున్నా వినకుండా ప్రసాద్‌ను తీసుకువెళ్ళి వారు కొట్టారని కూడా మీకు తెలియ జేస్తున్నాను.....

(అంతరాయం)

వారు ఇచ్చిన ఫిర్యాదుకు అనుగుణంగా రాంమోహన్‌రావుగారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఐ.పి.సి. 147, 353, 324 సెక్షన్ల క్రింద 82వ నెంబరు కేసుగా నమోదు చేసారు. గాయపడిన వెల్లంకి ప్రసాద్‌ను చికిత్సకోసం రాజమండ్రిలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపడం జరిగింది. 21.3.2000న ఉదయం 10.00 గం.లకు శాసనసభ్యుడు రాంమోహన్‌రావుగారు రాజమండ్రి 3-టౌన్ పోలీసు స్టేషన్‌లో సరెండరైతే అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేసారు. అదేవిధంగా మిగిలిన నలుగురు నిందితులను జుడిషియల్ కస్టడీకి రిమ్యాండ్ చేయడమైంది. అటుపిమ్మట రాజమండ్రిలోని 3వ ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులకు బెయిలు మంజూరు చేసారని మీకు తెలియ జేస్తున్నాను.

అధ్యక్షా, ఆరోజు జరిగిన సంఘటన-పాంప్లెట్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తుంటే వారిని కొట్టడం, వారు ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్ళడం జరిగింది. అయితే ఎవరైనాసరే ఒక వ్యక్తి - అతను ఎలాంటివాడు అనేది అప్రస్తుతం - అతను తనను ఫలానా వారు కొట్టారని ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషనుకు వెళ్ళారు. అయితే పోలీస్ స్టేషనుకు వెళ్ళిన వ్యక్తిని గౌరవ శాసనసభ్యుడు ఈ రకంగా చేసాడు తాను ఏదైనా చెప్పదలచుకొంటే ఫోన్‌లోనైనా చెప్పవచ్చు, లేకుంటే స్టేషన్‌కు వెళ్ళినప్పుడు మాట్లాడవచ్చు కాని అలా కాకుండా ఏకంగా పోలీసు స్టేషన్‌లోనే ఆ వ్యక్తిని పట్టుకొని కొట్టడం ఎంతవరకు సమంజసమో ఒకసారి గౌరవ శాసనసభ్యులందరూ ఆలోచన చేయాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను ....

(అంతరాయం)

(అధికార పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు:- పోలీస్ స్టేషన్‌లో కానేకాదు సంఘటన, పోలీసు స్టేషన్ బయట, బయట జరిగిన సంఘటన. మేరు ఎవరూ రకి ంచకుంటే నేను....

శ్రీ టి దేవేందర్‌గౌడ్:- వారు చెప్పారు, ఏదో నోరు వున్నదని అరవడం కాదు, ఏదో అతను దెబ్బతిన్నాడు, నేను నా కర్చీఫ్ ఇచ్చివేసాను, అతనిని తుడిచినాను..... వాళ్ళను కొట్టడం, పైగా తుడిచి అదేదో మీరు ఫేవర్ చేసినట్లుగా మీ కార్లో తీసుకువెళ్ళి ఏదో హాస్పటల్‌లో వేసినట్లుగా - ఇది మీరు చేసిన మన కార్యమా? అసలు ఎందుకు కొట్టారండి? How can you beat him like that? You are a responsible M.L.A. How can you beat like that?

Sri Asaduddin Owaisi:- Point of Order, Sir.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు:- మీకు ఎవరు ఇచ్చారు అధికారం, కేసు కోర్టులో ఉంది....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఆ విధంగా వాళ్ళు చెప్పడం - Yes, it is very clearly mentioned.... మీరు తీసుకువెళ్ళి పోలీసు స్టేషన్‌లో చితకబాది, అతన్ని కొట్టి పైగా అతనికి మేము ఏదో ఫేవర్ చేస్తున్నామని అన్నట్లు మాట్లాడితే అది ఎంతవరకు సమంజసం? హౌ కెన్ యు డు లైక్ దట్? పైగా నాకు ఏమీ ఎరుకలేదని మాట్లాడతారా? మీరు అతనిని కొట్టారు. అతన్ని కొట్టి నాకు ఏమీ తెలియదంటే ఏమిటి? పైగా ఇతరులు ఏదో పొరపాటు చేసినట్లు మాట్లాడుతున్నారు ఇక్కడ.

Dr. Y.S. Rajasekhara Reddy:- Sir, I am on a point of order.

Sri Asaduddin Owaisi:- It is for the Court to hold whether the person is innocent or guilty. Is he a Court of law? His remarks should be expunged from the records. He is not a Court of law. How can he say that you cannot beat like that? Kindly expunge his remarks.

Chairman:- What you have raised is not a point of order.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి:- ఐ యామ్ ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్...... ప్రపంచంలో ఎక్కడైనా ఏ చట్టంలో అయినా ఎవరు తప్పు చేసారు, చేయలేదు అనేది నిర్ణయించవలసింది న్యాయస్థానాలు. Our Home Minister is literally threatening the member. The way he is threatening him is not proper. He is saying- నువ్వు తప్పు చేసావు అంటున్నాడు. ఎవరండీ ఇది మాట్లాడేది? How can the Minister say this? తప్పు చేసాడో లేదో చెప్పడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. హోం మినిస్టరుగా ఉంటూ ఈ శాసనసభలో మరొక శాసన సభ్యుడిని నువ్వు తప్పు చేసావు అంటున్నాడు, బెదిరిస్తున్నాడు, హరాస్ చేస్తున్నాడు, త్రెటెన్ చేస్తున్నాడు. ఇది ఎక్కడా లేదండీ- Whatever the Home Minister spoke will have to be positively expunged. That cannot go on record. It cannot become part of the House proceedings at all. హౌజ్ యొక్క హుందాతనాన్ని కాపాడాలి. హౌజ్‌లో మెంబర్స్ యొక్క హక్కులను ఖచ్చితంగా కాపాడవలసిన అవసరం ఛైర్‌కు ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను......

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు:- హోం మినిస్టరునుంచి నాకు రక్షణ కావాలి, నన్ను బెదిరిస్తున్నాడు.....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నేను రూల్ 304 క్రింద ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో జరిగిన సంఘటన ఏవిధంగా జరిగింది అనేది గౌరవ సభ్యులకు క్లియర్‌కట్‌గా చెప్పాను.

వారు ఆ విధమైన పొరపాటు చేసినట్లు కేసు నమోదు చేసారు, ఆ విషయాలు చెప్పాను. అయితే ఆయన ఒక ప్రస్తావన తీసుకువచ్చి నేను పోలీస్ స్టేషన్‌లో కొట్టలేదు, పోలీసు స్టేషన్ బయట జరిగింది ఆ సంఘటన అని ఆ విధంగా.....

(అంతరాయం)

యూ గో త్రూ ది రికార్డ్స్.....

శ్రీ జక్కంపూడి రాంమోహన్‌రావు:- సంఘటన బయట జరిగింది, గాయాలు తగిలితే తుడిచాను....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- స్పీకర్‌గారిని రికార్డ్స్ చూడమనండి... నేనేదో గుడ్డ తీసుకువచ్చి అతనికి గాయాలు తగిలితే తుడిచాను అన్నారు .....

(అంతరాయం)

మీరు రికార్డు చూడండి, ఆయన ఇక్కడ ఒప్పుకొన్నారు, కాకపోతే పోలీస్ స్టేషన్‌లో కొట్టలేదు, నేను బయట కొట్టాను అన్నట్లు చెపుతున్నాడు అతను.....

(అంతరాయం)

అతను క్లియర్‌గా మాట్లాడుతున్నాడు, పోలీసు స్టేషన్‌లో జరగలేదని.....

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి:- రికార్డ్స్ వెరిఫై చేయండి, హోం మినిస్టరుగారు అంటున్నారు - జక్కంపూడి రాంమోహన్‌రావుగారు ఫలానా మనిషిని స్టేషన్ బయట కొట్టామని అన్నారని అన్నారు, ఓ.కె. స్పీకర్‌గారికి నేను మనవిచేస్తున్నాను, గౌరవ సభ్యుడు చెప్పని మాటలను తాము చెప్పినట్లు వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు ఆయన.....

(అంతరాయం)

ఆ విధంగా అన్నాడా? లేక సంఘటన బయట జరిగింది, సంఘటన స్టేషన్‌లోపల జరగ లేదు, సంఘటన బయట జరిగిన విషయం నాకు తెలుసు, నేను పోయి ఫలానా విధంగా ఆయనను తుడిచి కారులో పంపించాను అన్నారు, ఇవన్నీ రికార్డ్స్‌లో ఉన్నాయి, దయచేసి హౌజ్‌ను ఎడ్రస్ చేయండి, హోం మినిస్టరుగారు హౌజ్‌ను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నంచేస్తే హౌజ్‌కు క్షమాపణ చెప్పాలి. అంతవరకు హౌజ్ రన్ కాదు. మన కళ్లముందే ఇంత అన్యాయంగా తప్పుదోవ పట్టించడానికి హోం మినిస్టరుగారు ప్రయత్నం చేస్తే - We all cannot be party to it. Democracy cannot pardon us. సభ్య సమాజం మనను క్షమించదని మనవిచేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

12.30 మ.

Chairman:- Ram Mohan Rao Garu has clearly told the House that some incident happened wherein something was done by him.

(Interruptions)

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- హౌస్ ఎడ్జర్న్ చేయండి? రికార్డ్సు వెరిఫై చేద్దాము. We will verify the records.

(ఇంటరప్షన్స్)

Sri T. Devender Goud:- Sir, I stand by my word. నేను చెప్ప దలచుకుంది ఏమిటంటే, ఆ రోజు సంఘటన చాలా తీవ్రంగా జరిగింది. 24వ తారీఖున జరిగిన సంఘటనలో గౌరవసభ్యులు శ్రీరామ్‌మోహన్‌రావుగారు తన అనుచరులతో పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, పోలీసు స్టేషన్లో వున్న ప్రసాద్‌ను కొట్టారని చెప్పి అక్కడ వున్న ప్రసాద్ ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదు నోట చేసుకున్నాము. కేసు పెట్టాము. తరువాత రోజు అతను వచ్చి - పోలీసు స్టేషన్‌కు వచ్చి, సరెండర్ అయ్యారు - అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చారు. This is the fact. That is what has happened. This is what I am repeating again. అక్కడ జరిగిన సంఘటన గురించి చాలా స్పష్టంగా నేను రికార్డుగా ఇచ్చాను. నేను మళ్ళీ చెపుతున్నాను. దానికి మీరు చెప్పవలసిందిలేదు. మీకు క్లియర్‌గా నాయొక్క ఇన్‌ఫర్‌మేషన్‌ను చెప్పదలచుకున్నాను. అప్పుడు చెప్పాను - ఇప్పుడు చెపుతున్నాను. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యులు పోలీసు స్టేషన్‌కు వెళ్ళి, యీ విధంగా చేయడం, ప్రవర్తిస్తున్నారనే దానిపై చాలా స్పష్టంగా చెప్పాను. కేసు వుంది. ఈ కేసే కాకుండా ఇంకా 40 కేసులు ఇతనిపై వున్నాయి. What are you talking about him? Forty cases are there.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- మంత్రిగారు తనకున్న ఇన్‌ఫర్‌మేషన్ చెప్పారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇంకా చాలా వుంది - రికార్డు అంతా.

శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి:- హోం మినిష్టరుగారు ఆయన దగ్గర వున్న ఇన్‌ఫర్ మేషన్ సభముందు పెట్టాలి. అభ్యంతరంలేదు. దాని ప్రకారం ఫలానా విధంగా ఇన్‌ఫర్‌మేషన్ వుంది, ఆ మేరకు కేసు బుక్ చేశాము; ఆ మేరకు మరుసటిరోజు వచ్చి రామ్‌మోహనరావు గారు బెయిల్ కూడా తీసుకున్నారనే విషయం చెపుతున్నారు అధ్యక్షా. ఆయన చెప్పడం లేదుగాని, లేకపోతే, రామ్‌మోహనరావుగారు చెప్పడంలోగాని అర్థం అవుతోంది ఏమిటంటే, ఇద్దరు కూడా కంప్లేంట్ ఇవ్వడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు - ఓ.కె. కేసు అక్కడికి వెళ్ళిన తరువాత ఫలానా మనిషిని బయటకు తీసుకెళ్ళారు. ఏదో సంఘటన జరిగిందనే విషయం రామ్‌మోహనరావుగారు చెప్పారు. కాని హోం మినిష్టరుగారు అంటున్నారు....

(ఇంటరప్షన్స్)

జక్కంపూడి రామ్‌మోహనరావుగారు స్టేషన్‌కు ఫలానా విధంగా మనుష్యులను తీసుకెళ్ళి, కొట్టడం న్యాయమేనాయని ఆయన ప్రశ్నిస్తున్నాడు. ఇది ఏమిటి? అది, ఆయన చట్ట ప్రకారం ప్రాసిక్యూషన్ చేసుకోమనండి? ఫలానా మనిషి పెట్టిన కేసు మేరకు తప్పు చేశాడని లేదు అనే విషయాన్ని ధృవీకరించడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. వారు పెట్టిన కేసే, మేమే న్యాయస్థానము, మేమే ప్రాసిక్యూషన్, మేమే ఉరి తీయాలి అనడం చాలా తప్పు. ప్రభుత్వం పెట్టిన కేసులను చాలా చూశాము. చాలా చోట్ల చాలా తప్పుడు కేసులు అవుతున్నాయి. ఇది నూటికి నూటాయాభై పాళ్ళ రామ్‌మోహన్‌రావుగారిది తప్పుడు కేసు. ఆయనగారు అంతకు ముందు హోం మినిష్టరుగారు చెప్పిన మేరకే, మరుసటిరోజు, రామ్ మోహనరావుగారిని పిలిపించి బెయిలు తీసుకోమనడం జరిగింది. అంతకు ముందు రామ్ మోహనరావుగారు పోలీసుస్టేషన్‌లో ఉన్నప్పుడు – పోలీసుల సమక్షంలో, స్వయంగా జరిగి వుంటే, అప్పుడే పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదు? పోలీసులు నిద్రపోతున్నారా? వారు చేయవలసిన విధులు తెలియవా? నిజంగా ఇది పోలీసుల ముందు జరుగలేదు. పోలీసులకు పూర్తిగా తెలుసు. కాని తెలుగుదేశం పార్టీ తప్పుతోవ పట్టిస్తున్నది. ఒత్తిడి చేసి రామ్‌మోహనరావుపై పూర్తిగా తప్పుడు కేసు రిజిష్టరు చేశారు. కాబట్టి మళ్ళీ మరుసటి రోజు రమ్మని – తప్పో ఒప్పో మాకు ఉన్న ఒత్తిడివల్ల రిజిష్టరు చేయాల్సి వచ్చిందని పోలీసు స్టేషన్‌కు వచ్చి బెయిల్ తీసుకుని పొండని చెప్పితే – ఏది ఏమైనా తప్పని సరిగా, చట్టాన్ని గౌరవించవలసివుందని, కాబట్టి, రామ్‌మోహనరావుగారు ఆ విధంగా మరుసటిరోజు పోలీసు స్టేషన్‌లో బెయిల్ తీసుకున్నారు. పోలీసు ఆఫీసరు ముందు జరిగితే వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదు. పోలీసులు నిద్రపోతున్నారా? చేతగాని వ్యవహారమా ఇది? చేతకాకుంటే, రాష్ట్రప్రభుత్వం వున్నన్నది ఎందుకు – చెప్పాలి?

ఛైర్మన్:– హోం మినిష్టరుగారు ఆయనను కల్‌ప్రిట్‌గా చేసి మాట్లాడారని – అలాగే, మీరు కూడా అది తప్పుడు కేసుగా బనాయించారని చెప్పారు.

శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– అది తీసివేయండి? .... ఇది తీసివేయండి? ....

శ్రీ ఇ. దయాకర్‌రెడ్డి (వరదన్నపేట):– రామ్‌మోహన్‌రావుగారు చాలా మంచివారని శ్రీ రాజశేఖరరెడ్డిగారు, వారు, సర్టిఫికెట్ ఇచ్చారు. చాలా సంతోషం కూడా. ఒక గౌరవ శాసనసభ్యుడిపై కేసులు పెట్టాలని, ఇరికించాలని, శాసనసభ్యులకు ఎవరికీ వుండదు. మీరు ఆయన చరిత్ర చూడండి – 40 కేసులు ఉన్నాయి ఇప్పటివరకు. కాంగ్రెసు పరిపాలనలో 20 – 30 కేసులు ఉన్నాయి. అటువంటి వ్యక్తి నీతులు చెప్పుతారా? 40 కేసుల్లో కాంగ్రెసు వారు ఇరికించారు. తెలుగుదేశంపార్టీ ఇరికించలేదు. ఆయన రౌడి షీటరు. అతను నీతులు చెపుతున్నారంటె – అధ్యక్షా, హోం మినిష్టరుగారు మాట్లాడుతుంటె, ఎవరు మాట్లాడుతున్నది అందరు సభ్యులు చూస్తున్నారు. మధ్యలో లేచి, నేను పోలీసుస్టేషన్‌లో కాదు కొట్టింది, బయట కొట్టాను అని ఆయన సమాధానం చెప్పుతున్నారు. సభలో అందరూ విన్నారు. అటువంటి వ్యక్తిని – మళ్ళీ శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు సమర్థిస్తున్నారంటె, ఎంతవరకు సమంజసమో అర్థం చేసుకోవాలి.

శ్రీమతి కొండా సురేఖ:- దయాకర్‌గారు సంతోషంలేదు అంటున్నారు. ఒక మహిళ మీద - నేను ఎం.పి.పి. సభ్యురాలుగా వున్నప్పుడు నాపై -తప్పుడుకేసులు పెట్టి నన్ను లాకప్‌లో పెట్టించారు. ఒక కేసులో అతను రెండు సంవత్సరాలుగా ఎ.1గా వున్నా కూడా అతన్ని పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదు?

12.40 మ శ్రీ ఇ. దయాకరరావు:- ఆయన తప్పు చేసినట్లు దాదాపుగా చెబుతున్నారు.

ఛైర్మన్:- అర్గ్యుమెంట్స్, కౌంటర్ అర్గ్యుమెంట్స్ ఉంటాయి. హోం మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. దయాకరరావు:- వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే నేను కూర్చున్నాను. హోం మంత్రిగారు మాట్లాడేటప్పుడు మధ్యలో జక్కంపూడి రాంమోహనరావుగారు మాట్లాడి నప్పుడు అందరూ విన్నారు. అతనిమీద 40 కేసులు ఉన్నాయి. వాస్తవం అవునా, కాదా? హోం మంత్రిగారు చెప్పాలి. ఆయన మీద రౌడీ షీట్ కూడా ఓపెన్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే. వాస్తవం కాదా చెప్పాలి. అమాయకులను ఒక శాసనసభ్యుడు.......

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్:- సర్.......

శ్రీ ఇ. దయాకరరావు:- కాంగ్రెస్ పార్టీవారు అతడిని సమర్థిస్తే, ఏ విధంగా న్యాయం జరుగుతుంది అనేది మనం ఒకసారి ఆలోచించాలి. నేను హోం మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. దీనిమీద న్యాయం చెయ్యాలి. అమాయకులు తన్నులు తిన్నారు. సరైన న్యాయం చెయ్యాలి. శాసనసభ్యులు అయినా సరే ఎవరయినా సరే తప్పు చేస్తే యాక్షన్ తీసుకోవాలి.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ఛైర్మన్:- నాగేందర్ గారూ, పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పండి.

శ్రీ డి. నాగేందర్:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అనలేదు. నాకు అవకాశం ఇవ్వమన్నాను. తరువాతే ఇవ్వండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- రూల్ 280-1 క్రింద "Refer to any matter of fact on which a judicial decision is pending." ఇప్పుడు ఈ 304 అంశానికి సంబంధించి కేసు ఏదో బుక్ చేశారు స్టేషన్‌లో. చేసిన తరువాత జక్కంపూడి రాంమోహనరావుగారిని అరెస్టు చేసి, బెయిల్ ఇచ్చారు. అది జ్యుడిషియల్ మేటర్. సబ్ జ్యుడిస్. దానిని పట్టుకుని శాసనసభలో ఉతికి ఆరేస్తున్నారు. హోం మంత్రిగారు

రాష్ట్రానికంతా హోం మంత్రిగారు. తెలుగుదేశం శాసనసభ్యులకు, వారి కార్యకర్తలకే కాదు. కాంగ్రెస్ పార్టీ కానీ, సి.పి.ఎం. కానీ, బి.జె.పి. కానీ, అన్ని పార్టీలకూ, ప్రజలందరికీ వారు హోం మంత్రి. అటువంటి మంత్రి చట్టపరిధిని దాటి మాట్లాడారు. నేను విన్నాను. అందరూ విన్నారు. బయట ఎక్కడో ఒక చోట ఏదో సంఘటన జరిగింది, అది ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగింది. ఎక్కడా కూడా ఆయన తాను చేసినట్లు చెప్పలేదు. తాను వెళ్ళి విడిపించాను అన్నారు. రికార్డ్స్ పరిశీలించండి. హోం మంత్రిగారు 'ఐ స్టాండ్ బై దట్' అన్నారు. ఆయన అనని మాటను హోం మంత్రిగారు ఆయన నోటిలో పెట్టి, ట్విస్ట్ చెయ్యడం, రికార్డులో ఉండడం భావ్యం కాదు. దయచేసి సభను అడ్జర్న్ చెయ్యండి. రికార్డ్సును పరిశీలించండి. It is a quasi-judicial matter. The House has no right to discuss about the matter. He said...... ఎవరో ఇద్దరు బయట కొట్లాడుకుంటుంటే వెళ్ళి వారిని విడిపించినట్లు ఉంది. So, please adjourn the House, verify the records and then give a ruling.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తూ, 281 రూల్ చెప్పారు. ఆయన ఎక్స్‌పీరియెన్స్‌డ్ లెజిస్లేటర్. దానికీ, సబ్జెక్ట్‌కూ సంబంధం వుందా? రూలింగ్ ఇవ్వండి. ఆయన చెప్పింది రూల్ కాదు. రిలేషన్‌షిప్ లేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నేను 280 రూల్‌లో (1) ప్రొవిజన్ చెప్పాను. 281 కాదు. ఇంకా నా చేతిలోనే కాగితాలు ఉన్నాయి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- మైసూరారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశారు. సబ్జెక్ట్‌కి సంబంధం లేకుండా ఇస్తున్నారు. ఇది 304 క్రింద అంశం.

(ఇంటరప్షన్స్)

304 రూల్ క్రింద రీసెంట్‌గా జరిగిన సంఘటన మీద నోటీస్ ఇచ్చినవారు చెప్పిన మీదట మంత్రిగారు చెప్పాలి. ఆరోపణకు గురి అయిన వారు స్పష్టంగా చెప్పడానికి స్కోప్ ఉంది. దానిని డీవియేట్ చేసి ప్రతిపక్ష నాయకులు, మైసూరారెడ్డిగారు వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషన్ ముందు మంచి కొట్టుకుంటూ వస్తే, సంబంధంలేదు అంటే ఎట్లా? రాజశేఖరరెడ్డిగారు ఈ కేసును తప్పుదోవ పట్టించడానికి, తన అనుయాయులను కాపాడడం కోసం, దుర్మార్గాన్ని పెట్టి పోషించడంకోసం చెయ్యడం న్యాయం కాదు. దయచేసి తగిన చర్య తీసుకోవాలి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మాకు మాట్లాడే హక్కు లేదా? మీరు చెప్పండి హక్కు లేదని. కూర్చుంటాము.

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, it is not a subjudice matter, and can be discussed. A case has been filed in the police station. FIR has been registered. The Hon'ble Member went to the police station and got a bail. So far no charge-sheet has been filed in the court. Then how it can be subjudice? It can be discussed. If not, what the House is meant for? I think my Hon'ble colleague would also agree with me. The matter cannot be a subjudice one and can be discussed. డిస్కషన్ జరిగేటప్పుడు పోలీస్ స్టేషన్ ముందు కొట్టడం జరిగిందని అంటే 'అక్కడ కాదు' అన్నారు. దాని అర్థం ఏమిటో చెప్పాలి. The whole House has heard it. Records also can be verified. But first, let the Home Minister complete his reply. We are not supposed to drag on this issue.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిష్టర్ చేశారు. చేసిన తరువాత నిందితులు కొందరిని మేజిస్ట్రేటు వద్దకు పంపారు. పోలీస్ స్టేషన్ నుంచి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు. అక్కడ బెయిల్ ఇచ్చారు. రిమాండ్ రిపోర్టు పంపుతారు కోర్టుకు. లేకపోతే ఏ కేసు ఉందని పంపుతారు మేజిస్ట్రేటు వద్దకు? రిమండ్‌కు పంపిన తరువాత సబ్‌జుడిస్ కాకుండా ఎట్లా పోతుంది? Yes, it is a subjudice matter. The House has no right to discuss the merits and demerits of the case.

12.50 మ. ఈ శాసనసభకు హక్కు లేదు. కావాలంటే ఏ శాసన కోవిదుడి దగ్గరకో లేక ఇంకెవరి దగ్గరకైనా వెళ్లి మాట్లాడమనండి. నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఇప్పుడు మైసూరారెడ్డిగారు చెప్పినట్లు అసెంబ్లీ కెన్ డిస్కస్ ఎబౌట్ ది ఫ్యాక్చువల్ సిట్యుయేషన్. అక్కడ నుంచి వచ్చిన రిపోర్టు గురించి, ఆ రిపోర్టులో ఏమి వచ్చింది అన్నది చదివి వినిపించవచ్చు. అంతేకాని మీరు తప్పు చేశారు, ఇది న్యాయం, ఇది పద్ధతి అని హోం మినిస్టర్‌గారు అనడం.......

(అంతరాయం)

మీరు కావాలంటే రికార్డులు చూడండి. ఆ పద్ధతిలో హోం మినిస్టర్‌గారు మాట్లాడడం, మీరు తప్పు చేశారు అన్నట్లు జడ్జిమెంట్ ఇవ్వడం ఇంతకంటే అన్యాయం అయిన విషయం మరొకటి లేదు. ఇంతకంటే పనికి మాలిన విషయం మరొకటిలేదు. దయచేసి చెబుతున్నాను.

ఆ పర్టిక్యులర్ యాస్పెక్ట్ – దట్ కెనాట్ బి డిస్కస్డ్. మీరు అక్కడ నుంచి వచ్చిన రిపోర్టు చదివి వినిపించండి. ఆ మేరకు డిస్కస్ చేయండి. ఆ పర్టిక్యులర్ మ్యాటర్ చదివి వినిపించండి.

శ్రీ వై. రామకృష్ణుడు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రూల్ 280 (1) కోట్ చేశారు. దానిలో చాలా స్పెసిఫిక్‌గా ఉంది. "A Member while speaking shall not refer to any matter on which a judicial decision is pending".

He is referring to a judicial matter. But here..........

అధ్యక్షా, ఇక్కడ ప్రెజెంట్ కేసులో ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఆ ఇన్సిడెంట్‌లో గౌరవ సభ్యులు ఇన్వాల్వ్ అయ్యారని – ఆ గౌరవ సభ్యులకు సంబంధించినంతవరకు జుడీషియరీ వరకు కూడ పోలేదు. అంతేకాకుండా గౌరవ సభ్యులకు పోలీసు స్టేషన్‌లో బెయిల్ ఇచ్చారు. రిమాండ్ కూడ జరగలేదు. పోలీసు స్టేషన్‌లో బెయిల్ ఇచ్చారు. జుడిషియల్ డెసిషన్ పెండింగ్‌లో ఉంది అంటే ఛార్జిషీటు ఫైల్ చేసిన తరువాత ట్రైల్ బిగిన్ అయిన తరువాత ఈ జుడిషియల్ ప్రాసెస్ అంతా స్టార్ట్ అవుతుంది. అందుచేత ఈ కేసులో ఛార్జిషీటు ఫైల్‌చేశారు. ఎఫ్.ఐ.ఆర్. ఫైలుచేశారు. ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ అయినా జుడీషియల్ ప్రాసెస్ ఇంకా స్టార్ట్‌కాలేదు. జుడీషియల్ డెసిషన్ అంటూ దానిమీద ఏమీ లేదు. గౌరవసభ్యులకు పోలీసువారే బెయిల్ ఇచ్చారు. అందుచేత గౌరవసభ్యులకు సంబంధించినంతవరకు కూడ ఇంకా కోర్టుకు కూడ రిమాండ్ కాలేదు. అందుచేత ఇది సబ్‌జుడీస్ క్రింద ఏ విధంగానూ రాదని మనవిచేస్తున్నాను. అదీకాకుండా ఈ సబ్జెక్టు మీద దాదాపు గంటన్నర చర్చజరిగింది. గంటన్నర చర్చ జరిగిన తరువాత గౌరవసభ్యులు పాయింటాఫ్ ఆర్డర్ లేవనెత్తి మళ్ళీ మొదటికి వచ్చి మళ్ళీ ఇంకో గంటన్నర అంటే అసలు ఈ శాసనసభా కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతాయో చెప్పాలని తమరిద్వారా గౌరవ సభ్యులను అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రావు:– హోం మినిస్టర్ గారిని రిప్లయ్ ఇవ్వమనండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– కేసు ఇన్వెస్టిగేషన్ చేస్తే సి.ఆర్.పి.సి. ప్రకారం పోలీసు చేస్తారు. కంప్లయింట్ ఇచ్చారు. రిజిస్టర్ చేశారు. రిమాండ్‌కు పంపించారు. బెయిల్ ఇచ్చారు. ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ ఈజ్ రిక్వయిర్డ్. కాబట్టి హోం మినిస్టర్‌గారు మెరిట్స్ అండ్ డీ మెరిట్స్ ఈ శాసనసభలో డిస్కస్ చేస్తే ఇన్వెస్టిగేషన్ ఏ రీతిలో, ఏ పోకడలో పోతాయి? అందుచేత ఈ శాసనసభలో మెరిట్స్ డీమెరిట్స్ ఆఫ్ ది కేస్ డిస్కస్ చేయడానికి మనకు ఎవరికీ హక్కు లేదు. మనకు న్యాయం జరగదు. అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ చర్చ ముగించి మీరు రికార్డులు చూసి ఇదంతా తొలిగించాలని కోరుతున్నాను. వారికి మెరిట్స్, డీ మెరిట్స్ ఆఫ్ ది కేస్ తెలియకపోతే నేను ఏమి చేస్తాను? ప్రాసిక్యూషన్ తెలియదు. కేసు తెలియదు. అంత అమాయకంగా మాట్లాడితే ఎలా? నేను ఏమి చేసేది?

శ్రీ ఇ. దయాకరరావు:- హోం మినిస్టర్‌గారిని 304 మీద జవాబు చెప్పమని కోరుతున్నాను. సర్ దయచేసి మీరు మా రెస్క్యూకి రావాలి.

ఛైర్మన్:- మీరే ఇందాకటి నుంచి నిలబడి మాట్లాడుతున్నారు. కూర్చోండి.

శ్రీ ఇ. దయాకరరావు:- ఆయనపైన రౌడీషీటర్ అన్న కేసు బుక్ చేశారు. అది వాస్తవమా, కాదా?

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇటువంటి సందర్భాలలో, సబ్ జుడీస్ సందర్భాలలో, అనేక సందర్భాలలో కేసు ఏదయినా వచ్చినప్పుడు ఫ్యాక్ట్స్ గురించి మాట్లాడుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఫ్యాక్ట్స్ చాలా సందర్భాలలో డిస్కస్ చేశారు. అందుచేత ఒక ఇష్యూ ఇక్కడ రావడం జరిగింది. ఈ ఇష్యూకు సంబంధించినంతవరకు ఫ్యాక్ట్స్ చెప్పుకోవడంలో ఏ విధమైన తప్పు లేదు. అటువంటి సందర్భాలు, అటువంటి ట్రెడిషన్స్ మన హౌస్‌లో ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- నేను ముందు నుంచి అడుగుతున్నాను. నాకు అవకాశం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఫ్యాక్ట్స్ మాట్లాడవచ్చు. నాట్ మెరిట్స్ అండ్ డీ మెరిట్స్. ఐ అగ్రీ విత్ ది లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్. ఫ్యాక్ట్స్ ఆఫ్ ది కేసు మటుకు మాట్లాడేవారు. నాట్ ది మెరిట్స్ అండ్ డీ మెరిట్స్. అధ్యక్షా, ప్రతిచోట కూడ 'ఇట్ హేజ్ బీన్ అల్లేజ్డ్'. అని రిపోర్టుల్లో కూడ వస్తుంది. ఒకసారి న్యాయ స్థానం తప్పు జరిగింది అని చెప్పి 'అన్‌లెస్ దట్ గివ్స్ ఎ వర్డిక్ట్' అంటే ఎల్లీజ్డ్, ఎల్లీజ్డ్ అని మటుకు మాట్లాడుతారు. కాబట్టి ఇట్ హేజ్ బీన్ ఎల్లీజ్డ్ అనేంతవరకు ఫ్యాక్ట్స్ మాట్లాడండి తప్ప మెరిట్స్, డీమెరిట్స్‌లోకి పోవడానికి వీలు లేదని చెబుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా,

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- ఆయన సిగ్నేటరీ కాదు. వారిని ఎలా ఎలౌ చేస్తారు?

ఛైర్మన్:- యుకెనాట్ డిక్టేట్ ది చైర్. కూర్చోండి.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- అధ్యక్షా, దయచేసి ఒక్క విషయం వినండి. మీరు నాకు అవకాశం ఇచ్చారు. నేను మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి. నేను వద్దు అనడం లేదు.

(అంతరాయం)

ఛైర్మన్:- బుచ్చయ్య చౌదరిగారు ఎన్నిసార్లు లేస్తారు?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, 304 కో సిగ్నటరీస్‌ను మాత్రమే ఎలో చేస్తున్నారు. ఇది సంప్రదాయం ప్రకారం, రూల్ ప్రకారం జరుగుతుంది. మీరు సిగ్నటరీస్ కాని వారిని ఎలో చేస్తున్నారు నెంబర్ వన్. ఇక రెండవది మీ ద్వారా హోం మినిస్టర్ గారిని కోరేది ఎవరికైతే అన్యాయం జరిగిందో ఆ బాధితులకు న్యాయం చేస్తారా? దోషుల మీద ఛార్జిషీట్ ఫైల్ చేసినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- మీరు చెప్పిన దానిలో పాయింటాఫ్ ఆర్డర్ లేదు. కూర్చోండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- సర్ పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేసిన విషయాలను మరుగుపరచడానికి హరు ఎవరో కావాలని కేసు పెడుతున్నారు అని అపవాదులు సృష్టించడం చాలా దురదృష్టకరం. గౌరవ సభ్యులు ప్రతిసారి గొడవలు చేయడం, ఎవరో నా మీద కేసులు పెట్టించారని చెప్పడం ఆ సభ్యునికి ఆనవాయితీగా మారిపోయింది. ఎన్నికలలో గొడవలు చేయడం, చంద్రబాబునాయుడుగారు చేయించారని, ప్రభుత్వం చేయించిందని చెప్పడం ఆయనకు ఆనవాయితీ. ఈ కేసు విషయంలో కూడ అదే విధంగా తప్పు దోవ పట్టిస్తున్నారు. దయచేసి ఒక పాంప్‌లెట్ కూడ రాజశేఖరరెడ్డిగారికి పంపిస్తున్నాను. వారిని చూడమనండి. నేను వ్యక్తిగతంగా చెప్పడం లేదు. ఇదే సందర్భంలో తగిన విధంగా పోలీసు స్టేషన్ మీద దాడి చేయడం న్యాయం చేయమని కోరకుండా చేయడం జరుగుతోంది. ఇది చాలా ఘోరం.

(అంతరాయం)

ఛైర్మన్:- నో, మీరు కూర్చోండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మీరు నాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడైనా నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ ఇ.దయాకరరావు:- 304లో నా పేరు ఇచ్చాను.

ఛైర్మన్:- ఎన్నిసార్లు మాట్లాడతారు? పదిసార్లు మీరేనిలబడి దబాయించడం జరుగుతున్నది. వారు మాట్లాడిన తరువాత మీరు మాట్లాడుతారు కాని కూర్చోండి.

శ్రీ ఇ. దయాకరరావు:- అధ్యక్షా, రామ్‌మోహన్‌రావుగారి మీద రౌడీ షీటర్ ఓపెన్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా? అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది.

ఛైర్మన్:- 304 కి దీనికి సంబంధం లేదు. కూర్చోండి.

శ్రీ ఇ. దయాకరరావు:- ఆయన రౌడీ అని నేను అనడంలేదు. రౌడీ షీటర్ ఓపెన్ చేసిన మాట వాస్తవమా, కాదా? ఆయన పైన 40 కేసులు ఉన్నాయి.

(అంతరాయం)

అది వాస్తవమా, కాదా? మర్డర్ కేసు అతనిమీద ఉన్నప్పుడు జైలు శిక్ష పడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అతనిపైన కేసు ఎత్తివేసిన మాట వాస్తవమా, కాదా? దీనికి
1:00 సంబంధించి హోం మినిష్టర్‌గారు జవాబు చెప్పాలి. పోలీసు స్టేషనులో కొట్టారా?
మ. లేదా? దానికి వివరణ కావాలి. దోషులపై చర్య తీసుకోవాలనేది మా విజ్ఞప్తి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మాకు అవకాశం కావాలి. 304 క్రింద యిచ్చిన నోటీసులో నేను కూడా సిగ్నేటరీని.

ఛైర్మన్:- ఇది పాయింట్ ఆఫ్ ఆర్డరా?

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, హోం మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాము. జరిగిన సంఘటనలకు సంబంధించి హోం మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇక్కడున్న మంత్రులందరూ రూల్స్ బుక్స్ చూసి, రూల్స్ కోట్ చేస్తూ చాలా విధాలుగా చెప్పారు. ఒక శాసనసభ్యుడిమీద ఆరోపణలు వచ్చినప్పుడు ఇంత తీవ్రంగా చర్చించవద్దనే విషయం, అది సబ్‌జుడిస్ అవుతుందని గౌరవసభ్యుడు మైసూరారెడ్డి చెప్పారు. ఇంతకంటే దురదృష్టం ఏమీలేదు. సభ్యునిమీద వచ్చిన ఆరోపణల విషయంలో ఏదో ఒక రకంగా రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచనతో ప్రొజెక్షన్ యివ్వాలని, అపోజిషన్ మెంబర్లను యిరకాటంలో పెట్టాలని యిదంతా చేయడం జరిగింది.

(శ్రీ ఇ. దయాకరరావు నుండి ఇంటరప్షన్స్)

విప్‌గా వుండి కూడా మీరు యింటర్‌ఫియర్ అవుతున్నారు. అలా యింటర్‌ఫియర్ కావద్దు. అధ్యక్షా, నేను తమ ద్వారా కోరుతున్నాను. ఇంతకుముందు కూడా బుచ్చయ్యచౌదరి గారిమీద ఎన్నో సందర్భాల్లో ఇదే సభలో ఎలిగేషన్స్ వచ్చాయి. అదే బుచ్చయ్యచౌదరిగారు

'ముఖ్యమంత్రి గారు నన్ను యిరకాటంలో కావాలని పెడుతున్నారు' అని మాతో చెప్పిన సందర్భాలున్నాయి.

చైర్మన్:- మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి?

శ్రీ టి. నాగేందర్:- అధ్యక్షా, నన్ను కంప్లీట్ చేయనీయండి. మేము ఛైర్‌ను గౌరవించి తమరు అవకాశం యిస్తే లేస్తూ వున్నాము. అవకాశం యివ్వకపోతే కూర్చుంటున్నాము. మీరు మాకు అవకాశం యిచ్చినప్పుడు బచ్చయ్య చౌదరి లేచి ఇంటరప్ట్ చేస్తున్నారు.

(శ్రీ డి. బచ్చయ్య చౌదరి నుండి ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మేము కోరేది ఒకటే. బచ్చయ్య చౌదరి తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. హి షుడ్ రిగ్రెట్. ఈ ఛైర్‌ను గౌరవించవలసిన బాధ్యత మా అందరిపైన వుంది. యట్ ది సేమ్ టైమ్ తమరు మా రెస్క్యూకి రావాలి.

(శ్రీ డి. బచ్చయ్య చౌదరి నుండి యింటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, బచ్చయ్య చౌదరిగారు ఒక పాంప్లెట్‌ను నాకు పంపించారు. ఈ యొక్క పాంప్లెట్‌ను నా పరిశీలనకు పంపించారు. ఇదంతా తమ ముందు హౌస్‌లో జరిగిన వ్యవహారం. ఎవరు పాంప్లెట్‌ను వేసిందీ పేరు ఇందులో లేదు. ఇటువంటి పాంప్లెట్స్ మతతత్వాన్ని రెచ్చగొట్టడం కోసం ముద్రిస్తూ వుంటారు.

చైర్మన్:- ప్లీజ్, కూర్చోండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి:- వాళ్ళను ఎలా వేసి మమ్ములను ఎలా వేయరా? ఈ పాంప్లెట్స్ విద్వేషాలను రెచ్చగొట్టడానికి వాడుతున్నప్పుడు......

(శ్రీ డి. బచ్చయ్య చౌదరి నుండి యింటరప్షన్స్)

శ్రీ యస్. వర్సింహయ్య:- అధ్యక్షా, తమరు సభను కంట్రోల్ చేయకపోవడం విచారకరం. ఒకే యిష్యూ మీద యింత సేపు చర్చించాము. ఒకరు మాట్లాడుతూ వుంటే మరొక గౌరవసభ్యుడు యింటరప్ట్ వేయడం విచారకరం. తమరు సభను కంట్రోల్ చేయాలి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, you have permitted me. He has no right to question the authority of the Chair.

Chairman:- Please, listen to me. It is unnecessary.

(Interruptions)

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా. ఆయన పాంప్లెట్ వదిలి పంపమన్నా? నేను జవాబు చెప్పవద్దా?

Chairman:- I have not asked you to accept the pamphlet.

డా.వై.యస్.రాజశేఖరరెడ్డి:- విద్వేషాలను రెచ్చగొట్టేవిధంగా పరిస్థితులను చాలా చూశాము. హైదరాబాదులో సంవత్సరం క్రితం జరిగిన కమ్యూనల్ గొడవలకు పూర్తిగా యిటువంటి పాంప్లెట్స్ కారణం.

Chairman:- Shall I adjourn the House? You have taken very long time for this subject. You are going into extraneous matters. You have to confine to the subject.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి:- నేను రెండు నిముషాలు చెబితే వినే ఓపిక లేదా?

Chairman:- Please, confine to the 304.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి:- ఈ కరపత్రాన్ని ఈ హౌస్‌లో తమ ముందే నాకు యిచ్చారు. నేను అడుగుతున్నాను. ఈ కరపత్రాన్ని బుచ్చయ్య చౌదరి గారు ఓన్ చేస్తున్నారా? వారుగానీ, వారికి సంబంధించిన వారు గానీ వేయించారా? ఈ కరపత్రంలో జక్కంపూడి రామమోహనరావు పైన కొన్ని ఎలిగేషన్స్ ఆరోపించబడ్డాయి. దీని పైన ఎంక్వయిరీ వేయించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందా? ప్రభుత్వాన్ని ఎంక్వయిరీ వేయమనండి. జక్కంపూడి రామమోహనరావు ఆ రకంగా చేసి వుంటే ఎంక్వయిరీ వేయమనండి. అంత చేతకాని దద్దమ్మ ప్రభుత్వమా మీది అని అడుగుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- వారు ఆ రకంగా సవాళ్ళ మీద సవాళ్ళు విసురుతున్నారు. మేమూ సవాలు వేయగలము.

(ఇంటరప్షన్స్)

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:- అధ్యక్షా, ఈ రకంగా ఊరూ, పేరూలేని పాంప్లెట్స్ తమరు ఎలా చేస్తారా?

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మేడమ్ స్పీకర్:- ప్లీజ్, టేక్ యువర్ సీట్.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి:- పేరూ, ఊరూ లేని పాంప్లెట్ ఈ హౌస్‌లో ఒక గౌరవ సభ్యుడు నాకు పంపడం జరిగింది. దీనిమీద ఎంక్వయిరీ వేయించాలి.

మేడమ్ స్పీకర్:- రాజశేఖరరెడ్డి గారూ, మీకు ఆ కరపత్రం త్రూ స్పీకర్ రాలేదు. డైరెక్టుగా మీకు పంపించారు.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి:- స్పీకర్‌గారి సమక్షంలో నాకు పంపించారు. కరపత్రం గురించి మాకు మాట్లాడడానికి అవకాశం యివ్వం అనడం న్యాయం కాదు. ఇదెక్కడి అన్యాయం?

మేడమ్ స్పీకర్:- కరపత్రం గురించి మీరు చెప్పారు అది నాకు పంపించండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి:- అమ్మా, నాకు మైకు యిప్పించండి.

మేడమ్ స్పీకర్:- మీకు మైకు వచ్చింది. మీరు చెప్పడం జరిగింది. నాకు పంపించండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి:- ఈ కరపత్రాన్ని పూర్తిగా చదివిన తరువాతనే గౌరవ సభ్యుడు దీన్ని నాకు పంపించారు. కరపత్రంలోని కంటెంట్స్ చెప్పాకనే మాకు పంపించారు. ఈ కరపత్రం ఎవరైనా వేశారో తెలియదు. ఒక ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు అని యిచ్చారు. కరపత్రం ఎవరు వేసిందీ పేరు లేకుండా ప్రచురించడం శిక్షార్హమైన నేరం. ఇటువంటి కరపత్రాలవల్ల విద్వేషాగ్ని రెచ్చగొట్టబడుతుంది. హైదరాబాదు నగరంలో ఇటువంటి కరపత్రాలవల్ల ఏర్పడిన విద్వేషాగ్ని, పరిణామాలు మనం చూశాము. ఈ 1 10 కరపత్రాన్ని బుచ్చయ్య చౌదరిగారే వేయించి, యిదంతా చేస్తున్నారా? వారు ఒప్పు మ. కుంటున్నారా? పేరు లేకుండా వారు యిటువంటి కరపత్రాలు వేయించినందుకు వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. రెండవది, ఈ కరపత్రం గురించి ప్రభుత్వం ఎంక్వయిరీ వేయించి ఈ కరపత్రానికి సంబంధించిన విషయాలు నిజమైతే చర్య తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందా?

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి నుండి ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్:- బుచ్చయ్య చౌదరి గారూ, కూర్చోండి ప్లీజ్, కూర్చోండి. సభలో ఏదయినా చెప్పాలనుకున్నప్పుడు, ప్రెస్ కటింగ్స్ కానీ, క్లిప్పింగ్స్ కానీ యివ్వాలనుకున్నప్పుడు స్పీకర్ పర్మిషన్ తీసుకొని త్రూ స్పీకర్ యివ్వవలసిన అవసరం, బాధ్యత గౌరవ సభ్యులమీద వున్నది. ఈ విషయం గౌరవసభ్యులు గుర్తుంచుకోవలసిందిగా కోరుతూ, హోం మంత్రిగారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు రిపీటెడ్‌గా చెప్పారు. శాసనసభలో రామమోహనరావుగారిపైన......

మేడమ్ స్పీకర్:- గౌరవ సభ్యులను వారి వారి స్థానాల్లో కూర్చోవలసిందిగా కోరుతున్నాను. రామమోహనరావుగారూ, మీ ప్లేస్ యిప్పుడు మీరు కూర్చున్నదేనా?

(శ్రీ జక్కంపూడి రామమోహనరావు తాను కూర్చున్న స్థానం నుండి లేచి తన స్థానానికి వెళ్ళి కూర్చున్నారు)

సభ్యులు మాట్లాడేటప్పుడు ఎవరి స్థానంలో వారు వుండి మాట్లాడితే ఆవేశకావేషాలు ఉండవు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– గౌరవసభ్యులు రామమోహనరావుగారిపైన మరొక నలుగురి పైన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు బుక్ చేయడం జరిగింది. గౌరవసభ్యులు కేసులకు సంబంధించి సెక్షన్స్ పెట్టలేదని చెప్పారు. కేసులకు సంబంధించి సెక్షన్ 353, సెక్షన్ 324 పెట్టాము. కేసు యిన్‌వెస్టిగేషన్‌లో వున్నది. ఛార్జ్ షీట్ ఫైల్ చేసే ముందు యిన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఫ్రెష్ ఫ్యాక్ట్స్ ప్రభుత్వ యిన్‌వెస్టిగేషన్ ఆఫీసర్ దృష్టికి వస్తే అవి కూడా కన్సిడర్ చేస్తామని చెబుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:– మేడం స్పీకర్, యిప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ బాగానే చెప్పారు. సంఘటనకు ముందు ఐ.ఎన్.టి.యు.సి. కార్యాలయం మీద దాడి చేసినందున కంప్లయింట్ యిచ్చాము. క్రైమ్ రిజిస్టర్ చేశారు. అండర్ యిన్వెస్టిగేషన్ అని చెప్పారు. మరునాడు మమ్మలను అన్యాయంగా అరెస్టు చేశారు. ఇద్దరు ఘర్షణ పడుతూ వుంటే విడదీసిన పాపానికి యిలా చేశారు.

మేడమ్ స్పీకర్:– క్లారిఫికేషన్స్ సందర్భంగా మాట్లాడండి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:– మా మీద దాడి జరిగినప్పుడు మమ్మలను అరెస్టు చేసి యితరులను ఎందుకు వదిలివేశారు?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– మేడం స్పీకర్, తమరు చైర్‌లో లేనప్పుడు ప్యానల్ స్పీకర్‌గారి ద్వారా నేను పాంప్లెట్ పంపించాను. దానికి సంబంధించి..........

మేడం స్పీకర్:– క్లారిఫికేషన్ మాత్రమే అడగండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. కార్మికుల సంక్షేమానికి విఘాతం కలుగుతోందని కార్మికులు చెబుతూ వుంటే, వారిమీద దాడులు చేస్తున్నారు. ఆ దాడులను ఆపడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? గతంలో హార్లిక్స్ ఫ్యాక్టరీలో వేతన సంవరణకు సంబంధించి అగ్రిమెంట్ చేసుకొని తరువాత రూ.18 లక్షలు వసూలు చేసి యివ్వండని యాజమాన్యానికి లెటర్‌పెట్టి, దానికి రికవరీ పెట్టారు. ఇదే శాసనసభలో దాన్ని ఎదుర్కొన్నాము. కార్మికులకు ఎలా రక్షణ కల్పిస్తారు? ఏవయితే తప్పుడు కేసులు పెడుతున్నారో ఆ కేసులకు సంబంధించి విచారణ చేయాలి.

మేడమ్ స్పీకర్:- మినిష్టర్ ఫర్ హోం.....

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:- మేడం స్పీకర్, నాకు చెప్పుకోవడానికి అవకాశం కావాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- మేడం స్పీకర్, I will definitely get it investigated. ఎందుకు తీసుకోలేదో కనుక్కుంటాను. సంఘటనను గురించి బుచ్చయ్యచౌదరి చెబుతున్నారు. దానిపైన ఫిర్యాదు వుంటే, తప్పకుండా, నిజంగా ఏదయినా ఎవరునయినా యిబ్బంది పెడితే ఫిర్యాదు గురించి ఎంక్వయిరీ చేస్తాము.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:-పాంప్లెట్‌కు సంబంధించి ఏమి యాక్షన్ తీసుకుంటారు?

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## (2) చినగంజాంలోని రైతులపైన పోలీసు కాల్పులను గురించి

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి:– మేడం స్పీకర్, చినగంజాంలో అర్థం శుభం తెలియని అమాయకులు యిద్దరు పోలీసు కాల్పులకు బలయ్యారు. ఎందుకు చచ్చిపోతున్నాం అనే కారణం కూడా వారికి తెలియదు. పోలీసు తూటాలకు అన్యాయంగా వారు బలయ్యారు. దీని గురించి కొంత పాతచరిత్రలోకి పోవాలి. 1959లో కేంద్ర ప్రభుత్వం సాల్ట్ కమీషనరేట్ వారు సర్వే నెం. 608 లో 590 ఎకరాల భూమిని ఆ ప్రాంతానికి చెందిన పేద రైతులకు లీజుకు యివ్వడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన పర్మిషన్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆది ఆంధ్ర టెనెంట్స్ కోఆపరేటివ్ సొసైటీ, చినగంజాం వారికి విత్ రిజిస్ట్రేషన్ నంబర్ 33 తో 10.1.84 నాడు రిజిస్ట్రేషన్ చేసి యిచ్చారు. ఆ సొసైటీకి భూమిని 10 సంవత్సరాలకు లీజుకు యిచ్చారు. ఆ లీజు పీరియడ్‌ను తరువాత ఎక్స్‌టెండ్ చేయడం కూడా జరిగింది. లీజుకు యివ్వకముందే 1959 లోనే, దాదాపు 41 సంవత్సరాల క్రితం 608 సర్వే నంబరులో వున్న 590 ఎకరాల ప్రత్యేక ల్యాండ్‌ను ఉప్పు కల్టివేట్ చేయ డానికి పూర్తిగా అనర్హమైన భూమిగా చెప్పడం జరిగింది. ఇది వ్యవసాయార్హమైన భూమిగా కేంద్ర ప్రభుత్వం నిర్ధారణచేసి ఆ ప్రాంతానికి చెందిన పేద రైతులకు పది సంవత్సరాలకు ఒకసారి లీజుకు యివ్వడం జరిగింది. అక్కడి రైతులు ప్రతిసారీ లీజుకు తీసుకోవడం యిబ్బందిగా వున్నందున ఆ ల్యాండ్‌కు సంబంధించి ఫెయిర్ మార్కెట్ ప్రైస్‌ను ఫిక్స్ చేయించి తమకు కొనుక్కోడానికి భూమిని ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. ఆ పేద రైతులలో నూటికి తొంబది (90) మంది పేద దళితులే వున్నారు. 1969 లో ఆ భూమిని ఎకరం రూ. 200 చొప్పున యిప్పించాలని ప్రకాశం జిల్లా కలెక్టరుగారు రికమండ్ చేయడం కూడా జరిగింది. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇన్ ప్రిన్సిపల్ ఒప్పుకుంది. ఇది కేంద్ర ప్రభుత్వ భూమి. ఈ కార్యక్రమం జరుగుతూ వుంటే 16.7.84 నాడు సాల్ట్ కమీషనరేట్ వారు ఉప్పు కల్టివేషన్‌కొరకు పిలవడం జరిగింది. రైతులు మరలా రిప్రజెంట్ చేసుకొన్నందున, 1984లో టెండర్స్ క్యాన్సిల్ చేయడం జరిగింది. 1993 లో కూడా తిరిగి రైతులు రిప్రజెంట్ చేసుకొని, ఆ భూమిని అనుభవిస్తూ వున్నారు. 1991 లో, 1993లో ఇటువంటి ప్రయత్నాలు జరుగుతే ఆ ప్రాంతానికి చెందిన శాసనసభ్యుడైన గాదె వెంకట రెడ్డిగారు కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తే, కేంద్ర ప్రభుత్వం దీన్ని గురించి ఆలోచన చేసి, ఆ భూమి ఉప్పు తయారీకి ఎట్టి పరిస్థితుల్లోనూ పనికిరాదని భావించి టెండర్స్‌పైన స్టే ఇవ్వడం జరిగింది. రైతులు భూములను కంటిన్యూ చేసుకోవచ్చునని కోర్టు చెప్పడం

1.20 మ. జరిగింది. 1998–99 లో ఇది ఎందుకు జరిగిందో మాకు తెలియదు కాని, సాల్ట్ కమీషనరేట్ మళ్ళీ ఒకసారి టెండర్లు పిలవడం జరిగింది. ఈసారి ఆ టెండర్లను క్యాన్సిల్ చేయించుకునే ప్రయత్నంలో ఆ పేద వాళ్ళు ఉండగా, నోవా వైట్ సాల్ట్ కంపెనీ ఉప్పు తయారీకిగాను ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిపైన రైతులు నెల్లూరులోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి దగ్గరకు పోతే, ఉప్పు తయారీకి సంబం ధించి ఏ విధమైన పని చేయడానికి వీల్లేదని పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారు చెప్పారు. ఈ ల్యాండ్ ఇప్పటివరకు వ్యవసాయ భూమిగా ఉంది, అందులో ఉప్పు తయారుచేయాలను కొంటే, ముందుగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు యొక్క క్లియరెన్స్ ఖచ్చితంగా తీసుకోవాలని

నిర్బంధంగా చెప్పడం జరిగింది. అయినా కూడా వారి ఆర్డర్ ఖాతరు చేయకుండా అధ్యక్షా, ఈ మధ్యనే రెండు నెలల క్రింద నోవ్ వైట్ సాల్ట్ కంపెనీ వారు భూమిని లెవలింగ్ చేయడం, కయ్యలుగా విభజించడానికి ప్రయత్నం చేయడం, అక్కడ ఉప్పును కల్టివేట్ చేసే కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ నోవ్ వైట్ సాల్ట్ కంపెనీకి చెందిన ఆనంద్ అనే వ్యక్తి, స్థానిక శాసనసభ్యురాలు అయిన శ్రీమతి లక్ష్మి పద్మావతిగారిని మంచి చేసుకొంటే, రాష్ట్ర ప్రభుత్వంనుండి బాగా కావలసిన అండదండలు ఉంటాయనే నమ్మకంతో ఆయనగారు లక్ష్మి పద్మావతిగారు వచ్చినపుడు ఒక పెద్ద డిన్నర్ ఇచ్చి, అన్ని విధాలుగా ఆమెను మంచి చేసు కొన్నారు. అందువల్ల తనకు ఆమె యొక్క సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయనే నమ్మకంతో, అది ఇల్లీగల్ అయినా, లీగల్ అయినా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు యొక్క క్లియరెన్స్ వచ్చినా, రాకపోయినా, ఈ కార్యక్రమాలు చేయాలని చెప్పి, ఉప్పు తయారీ కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది. అటువంటి ప్రయత్నాలు వారు చేస్తూ ఉంటే, రైతులు వారిని అడ్డుకోవడం జరిగింది. ఒక చిన్న ఘర్షణ కూడా జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్‌ను కొట్టారు అని ఆరోపణ చేయబడింది ఆ రైతులపైన. ఆ విధంగా దీనికి సంబంధించిన హిస్టరీ ఉంటే, ఈ మధ్యనే అంటే 11.2.2000వ తేదీన ఈ రైతులు చాల ఘోరమైన నేరం చేసినట్లుగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పృథ్వీనారాయణ, ఆరుగురు ఎస్.ఐ.లు, 100 మంది కానిస్టేబుల్స్ సహాయంతో అక్కడకు పోయి, రెయిడ్ చేసి, సెక్షన్ 307 క్రింద కేసు బుక్ చేశాడు. వాళ్లేదో ట్రాక్టర్ డ్రైవర్ మీద అంతకు ముందు చేయిచేసుకోపోతే, దానిని సెక్షన్ 307 క్రింద కేసు బుక్ చేసి, అరెస్టు చేయడానికి ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో 8 మందిని అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తీసుకొని పోయారు. వెంటనే ఆ విధంగా అరెస్టు కాబడిన వాళ్ల భార్యలు, తమ భర్తలను పోలీసు స్టేషన్‌కు ఏ కారణం లేకుండా తీసుకొనిపోయారు అని చెప్పి, ఆడవాళ్లు ఆ గ్రామం నుండి పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రయత్నం చేస్తూ ఉంటే, పోలీసు బలగాలు మటుకు అనుకొంది ఇదేదో చాలా పెద్ద ఎత్తున ఏదో నక్సలైట్లు, లేదా మరొక విధమైన తీవ్రవాదులో మా మీదకు వస్తున్నారు అని అనుకున్నారో ఏమో నాకు తెలియదు కాని వారు ఇచ్చిన నోట్ లోనే ఉంది.... "ఏదో జరగబోతున్నది, కాబట్టి మేము ఎం.ఆర్.ఓ.ను కూడా పిలిపించు కొని, పోలీసు స్టేషన్‌లో ఎట్టుకున్నాం" అని చెప్పడం జరిగింది. ఆ ప్రాంతానికి సంబం ధించి ఏ ఒక్క యాంటిసోషల్ ఎలిమెంట్ కానివ్వండి, రైతులు కానివ్వండి, ఎవరైనా గాని పోలీసు స్టేషన్ మీద దాడిచేశారు కాబట్టి, మేమువాళ్ల మీద దాడి చేయడానికి పిలిపించా మంటే అర్థం ఉంటుంది. కాని ఆడవాళ్లు, ఆ కారణంగా పోలీసు స్టేషన్‌కు దాలేదు. కాని పోలీసులే ఆడవాళ్లకు, ఎదురెళ్లి మార్కెట్ ప్లేసుకు పోయి, ఫైరింగ్ చేయడం జరిగింది. ఇన్సిడెంట్ జరిగిన మరుసటి రోజే నేను అక్కడకు పోయి స్వయంగా చూశాను. స్థానిక గ్రామస్థులు ప్రతి రోజు సాయంకాలం రోజుకు రూ. 30, రూ. 40 లు సంపాదించుకునే చిన్న చిన్న కార్మికులు, కూలీలు ఆ రోజు బ్రతకడానికి, మరుసటి పొద్దున తినడానికి కావలసిన పెచ్చాలను కొనుక్కొనే పూర్తిగా అలవాటు ఉన్న వాళ్లు, మార్కెట్‌కు వచ్చి సరుకులు కొనుకొంటున్న వారిపైన పోలీసులు ఇన్‌డిస్క్రిమినేట్లీ, కారణం లేకుండా పోలీసులు, ఆడ, మగ అనే వివక్షణ లేకుండా కాల్పులు జరపడం జరిగింది.

అధ్యక్షా, నేను అక్కడకు వెళ్లి చూస్తే, మార్కెట్‌కు సంబంధించిన గోడలపైన పెద్ద పెద్ద బుల్లెట్ల మార్కులున్నాయి. దానిని చూస్తే, ఆనాడు జలియన్‌వాలాబాగ్‌లో ఏ విధంగా అయితే అమాయక ప్రజల్ని కాల్చి చంపారో, అదే విధంగా ఇక్కడ పోలీసులు ఇన్‌డిస్‌క్రిమినేట్‌గా అమాయక ప్రజలను కాల్చిచంపారు. వారు ఇచ్చిన రిపోర్టుల్లోనే చెపుతున్నారు, ముందుగా గాలిలో బాష్పవాయువు ప్రయోగించామని చెప్పారు. మళ్లీ ఇదే రిపోర్టులో అంటున్నారు - కేవలం మూడు రౌండ్లు మాత్రమే గాలిలో కాల్చామని చెపుతున్నారు. అధ్యక్షా, నేను అక్కడకు స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లినపుడు, అక్కడి మామూలు సాధారణ ప్రజలు కలెక్టు చేసి ఇచ్చిన బుల్లెట్ కేసులు.... ఒక కవర్‌లో నుండి బుల్లెట్ కేసులు బయటకు తీసి లెక్కపెడుతూ) ఎనిమిది ఉన్నాయి. ఇంకా కలెక్టు చేయనవి ఎన్ని ఉన్నాయో.... ఒళ్లో, తలల్లో, శరీరాల్లో దూరిపోయి ఉన్నాయి. అక్కడ ఈ 8 బుల్లెట్ల వల్లే కాకుండా, ఇంకా కొన్ని బుల్లెట్ల వల్ల ఇద్దరు మనుషులు చనిపోవడం జరిగింది. చచ్చిపోయిన వారి విషయాల గురించి ఒకసారి ఆలోచిస్తే ఎంత భయంకరమైన పరిస్థితిలో అర్థం అవుతుంది. చనిపోయిన వాళ్లు ఈ వివాదానికి సంబంధించిన వాళ్లు ఎంత మాత్రం కాదు. చనిపోయిన వారిలో ఒకరైన రాఘవరెడ్డికి రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. రోజుకు రూ. 50 లు కూలీ సంపాదిస్తాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె రమణమ్మకు తనకు ఉన్న దాంట్లో పెళ్లి చేశాం. అయితే ఆమె తన అత్తింటి ఆరళ్లకు పుట్టింటికి వచ్చింది. ఆయన గడ్డం చేసుకొందామని చెప్పి మంగలి షాప్‌కు వెళ్లితే, పోలీసులు జరిపిన ఫైరింగ్‌లో చనిపోయాడు. మరొక వ్యక్తి పుల్లారెడ్డి. ఆయన కుమార్తె కోటేశ్వరమ్మ పుష్పవతి అయిన సందర్భంగా బంధువులను స్వయంగా పిలిచి, సరుకులు కొనుక్కోవడానికని కిరాణ షాపుకు వెళ్లి సరుకుల చిట్టీ ఇచ్చి, మధ్యలో దాహం వేస్తే, కూల్ డ్రింక్ తాగడానికి భార్యను అడిగి 10 రూపాయలు తీసుకొని రోడ్డు మీదకు వచ్చాడు. రోడ్డు మీదకు వచ్చిన ఆ పుల్లారెడ్డి పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించాడు. ఎంతటి దారుణమైన పరిస్థితో దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఏ కారణం లేకుండానే పోలీసులు ఫైరింగ్ జరిపారు. ఇది జరిగిన మూడు రోజులకు గాని స్థానిక శాసనసభ్యురాలు మరియు మంత్రి అయిన లక్ష్మి పద్మావతిగారు అక్కడకు వెళ్లలేకపోయారు అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలోచించండి. ఇక ఇంతకంటే బాధాకరమైన విషయం మరొకటి లేదు. తీరా పోయిన తరువాత కూడా ఆమెను ప్రజలు అడ్డుకున్నారు. పత్రికల్లో కూడా ప్రముఖంగా వచ్చింది. "ఉప్పు వివాదంలో మంత్రి ఇరకాటం, మంత్రికి భంగపాటు" అని చాలా ప్రెస్ రిపోర్టులు వచ్చాయి. దీనికంతటికీ కారణం పృథ్వీ నారాయణ అనే ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు. ఆయన ఎంత పనికిమాలిన వాడో ఆయన గురించి చెప్పాలంటే రోజులు చాలవు, సమయం చాలదు. ఆ ప్రాంతంలో ప్రతి నెల ఆయనకు 75 వేల రూపాయల మామూళ్లు నెల్లూరు ఉంటాయని 27.5.1999వ తేదీ గల "ఈనాడు" దిన పత్రికలో పెద్ద ఐటెమ్ వచ్చింది. ఆయన గురించి ఎంత పెద్ద క్యాప్షన్ ఇచ్చారో కూడా చూడండి. "ఆవుపాలు త్రాగుతాడు, అడ్డమైన గడ్డి తింటాడు". ఈ అధికారికి నెలకు వచ్చే జీతం, అతను తన విలాస జీవితంకోసం వెచ్చిస్తున్న మొత్తానికి

ఇన్ని వ్యత్యాసం నక్కకు, నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందని పేపర్లో వ్రాయబడింది·

1·30 మ· ఈ ఇన్స్పెక్టరు గురించి చెప్పాలంటే, ఈ పృథ్వీనారాయణ ఇంతకుముందు గురజాలలో ఉన్నపుడు he was suspended for two years for irregularities committed by him in a murder case. He had taken the thumb impression of a deceased person and created a false Dying Declaration and involved 70 persons in a criminal case for which he was suspended. He opened fire on farmers of Vinkonda Village five years back without any provocation from their side and was responsible for the death of two farmers. ఇంకా చీరాలలో కాంట్రవర్షియల్ కార్యక్రమం ఒకటి చేసి, కొంతమంది జర్నలిస్టుల పైన తప్పుడు కేసులు పెట్టించడం జరిగింది, against them by taking a false FIR from some prostitutes of that town. ఆ ప్రాంతానికి సంబంధించిన కొంతమంది వేశ్యావృత్తులకు చెందిన వారితో ఫాల్సు కంప్లయింట్స్ తీసుకుని చీరాలలో కొంతమంది జర్నలిస్టుల పైన తప్పుడు కేసులు పెట్టించారు· While working as Traffic Inspector at Nellore, he had quarrelled with Bus Operators and he was transferred on several allegations of corruption and other charges. In 1994-95 he worked as S.I. at Ongole. For one month he was transferred on a compliant that he had taken large amounts as bribe which was enquired into by the then S.P. of Police Meena who surrendered him to Guntur district. As C.I. of Inkollu he foisted a false case against Cooperative Spinning Mills workers on account of which the Trade Union Leaders and others staged a demonstration against him. On 11.9.99 during elections at Pavalur village, he wantonly, deliberately and indiscriminately created disturbances on the Polling Day. అధ్యక్షా, దీనికి సంబంధించి, ఫార్మర్ ఎస్·పి· కిషోర్‌కుమార్ 7-8 మాసాల క్రితం ఇతడిపై డిసిప్లినరీ యాక్షను తీసుకోవాల్సిన అవసరం ఉందని, చాలా కరప్టు ఫెలో అని రిపోర్టు ఇవ్వడం కూడా జరిగింది· ఇటువంటి ఇన్స్పెక్టరు ఫైరింగు ఓపెన్ చేసి, ఇన్‌డిస్‌క్రిమినేట్‌గా, కారణం లేకుండా ఫైరింగ్ చేయడమే కాకుండా, తర్వాత ఆసుపత్రికి వెళ్లి ఎంక్వయిరీ చేశాడట – కేవలం యిద్దరే చనిపోయారా, కనీసం ఐదారు మంది పీనుగులు కావాల్సి వున్నదే అని హాస్పటల్ స్టాఫ్‌ని అడిగేడట· ఇంతకంటే సిగ్గుమాలిన పని మరొకటి ఉందా? ఇంత అన్యాయమైన పరిస్థితి జరిగితే ప్రభుత్వంనుంచి ఎవ్వరూ అక్కడకు పోలేదు· శాసనసభ్యులు, మంత్రి మూడవ రోజున అక్కడకు పోతే చాలా బాధాకరంగా వారు నిలదీసి మా పరిస్థితి ఏమిటని వారు అడిగితే జవాబు చెప్పలేని పరిస్థితి ఉంది· తర్వాత వారు వెనకకు రావడం జరిగింది· మీరు చూస్తున్నారు – జన్మభూమి కార్యక్రమంలో పొరబాటున యాక్సిడెంట్‌లో ఎవరైనా

చనిపోతే రూ. 5 లక్షలు కాంపెన్సేషను యిచ్చారు. ఇక్కడ వీరిది ఏ తప్పూ లేదు. కూతురు సమర్తాడిత వెచ్చాల కోసమని బజారుకు వెళ్ళి చనిపోయాడు రాఘవరెడ్డి అనే ఆయన. మరొక పుల్లారెడ్డి కూలి తీసుకుని గెడ్డం గీయించుకోడానికి మంగలి షాపుకు వెడితే ఆయన చనిపోయాడు. ఈ విధంగా చనిపోవడానికి పోలీసు కాల్పులే కారణం గాని మరొకటి కాదు. అవసరం లేకపోయినప్పటికీ కాల్పులు జరిపినట్లు ప్రైమా ఫేసీ రుజువు అయితే వారికి రూ. 5 లక్షలు కాంపెన్సేషను యివ్వాలనే ఆలోచన, ఉద్దేశం ప్రభుత్వానికి ఎందుకు రావడం లేదు? అన్ని రాజకీయ పార్టీలు – కమ్యూనిస్టు, బి.జె.పి. వంటి అందరూ అడిగేరు. అడిగినప్పటికీ కనీసం రూ. 5 లక్షలు కాంపెన్సేషను ఇచ్చే ఆలోచన కూడా చేయలేదు. కేవలం రూ. 2 లక్షలు మాత్రమే యిచ్చారని అంటున్నారు. అందులో కూడా ఒక లక్ష ఆపద్బంధు, మిగిలిన లక్ష కాంపెన్సేషన్. మిగిలిన వారికిచ్చినట్లు రూ. 5 లక్షలు ఎందుకు యివ్వలేదు? ఇంత అన్యాయానికి గురి అయిన భూముల లీజు ఎందుకు రద్దు చేయలేదు? అక్కడ ఉప్పు తయారుచేసే కార్యక్రమం మొదలై, కనీసం చుట్టుప్రక్కల 12 గ్రామాలకు మంచి నీటి సమస్య విపరీతంగా వస్తే, ఆ ప్రాంతానికి చెందిన చిన్న రైతులు రైతు కూలీలు యింతగా పోరాడితే కేవలం ఈ ప్రభుత్వం మాకు పెద్ద పెద్ద ధనిక పారిశ్రామికవేత్తల మేలు చేయడమే తన కర్తవ్యం అనుకుంటోందా? కనీసం ఈ లీజు క్యాన్సిలు చేసే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు? ఏ ఇన్స్పెక్టరు అయితే దీనికి కారకులో అతనిపై ఇంతవరకూ చర్య తీసుకోలేదు. మేము అక్కడకు వెడితే, హైకోర్టు సిట్టింగు జడ్జి చేత ఎంక్వయిరీ చేయించమంటే రిటైర్డు జడ్జి చేత ఎంక్వయిరీ చేయిస్తున్నారు. నో ప్రాబ్లెం. ఆ జడ్జి గారు కూడా మంచి ఇంటగ్రిటీ ఉన్నవారు. ఓ.కె. కనీసం ఆ విధంగా జుడీషియల్ ఎంక్వయిరీ వేశాడ అక్కడ పని చేస్తున్న పృథ్వీనారాయణను కేవలం ఒంగోలులో వేకెన్సీ రిజర్వులో పెట్టారు. అంతే తప్ప ట్రాన్స్ఫర్ చేయలేదు. అతడు ఎప్పుడు కావాలంటే అప్పుడు చిన గంజాం వెళ్ళివచ్చే అవకాశం ఉంది. అతడికి ఇంకొల్లు ప్రాంతంలో సంసారం ఉంది. అతనిని సస్పెండు చేయడం గాని, మరొక ప్రాంతానికి పంపించి వేయడం గాని చేయలేదు. దీనికి సంబంధించిన ఎంక్వయిరీ పాండురంగారావుగారితో ఒంగోలులో ఎంక్వయిరీ చేయించడం, అధికారులు స్థానికంగా ఉన్నారని అనడం చాలా తప్పు. ఇది ఎక్కడ జరిగిందో అక్కడే ఎంక్వయిరీ చేయించాలని, దయచేసి దీనిని గురించి కూడా జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని కోరుతున్నాను.

అధ్యక్షా, కేవలం ఏ కొంచెం అవసరం కూడా లేకుండానే యిద్దరు అమాయకుల ప్రాణాలను తీసుకున్న ఇన్స్పెక్టరును ట్రాన్స్ఫర్ చేయడం, సస్పెండు చేయడం కాదు, అతనిపైన 302 సెక్షను క్రింద కేసు కూడా పెట్టాలని, హత్యకు కారణమైన హంతకులను ఊరికే వదలిపెట్టకూడదని, ప్రభుత్వం స్పందించి, ఆ ఇన్స్పెక్టరుపై 302 సెక్షను క్రింద కేసు రిజిస్టరు చేయాలని కోరుతున్నాను. అలాగే ఈ ప్రైవేట్ సాల్ట్ కంపెనీకి యిచ్చిన లీజును కూడా రద్దు చేసి అన్ని రకాల ప్రాంతాల ప్రజల విశ్వసనీయత ఈ ప్రభుత్వం ద్వారా సమకూర్చబడాలని మనవిచేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- మేడమ్ స్పీకర్, చినగంజాంలో జరిగిన కాల్పులలో యిద్దరు చనిపోవడం, కనీసం పదిమందికి బులెట్ గాయాలు తగలడం జరిగింది. అయితే ఫిబ్రవరి 11వ తేదీన యిది జరిగితే ప్రభుత్వం తరఫున ఎవరూ కూడా ఫైరింగు జరిగిన స్థలానికి పోకుండా బయటనుంచి ఎక్స్‌గ్రేషియా అని చెప్పడం, మిగతా రిలీఫులు బయటనుంచి ప్రకటించడం చాలా బాధాకరం. వాస్తవంగా 1934 ఎకరాల సమస్య. 500 కుటుంబాల జీవిత సమస్య. అక్కడి 500 కుటుంబాలు పోయిగా 1934 ఎకరాలకు ఉప్పుకయ్యలుగా తయారుచేసుకుని తద్వారా జీవితం సాఫీగా చేసుకునే వారు. అయితే 1994 లో సాల్ట్ కార్పొరేషను కమీషనరుగారు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక క సలహా ఇచ్చారు. ఈ 1934 ఎకరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వీటిని స్వాధీన పరచుకుని వీటిని చిన్న కమతాలుగా చేసి రైతులకు యిచ్చి, తద్వారా వారికి బ్రతుకు
1.40 మ. తెరువు చూపించమని చెప్పడం జరిగింది. కానీ దానికి భిన్నంగా ఒక ఎన్.ఆర్.ఐ.కి, ప్రైవేట్ కంపెనీ అధిపతి ఆనంద్ అనే వ్యక్తికి 565 ఎకరాలు లీజుకు ఇవ్వడం వలన భయం, ఆందోళన రైతులలో పెరిగింది. తమ భుక్తి ఎక్కడ పోతుందో అనే ఆలోచనలతో మొదట ఉద్యమాన్ని అపీల్స్ ద్వారా ప్రారంభించారు. సంబంధిత మంత్రులకు చెప్పారు. సంబంధిత ఎం.ఎల్.ఏ.లకు మిగతా ప్రభుత్వ అధికారులకు చెప్పడం జరిగింది. దానివలన వచ్చే నష్టాన్ని కూడా వివరించడం జరిగింది. ఇది కాక డీప్ సాల్ట్ ఫార్మింగ్‌వలన నీటి కాలుష్యం పెరుగుతుంది. మంచినీటి సమస్య ఉత్పన్నం అవుతుందని వారు చెప్పడం కూడా జరిగింది. దానిని వారంతా పెడచెవిన పెట్టి ఎన్.ఆర్.ఐ.కి ఇవ్వడంవలన ప్రజలు ఆందోళనకు దిగడం జరిగింది. మొత్తం 500 కుటుంబాలు ఆందోళనకు దిగాయి. ఒకటి అర్థం కాని విషయం 17.1.2000 నాడు అక్కడ టెన్షన్ వుందనే ఉద్దేశ్యంతో ఎం.ఆర్.ఓ.గారు 144 సెక్షన్ పెట్టారు. అక్కడ ఫైరింగ్ జరిగింది 11.2.2000 నాడు అంటే సుమారు 20 రోజులు అదే విధమయిన వాతావరణం ఎంతటి ద్రిక్తత ఉంటుందో మనం ఊహించవచ్చు. 144 సెక్షన్ అక్కడ వున్నప్పుడు వారు ఊరేగింపు చేయడానికి పోలీసు యంత్రాంగం ఏ విధంగా అనుమతి ఇచ్చారు. ముందే ఎందుకు ఆపలేదు? కానీ రక్తం మరిగిన ఆ అధికారి, గతంలో కూడా అన్ ప్రొవోక్డ్ ఫైరింగ్ చేసిన వ్యక్తి ఇప్పుడు కూడా ఇన్‌డిస్‌క్రిమినేట్‌గా ఫైరింగ్ చేయించారు. పోలీసువారు కాల్చిన కాల్పులో, ర్యాలీలో పాల్గొన్న వారు మాత్రమే కాకుండా ఇతరులు, అమాయకులు కూడా చనిపోవడం, గాయపడడం జరిగింది. ఈ ఉద్యమంతో ఎటువంటి సంబంధం లేని అమాయకులు చనిపోవడం జరిగింది. ఇటువంటి ట్రిగ్గర్‌హ్యాపీ ఇన్‌స్పెక్టర్ 20 రోజులపాటు అక్కడ 144 సెక్షన్ ఉన్నప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలి? ప్రత్యేకమయిన బలగాలను తెచ్చి రిఫార్మేషన్‌కు చర్యలు తీసుకోవాలి. టెన్షన్ తగ్గించడానికి చర్చలు జరపాలి. They believe only in their bullets and lathies? సంబంధిత గ్రామ పెద్దలను, ప్రజా ప్రతినిధులను పిలిచి చర్చలు జరిపి టెన్షన్ తగ్గించడానికి అవకాశం ఉన్నకూడా ఆయన ఆ విధంగా చేయలేదు. మరీ లోతుగా పోకుండా, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు అన్ని చెప్పారు. ప్రభుత్వం కొంత స్పందించి రిటైర్డ్ జస్టిస్‌తో దీనిపై ఒక కమీషన్ వేయడం జరిగింది. అది వచ్చిన తరువాత

ఎవరయితే దీనికి బాధ్యులో వారందరిమీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రధానంగా ఆ ఎన్.ఆర్.ఐ.కి ఇచ్చిన లీజును క్యాన్సిల్‌చేసి అక్కడ 500 చిన్న రైతు కుంటుబాల బ్రతుకుతెరువు వుంది కాబట్టి చిన్న కమతాలతు చేసి వారికి ఇవ్వాలి. ఇక పృథ్వీనారాయణ అనే ఈ ట్రిగ్గర్‌హ్యాపీ ఇన్‌స్పెక్టరుపై 302 ఐ.పి.సి. క్రింద కేసు బుక్ చేసి ఇమీడియట్‌గా అరెస్టుచేసి చర్య తీసుకోవాలని మీతో మనవిచేస్తున్నాను. డీప్ సాల్టు ఫార్మింగ్ వలన వచ్చే నష్టాలు పర్మినెంట్ నష్టాలు. దీనివలన మంచినీరు కాలుష్యం అవుతుంది. ప్రైవేట్ కంపెనీకి డీప్ సాల్టు ఫార్మింగ్ కోసం ఇచ్చిన లీజును వెంటనే క్యాన్సిల్ చేయాలి. చిన్న కమతాలు చేసి రైతులకు ఇవ్వాలని మనవిచేస్తూ, కాంపెన్సేషన్ రూ. 5 లక్షలకు పెంచాలని కూడా మీతో మనవిచేస్తూ వీటన్నింటినీ ప్రభుత్వం ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నర్సింహయ్య:– అధ్యక్షా, ప్రధానంగా 12.2.2000 నాడు జరిగిన కాల్పుల విషయంలో ఒకసారి పరిశీలించితే ప్రభుత్వానికి సంబంధించిన 590 ఎకరాల భూమి అక్కడ లీజవుట్ చేయడం సరైనది కాదు. పంటలు పండించుకోడానికి యోగ్యమయిన భూమి వున్న వాళ్లకు పరిసర ప్రాంతాల 12 గ్రామాల ప్రజలకు, చినగంజాం ప్రజలకు ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. అది కాక కట్టలు పోస్తున్నారు. లీజుకు తీసుకొన్న భూమిలో బహుళజాతి సంస్థల పెద్దలు కట్టలు పోయించడం సరైనది కాదు. 12 కిలోమీటర్ల దూరంలోని సముద్రంనుండి నీరు తెచ్చి కట్టలలో నిల్వచేస్తే ప్రక్కనే వున్న గ్రామాలకు చినగంజాంతో సహా రాజుపాలెం మిగిలిన గ్రామాలు ఈ కారణంతో ఉప్పుమయం అయి వాతావరణ కాలుష్యం ఏర్పడి పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా తయారువుతాయని ఆందోళన పడ్డారు. వ్యతిరేకించితే సర్కారు చేసిన ఘనకార్యం ఏమిటంటే 307 ఐ.పి.సి. క్రింద కేసులు నమోదుచేశారు. అక్కడ ఆ కంపెనీ వారికి ఏ రకమయిన ఆస్థి లేదు. వారు కట్టపోస్తుంటే ఏ రకమయిన పొరబాటు లేదు. వద్దన్నది తప్పు. రోజూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం సర్కారు నెలలో ఒక శ శనివారం చేస్తుంది. పరిసరాలు శుభ్రంగా వుంచుకుంటామని అడిగారు. ఆ ప్రాంతానికి ఇంకా ఎవరన్నా వెళ్లారో లేదో తెలియదు గానీ గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డిగారు వెళ్లారు. నేను వెళ్లాను. ఈ మార్కెట్‌కు ఫైరింగ్ జరిగిన ప్రాంతానికి పోలీసుస్టేషన్ కిలోమీటరు దూరంలో వుంది. మూడునాలుగు బజార్లు దాటిరావాలి. రాయి విసిరితే ఆ రాయి తూటాలాగా వెళ్లి పోలీసు స్టేషన్లో పడ్డాయా? ఈ పోలీసులకు ఎవరికన్నా గాయాలు అయ్యాయా? పృథ్వీనారాయణగారికి బహుళ జాతి కంపెనీ ఆనంద్ అనే ఆయన ఏదయినా భాగం ఇచ్చారా? లేకపోతే బొక్కవేస్తే దానికోసం చూచినట్లు పేద ప్రజలను విచ్చలవిడిగా మార్కెట్లో కాల్పులు జరిపితే రాజు రాఘవరెడ్డి, కుక్కల పుల్లారెడ్డి నిర్దాక్షిణ్యంగా చనిపోయిన సంఘటన జరిగింది. దీని విషయంలో వెంటనే కలక్టరుగారు, ఎస్.పి.గారు వెళ్లివుంటే బాగుండేది. పత్రికలు పరిశీలించితే ఎన్ని గంటల తరువాత జిల్లా యంత్రాంగం ఆ శవాల వద్దకు వెళ్లింది అర్థం చేసుకోవచ్చు. మీద్వారా సభ దృష్టికి తెచ్చేది ఏమిటంటే, ఈరోజు ప్రభుత్వం పేదలకోసమే వుందని చెబుతున్నారు. 12 గ్రామాల ప్రజలు పరిసరాలు పాడైపోతుంటే ఫరవాలేదు బహుళజాతి కంపెనీకి ధారాదత్తం చేస్తామని

అంటున్నారు. విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. జరిపినవారిని వి.ఆర్.లో పెట్టారు. ఇది పనిష్మెంటా? ఇంకా చెబుతున్నారు మేము అనేక రకాలయిన చర్యలు చేపట్టబోతున్నామని చెబుతున్నారు. కనీసం సాగుచేసుకొనే భూమి ఉప్పుగా మారడంవలన 12 గ్రామాల ప్రజలు అక్కడనుండి వెళ్ళిపోయే పరిస్థితి వస్తుంది. ఒక్కసారి వారి జీవన విధానాన్ని గమనించితే మన స్వర్ణాంధ్రప్రదేశ్ ఎక్కడికి పోతుందో అర్థం అవుతుంది. దాని కోసం ఇప్పుడయినా సరే ఆ దుర్మార్గుడయిన, నరహంతక పృథ్వీనారాయణపై ఏ రకమయిన చర్య తీసుకోబోతున్నారు. ఆయన మీద ఐ.పి.సి. 302 సెక్షను క్రింద కేసు రిజిస్టర్ చేసి, ప్రస్తుతం జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. మంచిదే. ఆ దుర్మార్గుడిని ఎందుకు టాలరేట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. బహుళజాతి సంస్థలను మోయడం తప్ప ఇంకొకటి లేదా? పేద ప్రజల పేరు, చేసేది పెద్దల సేవ. చినగంజాను రక్షిస్తారా లేదా? ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి చర్య తీసుకొంటున్నది. అక్కడ జరిపిన కాల్పులలో అమాయకులైన మహిళలు మందులు కొనడానికి వెళితే భుజాలనుండి బుల్లెట్ వెళ్ళింది. మనం ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా చూస్తే మనకున్న ప్రేమ అర్థం అవుతోంది. పోలీసు డిపార్ట్‌మెంట్ కాల్పులు జరిపితే, కాలుష్య నియంత్రణ వారు వద్దని చెబుతారు. రెండు పరస్పర విరుద్ధమయిన ఉత్తరువులుగా వున్నాయి. ఈ సంఘటన పూర్తి లాలజీతో, చట్ట విరుద్ధంగా జరిగిన సంఘటన. దీనికి ప్రభుత్వం పూర్తిగా బాధ్యతవహించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో కాల్పులు జరిరిపిన పోలీసులను, పృథ్వీనారాయణను వెంటనే ఐ.పి.సి. 302 క్రింద కేసు నమోదుచేయడమే కాకుండా భవిష్యత్తులో ఆ 12 గ్రామాలు నాశనం కాకుండా, పరిసరాలు నాశనం కాకుండా లీజు రద్దు చేయాల్సిన అవసరం ఉంది. పేద ప్రజలను రక్షించాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1.50 మ. శ్రీ వి. డేవిడ్‌రాజు (సంతనూతలపాడు):- అధ్యక్షా, ఫిబ్రవరి నెల 11వ తారీఖున చినగంజాం గ్రామంలో పోలీసు కాల్పులు జరగడం, ఇద్దరు అమాయకులైన రైతులు - పుల్లారెడ్డి, రాఘవరెడ్డిలు మరణించడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కూడా ఈ సంఘటనను ఖండించవలసిన అవసరం ఉంది. ఈ సంఘటనను గురించి మనం చర్చించుకోబోయే ముందు సంఘటన వెనుక వున్న వాస్తవాలను చెప్పుకోవలసిన అవసరం ఉంది.

ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు నియోజకవర్గానికి నేను ప్రాతినిధ్యం వహిస్తున్న, మా సొంత నియోజకవర్గం పర్చూరు నియోజకవర్గం, చినగంజాం గ్రామం మా ప్రక్కగా గ్రామం కాబట్టి కొన్ని వాస్తవాలు నాకు తెలుసు. రాజశేఖరరెడ్డిగారు సాల్ట్ భూములను పేద హరిజన రైతులు సాగుచేసుకుంటున్నారని చెబుతున్నారు. కాగితాలలో పేద హరిజన రైతుల సాగు చేసుకుంటున్నారని వున్నా కూడా ఆచరణలో మాత్రం ఆ విధంగా జరగడం లేదు. హరిజనుల పేరుతో, కొంతమంది బినామీ పేర్లతో ఆ భూమిని సాగుచేసుకుంటున్నారు తప్ప వాస్తవంగా లబ్ధిదారులు ఆ భూములను అనుభవించడం లేదు. కారణాలు ఏమైనా కూడా ఈ సంఘటన జరగడమనేది చాలా దురదృష్టకరమైన

విషయం. అటు పోలీసులు కాని, ఇటు ఆందోళనకారులు కాని, ఓర్పుతో వ్యవహరించి ఈ సంఘటన జరగకుండా చూస్తే, చాలా బాగుండి వుండేది అనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఈ విషయంలో కొన్ని రాజకీయ శక్తులు ప్రవేశించి అమాయకులైన రైతులను రెచ్చగొట్టిన వాస్తవం కూడా వుంది.

మంత్రి పద్మావతిగారికి, వారికి సంబంధించిన వ్యక్తులకు ఈ విషయంలో ప్రమేయం వుందని రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. అది వాస్తవం కాదు. ఇది కొన్ని దురదృష్టకరమైన పరిస్థితులలో జరిగిన సంఘటనే తప్ప మంత్రిగారికి కాని, వారికి సంబంధించిన వారికి కాని ఏ మాత్రం ఇందులో సంబంధం లేదు. ఎందుకంటే మొన్న జరిగిన ప్రతిష్ఠాకరమైన ఎన్నికలలో ఆమె పర్చూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు కాబట్టి ఆమెను రాజకీయంగా అప్రతిష్టపాలు చేయడానికి ఆ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఇటువంటి ప్రచారాన్ని లేవదీసారు తప్ప, ఏ మాత్రం ఇందులో వాస్తవం లేదు.

ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఆనంద్‌ను కాని, పోలీసు కాల్పులను కాని మేము ఏమాత్రం సమర్థించడం లేదు. మేము కూడా మా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాము; ఈ సంఘటనను ఖండిస్తున్నాము. ఈ విషయం శాసనసభలో చర్చకు వచ్చింది కాబట్టి, ఒక విషయాన్ని మనవిచేయదలచుకున్నాను. వాస్తవంలో పేద వర్గాలకు చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు అనేకమంది జీవనాధారం లేక వున్నారు. ప్రైవేట్ అధినేత ఆనంద్ కాకుండా ఎవరైతే బినామీ పేర్లతో హరిజనులకు సంబంధించిన దానిని అనుభవిస్తున్నారో, దానిని వాస్తవమైన లబ్ధిదారులకు చెందే విధంగా అందరూ ఆలోచించి రాజకీయాలను ప్రక్కనపెట్టి, ఆలోచన చేసి, పేదలకు భూమిని పంపిణీ చేస్తే బాగుంటుందనేది నా వ్యక్తిగత అభిప్రాయంగా తెలియచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి ఆ బాధిత కుటుంబాలకు ఎన్నో సౌకర్యాలను కలుగజేయడం జరిగింది. అంతేకాకుండా ఈ సంఘటన మీద రిటైర్డ్ హైకోర్టు జడ్జి అయిన పాండురంగారావుగారిచే విచారణకు ఆదేశించడం జరిగింది కాబట్టి పూర్తి నివేదిక వచ్చిన తరువాత రైతులు చనిపోవడనికి కారకులైవారిని కఠినంగా శిక్షించాలనే నా అభిప్రాయాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, చినగంజాం గ్రామంలోని అత్యధిక భూములలో సాంప్రదాయకంగా ఉప్పు తయారుచేసుకోవడం జరుగుతోంది. సాల్ట్ కమీషన్ వారికి 1934 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి నుంచి సుమారు 565 ఎకరాల భూమిని బహిరంగ వేలంలో ప్రైవేట్ లిమిటెడ్ ప్రొప్రైటర్ ఆనంద్ కౌలుకు తీసుకున్నారు. గ్రామస్థులలో కొందరు, ఆ కౌలును బయట వ్యక్తులు తీసుకోవడానికి వీలులేదు, కాలుష్యం వస్తుందని ఆందోళన మొదలు పెట్టారు. ఈ విషయాన్ని జిల్లా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి కూడా వారు తీసుకెళ్ళారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:– అయ్యా, మీరు స్టేట్‌మెంట్‌లో వున్నది చెప్పకండి, అది మేము చదివాము. మీ సమాధానం చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మీకు కావాలంటే మరిన్ని వివరాలను ఇస్తాను. ఈరోజు గౌరవ శాసనసభ్యులు చాలా విషయాలను ప్రస్తావనకు తీసుకొచ్చారు. జరిగిన సంఘటనను ఒకసారి చూసినట్లయితే, సెక్షన్ 144 అమలులో వున్న తరువాత కూడా – 17వ తారీఖు నాడు సెక్షన్ 144 పెట్టారు – 19.1.2000 నాడు 500 మంది గ్రామస్థులు ఊరేగింపు ఆ ప్రాంతానికి వెళ్ళడం, అక్కడ వున్న వాహనాలపై దాడి చేయడం, దాంట్లో, ఆరుగురు పోలీసులకు గాయాలవడం జరిగింది. 11వ తారీఖునాడు ఆందోళనకారులలో 8 మందిని అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తీసుకుని రావడం జరిగింది. 1500 మంది జనం పోలీసుస్టేషన్‌కు, ఎవరైతే అరెస్టు చేయబడ్డారో వారిని తీసుకెళ్ళడానికి వస్తున్నారనే సమాచారం అందగానే పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ వారికి నచ్చచెప్పడానికి మార్కెట్ సెంటర్‌కు వెళ్ళడం జరిగింది. ఈ లోపల వారు రాళ్ళు రువ్వడం జరిగింది. మొదట్లో టియర్‌గా గ్యాస్ ఓపెన్ చేసారు, అంతకు ముందు వార్నింగ్ ఇచ్చారు, తరువాత గాలిలోకి కాల్పులు జరిపారు, అప్పటికీ కంట్రోల్ కాకపోతే ఫైర్ ఓపెన్ చేసారు. దురదృష్టవశాత్తు ఆ ఇద్దరు చనిపోవడం జరిగింది.

ఈ సంఘటనకు ముందు 19.1.2000 నాడు ఆక్షన్ జరిగింది. ఆ ఆక్షన్‌లో 9 సొసైటీలకు చెందిన వ్యక్తులు, చినగంజాం గ్రామానికి చెందిన వ్యక్తులు పాలు పంచు కున్నారు. గ్రామ సర్పంచ్ కూడా సొసైటీలో ఒక మెంబర్, ఆ సొసైటీ కూడా ఇందులో వున్నది. గ్రామస్థులు ఆక్షన్ జరిగిన నాడే ఈ ఆక్షన్ జరగడానికి వీలు లేదని రిప్రజంటేషన్స్ ఇచ్చి వుంటే, దానిని ఆ రోజే ఆపి వుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చి వుండేది కాదు. కొంత కరస్పాండెన్స్ జరిగిందని రాజశేఖరరెడ్డిగారు చెప్పారు, నాకు ఆ విషయంలో నాలెడ్జి లేదు. ఆ తరువాత జరిగిన సంఘటనలతో ఉద్రిక్తపూరిత వాతావరణం ఏర్పడింది. వారు తిరగబడడం, పోలీసులు గాయపడడం, వారిని అరెస్టు చేయడానికి వెళ్ళడం, వాళ్ళు అందుకు రెసిస్ట్ చేయడం, అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో పెట్టడం, రిలీజ్ చేసుకోడానికి వారు ఎక్కువగా వస్తున్నారని చెప్పిన తరువాత వీరు వెళ్ళి ఆపడానికి ప్రయత్నించడం జరిగింది. వారు రాళ్ళు రువ్వగా పోలీసులకు తలపై బలమైన గాయాలవడం జరిగింది. వీరు కంట్రోల్ కావడం లేదని చెప్పి, ఫైరింగ్ ఓపెన్ చేసారు.

2.00 మ. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. దీనిపైన జస్టిస్ ఇయ్యపు పాండు రంగారావుతో విచారణ సంఘాన్ని నియమించడం జరిగింది. ఆయన 1.3.2000 తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించారు. జుడీషియల్ ఇంక్వయిరీ గ్రామంలో కాకుండా, ఆ ప్రాంతములో పెట్టాలని చెప్పారు. కమీషన్ ఆఫ్ ఇంక్వయిరీలో వారి వారి పద్ధతి ప్రకారంగా వారు వెళుతుంటారు. నేను ఇక్కడినుండి వారిని డైరెక్టు చేయలేను. అది వారి డిస్‌క్రిషన్. వారు అక్కడకు వెళ్ళి విచారణ జరిపినా, ఇక్కడే ఉండి విచారణ చేసిన నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందనే నమ్మకం నాకు ఉంది. ఆ విచారణా నివేదిక రాగానే బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకొంటామని మీద్వారా గౌరవ సభ్యులకు

తెలియచేస్తున్నాను. సాల్ట్ ల్యాండ్స్‌కి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నావద్ద లేదు. ఆ ల్యాండ్స్‌ని క్యాన్సిల్ చేసే రైతులకిప్పించే అంశాలు మా పరిధిలో లేవు. గౌరవ సభ్యులు చెప్పినట్లు అవి సాల్ట్ కమీషనర్ వద్ద ఉన్నాయి. ఆ భూములు ప్రభుత్వ భూములు కావు. దీని విషయమై కేంద్ర ప్రభుత్వాని టేకప్ చేయమని చెపుతాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారివల్ల ఈ సమస్య ప్రారంభ మయ్యింది. మెసర్స్ స్నోవైట్ సాల్ట్ లిమిటెడ్ ప్రొప్రయిటరు, శ్రీ ఆనంద్ గారికి మంత్రిగారికి దగ్గర సంబంధాలు ఉన్నాయి.

(అంతరాయం)

మంత్రిగారి పేరు, చంద్రబాబునాయుడుగారి పేరు చెపితేనే అట్లా ఉలిక్కిపడితే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– మా వారికి కూడా అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– మంత్రిగారికి, సాల్ట్ కంపెనీ ప్రొప్రయిటరుకి దగ్గర సంబంధాలు ఉన్నాయి. వీరు ఎప్పుడు వెళ్లినా విందులు, వినోదాలు కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రిగారికి ఇచ్చిన వినతిపత్రంనుండే చదివి చెపు తున్నాను. మంత్రిగారు తన స్వార్థం కోసం ఎటువంటి పనికైనా చేపడతారనడానికి ఉదాహరణ – ఇటీవల జరిగిన చినగంజాం పోలీసు కాల్పులకు దారితీసిన సంఘటన వెనుక మంత్రిగారి హస్తము ఉందని కాంగ్రెస్ పార్టీ కాకుండా మీ పార్టీ వారూ విమర్శిస్తున్నారు ఎందుకంటే స్నోవైట్ సాల్ట్ లిమిటెడ్ అధినేత శ్రీ ఆనంద్‌గారితో మంత్రిగారు, ఆమె కుమారులు చట్టపట్లాలు వేసుకొని విందులు,, వినోదాలకు హాజరైన పరిస్థితి జగమెగిరిన సంగతి. ఆయన కంపెనీలో మంత్రిగారికి భాగస్వామ్యం ఉందని ప్రజలు చెపుతున్నారు. అంతేకాకుండా ఇంకో విషయం మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

(అంతరాయం)

డా. వి. రామారావు (చీరాల):– తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే వినతిపత్రం ఇచ్చారనడానికి ఆధారం ఉందా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– పేరు చెపితేనే అట్లా భయపడిపోతే ఎట్లా? మీ వారిచ్చిన వినతిపత్రం కాపీలను స్పీకర్‌గారికి, మంత్రిగారికి పంపిస్తాను. ఆ నియోజక వర్గాన్ని మంత్రిగారు తన సొంత ఆస్తిగా భావించి కుమారులకు పంచిపెట్టిన విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అక్కడ పోలీసులు కాల్పులు జరిపిన తరువాత, ఇంతమంది గాయపడ్డ తరువాత, 36 గంటల సేపు గడిచినా మంత్రిగారు ఆ ప్రాంతాన్ని సందర్శించకపోతే అక్కడ వాతావరణం ఎంత ఉద్రిక్తంగా ఉందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆ నియోజకవర్గం ఎం.ఎల్.ఏ., మరియు మంత్రి అయిన శ్రీమతి పద్మావతిగారు సంఘటనా స్థలాన్ని సందర్శించకపోవడం శోచనీయం. ఆ ఎస్.ఆర్.ఐ.ని

[illegible] కారణంగానే ఆమె ఇంతవరకు బాధితులను పరామర్శించడలేదు. ఈ నియోజకవర్గం పరిధిలో మండలాల బాధ్యతను చూసేందుకు తన కుటుంబ సభ్యులనే నియమించారు. పర్చూరు మండలానికి జె. సురేష్‌బాబు, కారంచేడు మండలానికి జె. సత్యనారాయణబాబు, చినగంజాం మండలానికి అనీల్ బాబు, ఇంకొల్లు మండలానికి తిరుపతి నాయుడులను నియమించారు. అనీల్‌బాబు శ్రీమతి లక్ష్మి పద్మావతిగారి కుమారుడు. మిగతా ఇద్దరు ఆమె మరిది కుమారులు. ఇవన్నీ ఎందుకు చెపుతున్నానంటే....

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సబ్జక్ట్‌కి ఇర్రిలవెంట్‌గా మాట్లాడుతుంటే ఎట్లా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- 19వ తేదీనాడు ట్రాక్టర్ డ్రైవర్‌ని అటకాయించాన్న ఉద్దేశ్యంతో మంత్రిగారి ప్రోద్బలంతో సెక్షన్ 307 క్రింద కొంతమందిపై కేసు పెట్టారు. ట్రాక్టర్ విషయమై ఏదో మాట అంటే సెక్షన్ 307 ని ప్రయోగించాల్సిన అవసరమొచ్చిందని అడుగుతున్నాను. మంత్రిగారి ప్రోద్బలంవల్లనే చినగంజాంలో 12వ తేదీన జరిగింది. ఇది పబ్లిక్‌గా సాయంత్రం 5-6 గంటల మధ్య జరిగింది. సంఘటన స్థలం పోలీస్ స్టేషన్‌కి ఒక కి.మీ. దూరం ఉంది. ఆ భూములకు 3 కి.మీ. దూరంలో ఉంది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆరు పోలీస్ స్టేషన్స్‌నుంచి ఆరుగురు సి.ఐ.లను, వందమంది మనుషులకు పైగా రప్పించి ఎక్కడైతే వీరు దొరుకుతారో అప్పుడు చితకబాదితే మరోమారు ఈ ప్రస్తావన రాకుండా పోతుందన్న ఉద్దేశ్యంతో ఆయన అక్కడికి వచ్చి విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. అక్కడ ఎం.ఆర్.ఓ. ఉన్నా కాల్పులు జరపడానికి ఆయన పర్మిషన్ తీసుకోలేదు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తే ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. సెక్షన్ 302 క్రింద ఆయనపై కేసు పెట్టాలి. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తూ కేవలం మూడు రౌన్డ్స్ మాత్రమే కాల్పులు జరిగాయని అన్నారు. మొన్న డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఆ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు అక్కడ ఉన్నవారు 8 బుల్లెట్లను ఆయనకు ఇవ్వడం జరిగింది. మరిన్ని బులెట్స్‌ని పోలీసు స్టేషన్‌లో ఇవ్వడం జరిగింది.

(సభ్యులు శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు బుల్లెట్లను సభలో చూపించారు)

కేవలం మూడు రౌండ్లు మాత్రమే కాల్చారని మంత్రిగారు చెప్పడం సమంజసమా? ఈ బుల్లెట్లను మీద్వారా హోం మంత్రిగారికి పంపిస్తున్నాను. ఆయన వాటిని కమీసన్‌కి పంపించాలని కోరుతున్నాను. పోలీసువారు మ్యాజిస్ట్రేట్ ఆర్డర్స్ తీసుకోకుండా కాల్పులు జరిపినందుకు వారిపై సెక్షన్ 302 క్రింద చర్యలు తీసుకోవాలి. పలు, పలు ప్రాంతాలలో అనేక పర్యాయాలు కాల్పులు జరిపిన వ్యక్తిని క్షమించడానికి వీలులేదు. జన్మభూమి కార్యక్రమంలో ట్రాక్టర్‌లో వెళుతు మరణించిన వారికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలకు ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించింది. నేడు ఈ సంఘటనలో చనిపోయిన వారికి తక్కువ సొమ్మ ఇవ్వడం అన్యాయం ఇది ప్రభుత్వం చేయించిన ఖూనీ. ప్రభుత్వం వల్ల నష్టపోయిన వీరికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి తీరాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

సి.ఐ. పృథ్వీనారాయణపై సెక్షన్ 302 క్రింద కేసుపెట్టాలనీ, మంత్రిగారు రాజీనామా చేయాలని మేము కోరుతున్నాము.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నాపై అభాండాలు వేశారు. శ్రీ ఆనంద్‌గారితో నాకు ఏ విధమైన బంధుత్వం లేదు. మొన్న ఎన్నికలు జరిగిన పిదప నేను ఆయనను చూశాను. ఎన్నికల సమయంలో ఆయన లేరు. చిన గంజాంలో వారు పిలిచిన విందుకు వెళ్ళాను. అలాగే ఈయన పిలిచిన విందుకు వెళ్ళాను. వారు వీరు అన్న విచక్షణ చూపించలేదు. ఈ భూముల సంగతి అంతకుముందున్న గౌరవ సభ్యులు అంతా పర్యాప్త చేశారని చెప్పారు. మేము రాజకీయాలలోకి వచ్చి ఆరు మాసాలే అయ్యింది. వారికి ఎన్నో సంవత్సరాల అనుభవం ఉంది, ఆ అనుభవంతో వారు అప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. రాజకీయంగా ప్రతి ఎలక్షన్‌కి వాడుకోవాలని ఆ సమస్యను అట్లేపెట్టినట్లుగా కనిపిస్తోంది. దీనిని మా పై బురద చల్లడానికి వాడుకొంటున్నారు. నా కుమారులను ఆయా మండలాలకు నియమించానని అంటున్నారు. నాకు ఇద్దరు కుమారులు. ఒకరు అమెరికాలో ఉన్నారు. ఒకరు మాత్రం ఇండియాలో ఉన్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చూడడానికి నేను నా తరఫున ఎవరినైనా పెట్టిరావచ్చు. దానికి ఆక్షేపించాల్సిన అవసరమేమిటో తెలియడం లేదు. అప్పటికీ ప్రతి సమస్యను నేను హైదరాబాద్‌కి రాకుండా అక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటుచేసి

2.10 మ. ఉన్నాను. దానివల్ల ప్రజలందరూ సంతృప్తిగానే ఉన్నారు. అపోజిషన్ లీడర్స్‌కు మాత్రం ఎందుకు ఇబ్బందిగా ఉన్నదో నాకు అర్థం కావడం లేదు. నా నియోజకవర్గంలో ఇట్లాంటివి జరగడం నిజంగా దురదృష్టకర సంఘటన. నేను ప్రతి గ్రామంలో పోట్లాటలు లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతో రాజకీయాలకు అతీతంగా సామరస్యంగా పరిష్కరించుకొంటూ వస్తున్న సమయంలో అనుకోకుండా ఈ దురదృష్టకర సంఘటన నా నియోజకవర్గంలో జరిగినందుకు నేను చాలా బాధపడ్డాను. ప్రభుత్వం తరఫునుంచి వెంటనే వచ్చే ఏర్పాట్లు నాకు తెలియదు. వాళ్ళకు ఏర్పాట్లు చేయించే ఉద్దేశ్యంతోనే ఒక రోజు ఆలస్యం అయినది. దానిలో అక్కడ రకరకాల సంఘాలు పాల్గొని వారి అందరినీ నన్ను కలవనీయకుండా చేయడం జరిగింది. మరుసటి రోజు వాళ్ళు అందరూ నా దగ్గరకు వచ్చి మీరు మా సమస్యలు పరిష్కరించాలని మాకు అండగా నిలవాలని నన్ను రిక్వెస్టు చేశారు. అందుకని ఈ సంఘటనలు అన్నీ మీరు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. అందువల్ల తొందరపడి ఒకరి మీద బురదజల్లే ముందు మిగతా సంగతులు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని నా సలహా. ఇంతకుముందు రాజకీయ నాయకురాలను కాదు కాబట్టి ఇట్లాంటివి చెప్పలేను. ఇక మీదట అన్నా మొత్తం పరిశీలించి చెబితే బాగుంటుందని నా ఉద్దేశ్యం.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ బురద చల్లేటటువంటి మాట చెప్పారు. ఉన్నటువంటి ఇద్దరు కుమారుల్లో ఒక కుమారుడు ఉన్న మాట వాస్తవం. మిగతా వాళ్ళు ఆమె మరిది ఆమెకు సంబంధించిన బంధువులు, నేను చెప్పినటువంటి అన్నీ వారు ఒప్పుకొన్నారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, చనిపోయిన ఇద్దరు, గాయపడ్డ వాళ్ళు కాని కనీసం ల్యాండ్సుకు సంబంధించిన వాళ్ళు కాదు, యాజిటేషన్‌కు సంబంధించిన వాళ్ళు కాదు. రాఘవరెడ్డి పూర్తిగా కూలి పనిచేసుకొని కూలీ తీసుకొని ఇంటికి పోయే కార్యక్రమంలో మధ్యలో మంగలి షాపులోకి వెళ్ళి చచ్చిపోయాడు. పుల్లారెడ్డి కూతురు, పెద్ద మనిషి అయితే సరుకులు తీసుకొనివచ్చే కార్యక్రమంలో చచ్చిపోయారు. వారు పూర్తిగా అమాయకులు. ఈ విషయం అందరు ఒప్పుకొంటారు, మీరు ఒప్పుకొంటారు. జన్మభూమిలో యాక్సిడెంట్‌లో చనిపోతే 5 లక్షల రూపాయలు ఇస్తున్నారు. ఇది యాక్సిడెంటు కాదు. పృథ్వీనారాయణ చేసిన అనవసర కార్యక్రమానికి పూర్తిగా ప్రభుత్వం బాధ్యతవహించాలి అనే విషయంలోకి కూడా ఇప్పుడు పోవద్దు. ప్రభుత్వానికి సంబంధించిన ఒక అధికారి తాను చేసిన కార్యక్రమంవల్ల దారిని పోయే ఇద్దరు అమాయకులు చచ్చి పోయారు. ఆ అమాయకులకు 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే కార్యక్రమంలో ప్రభుత్వం ఎందుకు వెనుకాడాలి? మంత్రిగారు ఇంతకుముందు ఆనంద్‌గారితో ఏ విధమైన పరిచయం లేదని చెప్పి అంటున్నారు. ఎన్నికల తరువాత కాళ్ళ దగ్గరకు వచ్చే వాళ్ళు ఉంటారు. అటువంటి వాళ్ళలో ఒకడు అని అనుకొందాము. మాకు అభ్యంతరం లేదు. కనీసం హృదయ పూర్తిగా లీజ్ క్యాన్సిల్ చేయించే ప్రయత్నం అయినా చేస్తుందా? దీనికి సంబంధించిన పృథ్వీనారాయణపైన కేసు రిజిస్టర్ చేసే కార్యక్రమం చేస్తుందా? యాజిటేటర్స్ పైన చిన్న చిన్న కేసులు ఏవైతే ఉన్నాయో అవి తొలగించే కార్యక్రమం అయినా చేస్తుందా? డేవిడ్‌రాజు ఈ భూముల్లో కొంతమంది బినామీలు కూడా అనుభ విస్తున్నారు అని చెప్పి అంటున్నారు. ఆ విధంగా అఅనుభవించుకొనే వారు అనర్హులైన రైతు కాని రైతుకూలీలు వుంటే - అటువంటి భూములు అనుభవించుకొంటే తీసి బయట పారవేయండి ఏ ఒక్కరికి అభ్యంతరం లేదు. నిజంగా అర్హులైన వారికి ఇవ్వండి. అనర్హులైన వారిని తీసివేసి అర్హులైన వాళల్లను అటువంటి ప్లేసులో పెట్టండి ఏ విధమైన అభ్యంతరం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే లీజ్ క్యాన్సిల్ చేసి అర్హులైన పేద వాళ్ళకి భూములను లీజ్‌కు ఇచ్చే కార్యక్రమం లేకపోతే పర్మినెంటుగా కొనుగోలు చేయించే కార్యక్రమం అయినా చేస్తుందా?

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, గతంలో ఈ చినగంజామ్ పోలీసు కాల్పులు కాని ఎక్కడ కూడా పోలీసు కాల్పులు ప్రదర్శనకార్ల మీద కాల్పులు జరిగితే ఎవరైతే వెండలిజానికి పాల్పడుతున్నారో వాళ్ళు చావడం లేదు. రెండవ అంతస్థులో ఉన్నవాళ్ళో, వంట ఇంటిలో వున్నవాళ్ళో, మంగలి షాపులో గడ్డం గీయించుకొనే వాళ్ళో మాత్రమే చచ్చిపోతున్నారు. పోలీసు డిపార్టుమెంటులో ట్రైనింగ్ లేక గురితప్పుతుందా? వాళ్ళ లక్ష్యం ఏమిటో అర్థం కావడం లేదు. కనుక పోలీసు వాళ్ళకు విగరస్ ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం చేపడతారా అని హోం మంత్రిగారిని అడుగుతున్నాను. సరిగా లక్ష్యం లేకపోవడం ఇద్దరు అమాయకులు బలి అయినారు. రెండు లక్షల రూపాయలు వాళ్ళ కుటుంబ పోషణకు సరిపోదు. కనుక 5 లక్షల రూపాయలకు పెంచండి. ఎందుకంటే ఇట్ యీజ్ రాదర్ గవర్నమెంట్ మర్డర్, పోలీస్ మర్డర్ కనుక 5 లక్షల రూపాయలకు

ప్రభుత్వం ఒప్పుకొంటారా? ఎవరైతే నిర్భయంగా పోలీసు కాల్పులు చేసి వి.ఆర్.లో ప్రకాశం హెడ్ క్వార్టర్సులో పెట్టారో రేపు పొద్దున్న పాండురంగారావు కమీషన్ ఎంక్వైరీ మొదలుపెడితే ఈయన సాక్షుల మీద ప్రభావితం చేసే అవకాశం ఉన్నది, బెదిరించే అవకాశం ఉన్నది. అతను అక్కడ ఉంటే ఈ సాక్షులను బెదిరించి తన ఫేవర్‌లో ఇప్పించుకొనే ప్రమాదం ఉన్నది కనుక అతన్ని వెంటనే అక్కడినుంచి తొలగించి అతని మీద 302 కేసు వేసి అతన్ని జైలుకు పంపిస్తారా లేదా?

శ్రీ ఎన్. నరసింహయ్య:— అధ్యక్షా, పర్యావరణ అధికారులు ఇక్కడ సాల్టు కార్పొరేషన్‌కు సంబంధించినటువంటి పనులు చేపట్టి రైతుకు నష్టం అయినటువంటి ఆదేశాలు కాని ఉత్తర్వులు కాని ఇచ్చారా లేదా? పోలీసు వారు ఏ రకంగా ఏ డైరక్షన్ తోటి సాల్టు కార్పొరేషన్ ఇండియాకు అసిస్టెన్సు ఇచ్చారు. నీరు స్టోరేజ్ చేసుకొనే దానికోసం కట్టలు పోసుకొనే దానికి దోహదపడ్డారు. బేసిక్‌గా ఏ డైరక్షన్ ప్రకారం చేశారు? ఈ రెండు క్లియర్ చేయాలి. ఎక్స్‌గ్రేషియా పెంచుతారా లేదా? ఒక్క మాట చెప్పండి. ఆ కుటుంబాలు అధ్వాన్నమైన పరిస్థితులో ఉన్నారు మళ్లీ ఒకసారి పరిశీలించండి. ఈనాడు హరిజన గిరిజన ఎవరైతే వెనుకబడిన వారు ఉన్నారో పేరుకు రెడ్లు అయినా సరే అందరికంటే అధ్వాన్నమైన స్థితిలో ఉన్నారు.

శ్రీ బి టి. దేవేందర్‌గౌడ్:— అధ్యక్షా, దివాకరరెడ్డిగారు మా మంత్రిగారిని ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని చెప్పి కేసుకు సంబంధం లేని విషయాలు కూడా ప్రస్తావించారు నా దగ్గర జవాబు ఉండదు. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ చనిపోయిన వాళ్లు పేద వాళ్లు అని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రాగానే ముఖ్యమంత్రిగారు స్పందించారు. వారికి రెండున్నర ఎకరాల విస్తీర్ణంగల వ్యవసాయ భూమి ఇవ్వడం జరిగింది. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఆపద్బంధు పథకం క్రింద లక్షో — రెండు లక్షల రూపాయలు ఇచ్చాము. అక్కడ ఇల్లు కట్టుకోడానికి 5 సెంట్లు భూమి ఇవ్వడం జరిగింది. ఐ.ఎ.వై. లోపల వాళ్లు ఇల్లు కట్టుకోడానికి ఇవి అన్నీ కూడా చేశామని
2.20 మ. చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాము. అదేవిధంగా హౌస్ సైట్స్ ఇచ్చాము. రూ. 2 లక్షలు మా పరిధి లోపల మేము ఇవ్వటం జరిగింది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుముందే చెప్పారు. రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఏర్పాటుచేశామని చెప్పారు. హౌస్ సైట్స్, ఉద్యోగం, వైద్య, ఆరోగ్యం గురించి వారి స్టేట్‌మెంట్‌లోనే ఉంది. అది కాకుండా మేమందరం అడుగుతున్నది మీరు జన్మభూమిలో ట్రాక్టర్‌లో ప్రయాణం చేస్తున్నవారు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 5 లక్షలు ఇచ్చారు. ఇక్కడ ప్రభుత్వంలో పనిచేసే ఒక ఆఫీసర్, ఆయన హత్యచేయబడితే, ఇది ప్రభుత్వానికి సంబంధం లేకపోయినా, మంత్రివర్గానికి సంబంధం లేకపోయినా ప్రభుత్వం తరఫున జరిగిన ఒక హత్య అని చెప్పక తప్పదు. వీరికి రూ. 5 లక్షలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. దానిగురించి స్పష్టంగా చెప్పాలి. ఇది ప్రభుత్వం ప్రత్యేకంగా చేసిన పొరపాటు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, మరొకసారి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను ఈ దురదృష్టకరమైన సంఘటనకు స్పందించి ప్రభుత్వం తరఫున రూ. 2 లక్షలు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా సి.పి. శాసనసభ్యులు మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ గురించి మాట్లాడారు. పొల్యూషన్ బోర్డ్ సంగతి చెప్పారు. నావద్ద ఇమ్మీడి యట్‌గా సమాధానం లేదు. అది కూడా కనుక్కుంటాను. అదే విధంగా లీజు కేన్సిలేషన్ గురించి మాట్లాడారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన వ్యవహారం, వారి దృష్టికి తీసుకుపోతామని చెబుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ప్రభుత్వం టోటల్ డిస్క్రిమినేటరీగా వ్యవహ రిస్తోంది. జన్మభూమిలో ప్రమాదవశాత్తు మరణించినా ఒక విధంగా చూస్తున్నారు, ఇక్కడ ఇంకొక రకంగా చూస్తున్నారు. ఇక్కడ మరీ అన్యాయంగా బీద వర్గాలకు సంబంధించిన వారు ప్రభుత్వ హత్యకు గురైతే, ప్రభుత్వంచేత హత్య చేయించబడితే వారికి కనీసం రూ. 5 లక్షలు ఇవ్వకపోవటానికి నిరసనగా, అక్కడ పనికిమాలిన ప్రభుత్వ అధికారుల పనికిమాలిన పనులకు మద్ధతుగా ప్రభుత్వం చేస్తున్న చర్యలకు నిరసనగా, బీద వర్గాలను రక్షించవలసిన ప్రభుత్వం కేవలం ధనిక, పారిశ్రామిక వర్గాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ ధోరణికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు)

## ప్రకటనలు

## ప్రభుత్వ బిల్లులకు సవరణలకు ప్రతిపాదించుట గురించి

Madam Speaker:- I am to announce to the House that the Assembly will consider the following Bills in the evening sitting at 5.00 p.m. tomorrow i.e., 28th March, 2000.

(1) The Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 1999 (L.A. Bill 16 of 1999).

(2) The Andhra Pradesh Private Aided Educational Staff Regulation of Pay Bill, 1999 (L.A. Bill 17 of 1999).

(3) The Andhra Pradesh Oil Palm (Regulation of Production and Processing) (Amendment) Bill, 2000 (L.A. Bill 1 of 2000).

(4) The Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 2000 (L.A. Bill 3 of 2000).

(5) The Andhra Pradesh Excise (Amendment) Bill, 2000 (L.A. Bill 2 of 2000).

I am also to announce to the House that amendments to the above Bills will be received upto 1.00 p.m. on 28.3.2000.

ప్రకటనలు

(2) గౌ॥ సభ్యులు ఆస్తుల అప్పుల వివరాలు ప్రకటించుట గురించి

Madam Speaker:- I am to announce to the House that as per Rule 323 of the Assembly Rules every Member is required to declare his/her assets and liabilities to the Speaker on or before 31st of March every year and such declaration will be treated as public document. I am, therefore, to announce to the House that the Members who have not declared their Assets and Liabilities so far may do so on or before 31st March, 2000 as required under said Rule.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 2.24 p.m. to meet again at 9.00 a.m. on Tuesday, tthe 28th March, 2000).